9-9Pg1exHMNWJQE.qxd:29-9Pg1exHMNWJQE.qxd 01/01/01 9:05 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు : fb.com/vaartha
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
29-9-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 242 పేజీలు: 10+2 వెల: 8.00

**ఇజ్రాయెల్ దాడుల్లో హెజ్బుల్లా చీఫ్ హతం** 5లో


**నేరం రుజువైతే మాజీ ప్రిన్సిపాల్‌కు ఉరిశిక్షే**

# 'స్వర్ణాంధ్ర' సాధిద్దాం, రండి

## ప్రజల సూచనలు, సలహాలు ఇవ్వాలని సిఎం చంద్రబాబు పిలుపు

## 100 రోజుల కూటమి ప్రభుత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు

## ప్రజారోగ్యంపై ప్రత్యేక చర్యలు: సిఎం



**విజయవాడ,సెప్టెంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** స్వర్ణాంధ్ర లక్ష్యంగా ఏపి ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ క్రమంలో ప్రజలనుంచి సలహాలు,సూచనలు ఆహ్వాని స్తున్నట్లు ఆయన తెలిపారు.స్వర్ణాంధ్ర సాధనకు ప్రజల నుంచి వారి అభిప్రాయాలు ప్రభుత్వానికి పంపాలని సామాజిక మాధ్యమం ఎక్స్(పూర్వపు ట్విటరు)లోని తన ఖాతా చంద్ర బాబు పోస్టు చేసారు. "స్వర్ణాంధ్ర.ఏపి.జీఓ.ఐఎన్/ సజెక్షన్స్(ఆంగ్లంలో చిన్నఅక్షరాలు) ద్వారా పంప వచ్చునన్నారు. ఇలా చేసిన అనంతరం అభినంద నలు ఇ-సర్టిఫికెట్ ద్వారా అందుకోవచ్చని చెప్పారు.2047 నాటికి మెరుగైన వృద్ధిరేటు సాధనే లక్ష్యమని తెలిపారు.స్వర్ణాంధ్రప్రదేశ్ .2047 వైపు ప్రయాణాన్ని ప్రారంభించామని చెప్పారు.ఏపీ భవిష్యత్తు రూపకల్పనకు పౌరుల సూచనలు ఆహ్వానిస్తున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు. ఎక్స్‌లోనే మరో పోస్టులో పేదల సమస్యల పరిష్కారం విషయంలో తమ ప్రభుత్వం రాజీపడదని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.100 రోజుల తమ కూటమి ప్రభుత్వ పాలనలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. రాష్ట్రంలో స్వచ్ఛత. ప్రజారోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. పరిపాలనా వ్యవస్థలో అన్నిలోటుపాటులను సరిచేసుకుంటూ ప్రజాప్రయోజన దిశలో ముందుకు సాగాలన్నారు,ఆ దిశలో ఆయన ఆయా శాఖల అధికారులు కీలకాదేశాలు జారీ చేసామన్నారు. చెత్త నుంచి సంపద సృష్టించవచ్చని తాను ఏనాడో చెప్పానని, ఇప్పుడు ఎన్నో ప్రైవేటు సంస్థలు చెత్తను విద్యుత్తుగా మార్చి మనకు డబ్బులు చెల్లించడానికి ముందుకొస్తున్నాయని దాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు.

అన్ని మున్సిపాల్టీల్లో చెత్త సేకరించి, దాని నుంచి విద్యుత్తు తయారీ దిశగా అడుగులు వేయాల న్నారు. రహదారుల నిర్వహణ పిపిపి విధానంలో ప్రైవేటు సంస్థలకు అప్పగించే అంశాన్ని పరిశీలిం చాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రాష్ట్రం ఆరోగ్య బీమా నిర్వహణ దేశంలోనే అత్యంత బెస్ట్ మోడల్‌గా ఉండాలన్నారు. నాడు తాము వైద్య రంగంలో పిపిపి మోడల్‌లో చేపట్టిన చర్యలో భాగంగా మెడ్ టెక్ ఏర్పాటు చేస్తే అది ఇప్పుడు దేశంలోనే నెంబర్ వన్‌గా ఉందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో నాణ్యమైన వైద్యం అందించేందుకు కృషి చేయాలి. వైద్య ఆరోగ్య శాఖ, ఆస్పత్రుల పనితీరును మెరుగుపర్చాల్సిన అవసరం ఉంది. ఓపెన్ మార్కెట్‌తో పోటీ పడేందుకు ప్రయ త్నించాలి. ప్రజారోగ్యానికి పెద్ద పీట వేయాలి. సామాన్యుడికి మెరుగైన వైద్యం అందుబాటులోకి రావాలి. సామాన్యుడు ఖర్చు చేసిన ప్రతి రూపా యికి తగ్గ వైద్యం అందాలి.

కార్పొరేట్ ఆస్పత్రులు లాభాలు ఆశించి మెరుగైన వైద్యం అందిస్తున్నప్పుడు మనం ఏలాభం లేకుండా కేవలం సేవ చేస్తున్నప్పుడు ఎందుకు మెరుగైన వైద్యం అందించలేకపోతున్నాం? ఈ అంశంపై అధికారులు దృష్టిసారించాలి. ఇన్సూరెన్స్ కూడా అందరికి యూనిఫాంగాపెట్టాలి. ప్రైవేట్ ఆస్పత్రు లతో మనం ఎందుకు పోటీపడలేం? రాబోయే రోజుల్లో ప్రైవేట్ ఆస్పత్రులతో >>2



శనివారం గ్రామీణాభివృద్ధి పనులపై సమీక్ష జరుపుతున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

# అక్టోబర్ 14 నుంచి అభివృద్ధి 'పండుగ'

## స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలను భాగస్వాములను చేయాలి: డి.సిఎం పవన్ కళ్యాణ్

**విజయవాడ సెప్టెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామాల్లో అభివృద్ధి పనుల్ని పండుగలా చేయా లని, అక్టోబరు 14 నుంచి 20 వరకు ప్రతి పల్లెలో పనులకు శ్రీకారం చుట్టాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులకు ఉపముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ సూచించారు.స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల్ని ఇందులో భాగ స్వాముల్ని చేయాలని తెలిపారు. గ్రామీణాభివృద్ధి పనులపై తన క్యాంపు కార్యాలయంలో అధికారు లతో ఆయన సమీక్షించారు. 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.1987 కోట్లు, ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా రూ.4500 కోట్ల నిధులు కేంద్రం >>2



# వెయ్యి కోట్లతో పర్యాటకం అభివృద్ధి

**రాష్ట్ర పర్యాటక మంత్రి దుర్గేష్**

**విజయవాడ సెప్టెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** రూ.1000 కోట్లతో రాష్ట్రంలో పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. అందులో భాగంగా కేవలం అమరావతి రాజధానిలోనే మెగా టూరిజం పేరుతో రూ.500 కోట్లు ఖర్చు చేస్తామన్నారు. శ్రీశైలం అఖండ గోదావరి, సూర్య లంక బీచ్, సంగమేశ్వరంలాంటి ప్రాంతాలను ఐకానిక్ టూరిస్ట్ సెంటర్లుగా తీర్చిదిద్దుతామన్నారు. అక్టోబర్ 15 నాటికి కేంద్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదిక సమర్పిస్తామన్నారు. అనంతరం రెండేళ్లలో పర్యాటక ప్రాజెక్టులన్నింటిని పట్టాలెక్కిస్తామన్నారు. రాష్ట్రంలో పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందుకు విదేశాల నుండి పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయన్నారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ వియత్నాం టూరిజం కాన్ క్లేవ్ నిర్వహించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు .ఈ కార్యక్రమం తర్వాత వియత్నాంనుండి విశాఖకు ఫ్లైట్ ఏర్పాటుచేసేందుకు ముందుకు వచ్చార న్నారు. రాష్ట్రంలో నెలకొన్న శాంతియుతవాతావరణం, రాజకీయ చిత్తశుద్ధిక ఇందుకు కారణంఅన్నారు. పర్యాటక రంగంలో పెట్టు >>2

# కొత్త అబ్కారీ పాలసీ రెడీ

## అమలుకు అంతా సిద్ధం కావాలి: ఎక్సైజ్ కమిషనర్

**విజయవాడ సెప్టెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** అతి త్వరలో రానున్న నూతన ఎక్సైజ్ పాలసీ అమలుకురాష్ట్ర వ్యాప్తంగా అబ్కారీ శాఖ సంసి ద్ధంగా ఉండాలని ఆ శాఖ సంచాలకులు నిషాంత్ కుమార్ తెలిపారు. అవసరమైన మౌలిక సదుపా యాలు, యంత్రాంగాన్ని సిద్ధం చేసుకోవాలని సూచించారు. శుక్రవారం కమిషనరేట్ నుండి సంచాలకు ఐఎంఎల్ డిపోలు, రిటైల్ అవుట్ లెట్ల బాధ్యులతో దృశ్య శ్రవణ విధాన సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతమున్న దేశీయ తయారీ విదేశీ మద్యం డిపోలు, రిటైల్ అవుట్‌లెట్‌ల పనితీరును ఈ సందర్భంగా మదింపు చేశారు. సమీక్షలో భాగంగా డిపోలు, ప్రభుత్వ రిటైల్ అవుట్‌లెట్‌లో నిల్వలను ఎప్పటికప్పుడు అంచనా వేయాలని నిషాంత్ కుమార్ సూచించారు.

ప్రభు త్వానికి నష్టంవచ్చే విధంగా షాపులను నిర్దేశించిన సమయానికంటే ముందుగా మూసి వేయటాన్ని అంగీకరించబోమని, తప్పనిసరిగా సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు. ప్రతి షాపులోనూ తగినంత మేర నిల్వలు నిర్వహిం చాలని అధికారు లను ఆదేశించారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్‌లు తమ పరిధిలోని స్టేషన్‌లను సందర్శించాలని >>2

# ఎవరి మెడకు 'కల్తీ' లడ్డూ!

**• పోటు విభాగం అధికారులపై వేటు తప్పదా? • తిరుపతి,తిరుమలలో 'సిట్'దర్యాప్తు**



తిరుమలలో సిట్ అధికారి సర్వశ్రేష్ఠత్రిపాఠి బృందం

**తిరుమల,సెప్టెంబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదం తయారీలో కీలకమైన నెయ్యి కల్తీచేశారనే వివాదం ఎవరి మెడకు చుట్టుకోనుందనే విషయం టిటిడి ఉద్యోగుల్లో ఆందోళన కలిగిస్తోంది. పవిత్రమైన దేవుని లడ్డూల తయారీలో గత ఐదేళ్ల వైఎస్సార్సీ ప్రభుత్వంలోని గత టిటిడి ధర్మకర్తలమండలి తక్కువ రేటుకు టెండర్ కేటాయించి నాణ్యత లేని, కల్తీ నెయ్యి సరఫరా జరిగిందనే విషయం ఇప్పటికే తిరుమల పోటులోని శ్రీవైష్ణవబ్రాహ్మణులు ప్రస్తుత టిటిడి ఇఒ జె.శ్యామలరావుకు రెండునెలల క్రిందటే ఫిర్యాదు చేసిన విషయం విదితమే. లడ్డూ రుచి కరంగా, నాణ్యత తీసికట్టుగా తయారవడం వెనుక నాణ్యతలేని నెయ్యి, నాసిరకం ముడిసరుకులు వినియోగించారనే సమాచారం పోటులోని వైష్ణవ బ్రాహ్మణులు,కార్మికులు టిటిడి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆవునెయ్యిలో జంతువుల కొవ్వునూనె, చేపనూనెతోబాటు ఇతర శాఖాహార పదార్థాల నూనె వాడారనే ఆధారాలతో స్పష్టతకు వచ్చారు. ఆ తరువాత ఈ విషయాన్ని టిటిడి అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు తెలియజేశారు. పవిత్రమైన దేవుని లడ్డూలో జంతు వుల కొవ్వునూనె వాడారనే కల్తీనెయ్యి విషయం



బయటకు వచ్చింది. గత పదిరోజులుగా దేశవ్యాప్తంగా నేగాక ప్రపంచంలోని హిందు భక్తుల్లో అలజడి రేకెత్తించింది. నెయ్యి కల్తీ విషయం భక్తుల్లో సంచ లనంగా మారింది.

**కల్తీనెయ్యి ఘటనపై ప్రభుత్వం సీరియస్:** కోట్లాదిమంది హిందు భక్తులు పవిత్రంగా, భక్తితో స్వీకరించే లడ్డూ ప్రసాదం కల్తీనెయ్యితో తయారుచేశారనే ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగ ణించింది. జంతువుల కొవ్వునూనె వాడారనే ఆధా రాలతో ఇందుకు కారకులైన వారిపై చట్ట పరంగా కఠినచర్యలుతీసుకోవాలని, ఇలాంటి >>2

# భగ్గుమంటున్న పశ్చిమాసియా

## ఇరాన్‌లో హైఅలర్ట్

**టెహ్రాన్, సెప్టెంబర్ 28:** ఇజ్రాయెల్, హెజ్‌బొల్లాల మధ్య జరుగుతోన్న పోరుతో పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇజ్రాయెల్ దళాలు చేస్తోన్న భీకరదాడులతో హెజబొల్లాకు భారీ నష్టం సంభవిస్తోంది. తాజాగా ఆ గ్రూప్ చీఫ్ హసన్ నస్రల్లాను మట్టుపెట్టినట్లు సమా చారం. ఇజ్రాయెల్ సైన్యం దూకుడు వేళ ఇరాన్ అప్రమత్తమవుతోంది. తమ సుప్రీంలీడర్ అయ తుల్లా అలీ ఖమేనీని సురక్షిత ప్రాంతానికి తరలిం చినట్లు తెలుస్తోంది. లెబనాన్ రాజధాని బీరుట్ లోని హెజ్‌బొల్లా ప్రధాన కార్యాలయంపై ఇజ్రా యెల్ బాంబులను ప్రయోగించింది. ఈ దాడుల్లో హెజ్‌బొల్లాఅధిపతి హసన్ నస్రల్లా మరణించినట్లు తాజాగా ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ ధృవీకరిం చింది. ఆసమయంలో నస్రల్లాఇదే కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు తమకుపక్కా సమా చారం వచ్చిందని ఇజ్రాయెల్ వెల్లడించింది.

# ధర్మవరంలో ఉద్రిక్తత

## టిడిపి, బిజెపి మధ్య భగ్గుమన్న విభేదాలు

**అనంతపురం, సెప్టెంబరు 28 ప్రభాతవార్త బ్యూరో:** బిజెపి అగ్రనేత, రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం శాసనసభ నియోజకవర్గంలో టిడిపి, బిజెపి మద్దతు దారుల మధ్య అగ్గి రాజుకుంది. ధర్మవరం మున్సిపల్ కమిషనర్‌గా మల్లికార్జున విధులు నిర్వహించ వద్దని టిడిపి నేత పరిటాల శ్రీరామ్, ఆయన మద్దతు దారులు పట్టు బడుతుంటే ధర్మవరం మున్సిపల్ కమిషనర్‌గా మల్లికార్జున ఉండాలని రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ గట్టిగా పట్టుబడుతుండడం వివాదంగా మారింది. రెండు వర్గాలు పంతానికి పోవడంతో పరిస్థితి విషమిస్తోంది. శనివారం మంత్రి కాన్వా యిని అడ్డుకునేందుకు టిడిపి వర్గీయులు యత్నించారు. అంటే పరిస్థితిఎలా ఉందో >>2



శనివారం తిరుచానూరు పద్మావతీ అమ్మవారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ - '2'లో

# రాష్ట్రంలో ఉత్తమ రైల్వే స్టేషన్‌గా తిరుపతి ఎంపిక

**ప్రపంచ పర్యాటక పురస్కారం అందుకున్న గుంతకల్లు ఎడిఆర్ఎం సుధాకర్**

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని గుంతకల్లు రైల్వే డివిజన్, తిరుపతి రైల్వే స్టేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఉత్తమ రైల్వే స్టేషన్ పురష్కారంలభించింది. ప్రపంచ పర్యాటక దినో త్సవం సందర్భంగావిజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో సిఎం చంద్రబాబు నాయుడు చేతుల >>2

# విద్యుదుత్పత్తిలో కొత్తపుంతలు

## సిఎం చంద్రబాబు సమక్షంలో ఏపి జెన్‌కో, నేషనల్ పవర్ కార్పొరేషన్ భాగస్వామ్య ఒప్పందం

### దాని ద్వారా రానున్న రూ. 100106 కోట్లు పెట్టుబడులు

### కొత్తగా 5070 మె.వా. విద్యుత్ అందుబాటులోకి




ఏపి జెన్‌కో, నేషనల్ హైడ్రోఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌లు భాగస్వామ్య ఒప్పందం చేసుకున్న దృశ్యం

**విజయవాడ సెప్టెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యుత్తు ఉత్పత్తిరంగంలో ఏపి ప్రభుత్వం పలు మార్పులు చేపట్టింది. రాష్ట్రంలో పంప్డ్ స్టోరేజి విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన విద్యుత్ ఉత్పత్తి సంస్థ ఏపి జెన్‌కో, నేషనల్ హైడ్రోఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ లు భాగస్వామయ్య ఒప్పందంపై సిఎం చంద్రబాబు సమక్షంలో సంతకాలు చేశాయి. దీనిద్వారా మొత్తంగా రూ.100106 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. ప్రతిపాదిత పిఎస్పీలను రెండుదశల్లో పూర్తి చేయనున్నారు. వీటిద్వారా కొత్తగా 5070 మెగావాట్ల విద్యుత్ అందుబాటులోకి రానుంది. సచివాలయంలో శుక్రవారం సాయంత్రం సిఎం చంద్రబాబు సమక్షంలో ఎన్‌హెచ్‌పీసీ వీసీ, ఎండీ రాజ్‌కుమార్ చౌదరీ, జెన్‌కో ఎండీ చక్రధర్ బాబు ఈ అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం రాష్ట్రంలో పిఎస్పీలు పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులను రెండు సంస్థలు సంయుక్తంగా అభివృద్ధి చేస్తాయి. ప్రాజెక్టుల ఏర్పాటు వ్యయాన్ని సమానంగా భరిస్తాయి. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక అనుమతులు నీటి కేటాయింపులు ప్రాజెక్టు ఏర్పాటుకు భూసేకరణ నిపుణులైన సిబ్బంది నిర్మాణానికి అవసరమైన నిధులను ఒప్పందంలోని వాటా మేరకు ఏపి జెన్‌కో సమకూరుస్తుంది.

కేంద్ర ప్రభుత్వ సంస్థలు సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ పర్యావరణ అటవీ శాఖల నుంచి ప్రాజెక్టులకు అనుమతులు తీసుకురావడం, సాంకేతిక సిబ్బంది. తన వాటా కింద పెట్టుబడి మొత్తాన్ని ఎన్‌హెచ్‌పీసీ సమకూరుస్తుంది. పెట్టుబడి వ్యయం కింద అవసరమైన మొత్తాన్ని జాతీయ , అంతర్జాతీయ సంస్థల నుంచి సమకూర్చేలా సంప్రదింపులు జరుపుతుంది. ప్రతి ఐదేళ్లకు రొటేషన్ విధానంలో ఛైర్మన్ ఎండీ నియామకం, జేవీ కంపెనీ మొదటి ఛైర్మన్‌గా ఏపి జెన్‌కో వ్యవహారిస్తుంది. ఒక సంస్థనుంచి ఛైర్మన్ ఉంటే మరో సంస్థ అధికారిని ఎండీ సిఎఫ్ఓగా జేవీకంపెనీ నామినేట్‌చేస్తుంది. రాష్ట్రంలో అందుబా >>2

# భద్రతా మండలిలో భారత్ సభ్యత్వ డిమాండ్‌కు పెరుగుతున్న మద్దతు 5లో



ముఖ్యమంత్రి చంద్రబాబు నుంచి ఉత్తమ రైల్వే స్టేషన్ అవార్డును అందుకున్న ఏడిఆర్ఎం సుధాకర్

# తిరుపతి ఎంపిక

>> మీదుగా రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని గుంతకల్లు రైల్వే డివిజన్ అదనపు డిఆర్ఎం సుధాకర్, తిరుపతి రైల్వే స్టేషన్ డైరెక్టర్ కె.సత్యనారాయణలు అందుకున్నారు.

**తిరుపతి రైల్వే స్టేషన్ ప్రాముఖ్యం :**

దేశీయ పర్యటక రంగం అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న దక్షిణ మధ్య రైల్వే గొప్ప సాంస్కృతిక వారసత్వ, పర్యటక అవకాశాలు భారతదేశం ప్రసిద్ధి గాంచింది. దేశ వ్యాప్తంగా పర్యటించాలనుకునే ఔత్సాహిక పర్యటకులకు సాధ్యమైనంత ఉత్తమ సేవలను అందించడంలో దక్షిణ మ ధ్య రైల్వే అగ్రగామిగా ఉంది. ఈ దిశలో భాగంగా దక్షిణ మధ్య రైల్వే భారతదేశంలోని అన్ని ప్రధాన నగరాలకు, దేశంలోని అన్ని ముఖ్యమైన యాత్రా కేంద్రాలకు రైళ్లను నడుపుతోంది. భారతదేశంలోని ఉత్తర, దక్షిణ, తూర్పు, పశ్చిమ ప్రాంతాల నుంచి ప్రపంచ ప్రఖ్యాత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి సదుపాయాల కల్పన, మెరుగైన రైలు అనుసంధానంతో తిరుమలలోని వేంకటేశ్వర స్వామి ఆలయానికి నిరంత, సౌకర్యవంతమైన ప్రయాణానికి మార్గం సుగమం చేశాయి. తిరుపతి రైల్వే స్టేషన్‌కు ప్రతిష్టాత్మక ఉత్తమ రైల్వే పురస్కారం ఎందుకు వచ్చిందంటే.. అంతర్జాతీయ ప్రమాణాలతో సౌకర్యాలు కల్పించడంలో భాగంగా తిరుపతి రైల్వే స్టేషన్‌ను అమృత్ భారత్ స్టేషన్‌పథకం కింద సుమారు రూ.300 కోట్ల వ్యయంతో పునరాభివృద్ధి పనులు మే 2022లో ప్రారంభమయ్యాయి. ఫిబ్రవరి 2025 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 2024 సెప్టెంబర్ నాటికి అరవై శాతం పనులు పూర్త య్యాయి. మిగిలిన పనులు శరవేగంగా జరుగు తున్నాయి. పునరాభివృద్ధి చేయబడిన తిరుపతి రైల్వే స్టేషన్ ప్రపంచ నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో యాత్రికులు, పర్యాటకులు రైలు వినియోగదారులకు సేవలందించేందుకు ప్రపంచ స్థాయి సౌకర్యాలు కలిగి ఉంటుంది. పునరాభివృద్ధి చేయబడిన స్టేషన్‌లో ఎయిర్‌కోర్స్, వెయిటింగ్ లాంజ్, ఫుడ్ కోర్ట్, విఐపి లాంజ్, కియోస్కులు, విశ్రాంతి గదులు, ఎస్కలేటర్లు, లిఫ్టులు మొదలైన ఆధునిక సౌకర్యాలు ఉంటాయి. అదనంగా, తిరుపతి రైల్వే స్టేషన్ దక్షిణం వైపు కొత్త స్టేషన్ భవన నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. బేస్‌మెంట్ ఫ్లోర్‌తోపాటు మొదటి, రెండవ, మూడవ, నాల్గవ అంతస్తులకు సంబంధించిన స్లాబ్ పనులు పూర్తయ్యాయి. అదనంగా, గ్రౌండ్, రెండవ అంతస్తుల్లో పనులు దాదాపు పూర్తయ్యాయి.

మూడవ అంతస్తులో కొనసాగుతున్న ఫ్లోరింగ్ పనుల విషయానికొస్తే గ్రౌండ్ ఫ్లోర్‌లో గ్రానైట్ పనులు తొంభైశాతం పూర్తయ్యాయి. రెండవ అంతస్తులో అరవైశాతం గ్రానైట్ ఫ్లోరింగ్ పనులు కూడా పూర్తయ్యాయి. తిరుపతి రైల్వే స్టేషన్‌లో 35 మీటర్ల వెడల్పుతో రెండు ఎయిర్ కాన్‌కోర్సుల నిర్మాణం వేగంగా సాగుతోంది. పునాదులు పూర్తయ్యాయి. స్టీల్ స్తంభాలు, 40 గిర్డర్‌లు నిర్మించ బడ్డాయి. కాంక్రీట్ ఫ్లోరింగ్ పూర్తయింది. ట్రస్టులు ప్రారంభించబడుతున్నాయి. భూగర్భ నీటి ట్యాంకులు తొంభై శాతం పూర్తయ్యాయి.

మురుగునీటి శుద్ధి కర్మాగారం పనులు కూడా ఎనభై శాతం మేర పూర్తయ్యాయి. వీటన్నింటినీ పరిగణ లోకి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం తిరుపతి రైల్వే స్టేషన్‌కు అంతర్జాతీయ పర్యాటక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ పురస్కారానికి ఎంపిక చేసింది.

# 'స్వర్ణాంధ్ర' సాధిద్దాం, రండి

>> ప్రభుత్వ ఆస్పత్రులు పోటీపడాలి. ఇది నవలోగా తీసుకొని అధికార యంత్రాంగం పనిచేయాలి. విశాఖను ఐటి హబ్‌గా చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలని ఇప్పటికే అధికారు లకు ఆదేశాలు ఇచ్చామన్నారు. మనం తీసుకుని వచ్చే నూతన ఐటీ పాలసీ కచ్చితంగా పెట్టుబడు లకు ముందుకు వచ్చే వారికి అనుకూలంగాలో ఉండే విధానాలతో అమలు చేస్తామన్నారు. తిరు పతిని ఎలక్ట్రానిక్స్ హబ్‌గా చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలని పేర్కొన్నారు.పేరున్న ఐటి. ఎలక్ట్రానిక్స్ కంపెనీలను ప్రత్యేకంగా ఆహ్వానించా లని లోకేష్ అధికారులకు సూచన చేసారు.ఉపాధి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మన రాష్ట్రంలో ఐటి అభివృద్ధి చర్యలు తీసుకుంటా మన్నారు.విద్యార్థులకు విద్య ముగియగానే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు.ఐటీ రంగంలో పెట్టుబడులకు వచ్చే వారికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండదండగా ఉంటుందన్నారు. వి జయవాడ(కేసరపల్లి) ఐటి పార్కులో సుమా మన రాష్ట్రంలో ఎక్కడ ఐటి రంగాన్ని అభివృద్ధి చేయడానికి వీలుందో అక్కడ దృష్టిపెట్టి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.పాఠశాల విద్యాస్థాయి నుండే విద్యార్థులకు ఐటిపై అవగాహన కలిగించే దిశలో ప్రభుత్వ ఆలోచనా విధానం ఉంటుందన్నారు. కచ్చితంగా ఎపి ఐటి రంగంలో ఉన్నత ప్రమాణాలతో జాతీయ అంతర్జాతీయ రంగాలను ఆకర్షించే దిశలో సాగు తుందన్నారు.

# కొత్త అబ్కారీ పాలసీ రెడీ

>> ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసులు ప్రస్తుతం విచారణలో ఉన్న కేసులను పరిశీలించి కార్యాలయానికి నివేదించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సబార్డినేట్ కార్యాలయాల్లో త్రైమాసికఅర్థ వార్షిక తనిఖీలు నిర్వహించాలన్నారు. దిగువ స్థాయి సిబ్బందికి సంబంధించి అవసరమైన బదిలీలలను నిర్వహించాలని నియామక అధికారులకు నిషాంత్ కుమార్ ఆదేశాలు జారీచేశారు. పాలసీ మార్పులు నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ రిటైల్ అవుట్‌లెట్‌లు ప్రైవేటు నిర్వహణకు మారుతున్న పరిస్థితులలో రిటైల్ అవుట్‌లెట్‌ల వద్ద ఆస్తుల భద్రతపై ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఎలక్ట్రా నిక్ గాడ్జెట్‌లు, పిఓఎస్ మెషీన్‌లు, నగదు భద్రతా బీరువాలు, రిఫ్రిజిరేటర్లు ఇతర పరికరాలకు సంబంధించి జాబితాలు సిద్ధం చేయాలని ఆయా ప్రాంతాల స్టేషన్ హౌస్ ఆఫీసర్లు ఈ విషయంలో బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ సమస్య లను అధికమించటానికి అక్కడి ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని సమస్యాత్మకంగా గుర్తిం చబడిన ప్రాంతాలలో అవసరమైన ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డిప్యూటీ కమిషనర్‌లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్లు ఆయా ప్రాంతాల నుండి సమీక్షలో పాల్గొన్నారు.

# ధర్మవరంలో ఉద్రిక్తత

>> అర్థం చేసుకోవచ్చు. వివరాల్లోకి వెళ్తే.. శని వారం ఆసక్తికర సంఘటన చోటు చేసుకున్నాయి. ధర్మవరం మ ఉన్సిపల్ కమిషనర్ మల్లికార్జునను వెంటనే మార్చాలంటు మంత్రి సత్యకుమార్ కాన్వాయ్‌ని టిడిపి శ్రేణులు అడ్డుకున్నారు. టిడిపి, బిజెపి శ్రేణుల మధ్య వాగ్వాదం తోపులాట ఇరువర్గాలకు సర్ది చెప్పేందుకు పోలీసులు ప్రయత్నాలు చేయాల్సి వచ్చింది. కమిషనర్‌ను మార్చేంత వరకు ఆందోళన విరమించేది లేదంటూ టిడిపి శ్రేణులు అంటున్నారు. ఆందోళన కారులను సైడ్ చేసి మంత్రి సత్యకుమార్ కాన్వాయర్ పోలీ సులు ముందుకు పంపించాల్సి వచ్చింది. కమిషనర్ మల్లికార్జున గోబ్యాక్.. గోబ్యాక్ కమిషనర్ డౌన్‌డౌన్ అంటు టిడిపి శ్రేణులు నినాదాలుచేశారు.

ధర్మవరం మున్సిపల్ కమిష నర్‌గా ప్రస్తుతం కొత్తగా మల్లికార్జున రావడంతో టిడిపి బిజెపి నేతల మధ్య వివాదం నెలకొంది. కమిషనర్ మల్లికార్జున గత వైసీపీ ప్రభుత్వంలో (2021 నుంచి 2023) వరకు ధర్మవరంలో కమిష నర్‌గా పని చేసినారు. ఆ సమయంలో టిడిపి వారిని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ చెబుతున్నారు.

మున్సిపల్ స్థలాలను కమిషనర్ మల్లికార్జున అక్రమంగా వైసీపీ నాయకులకు అప్పనంగా కట్టబెట్టాడు అని అలాంటి వారిని మళ్లీ కమిషనర్‌గా ఎలా వేస్తారు పరిటాల శ్రీరామ్ ప్రశ్నిస్తున్నారు. వెంటనే కమిష నర్ మల్లికార్జున ధర్మవరం నుంచి వెళ్లిపోవాలి లేకపోతే కాలర్ పట్టుకొని బకటికి ఈడ్చేస్తామని టిడిపి నేత పరిటాల శ్రీరామ్ హెచ్చరిస్తున్నారు. అవగాహన లేకుండా వైసిపికి వత్తాసు పలికిన కమిషనర్‌ని మళ్లీ ఎలా నియమిస్తారు అని శ్రీరామ్ ప్రశ్నిస్తున్నారు.

**మల్లికార్జున సమర్థవంతమైన నాయకుడు అంటున్న మంత్రి సత్యకుమార్ :**

మున్సిపల్ కమిషనర్ వివాదంపై మంత్రి సత్య కుమార్ శనివారం విలేకరులకు వివరించారు. సమర్థవంతమైన అధికారి కాబట్టే కమిషనర్ మల్లి కార్జునను నియమించాం.. ఆయన గతంలో ఏదో చేశాడని చెబుతున్నారు.

సరైన కారణాలు చూపలేదు అని మంత్రి సత్యకుమార్ వెల్లడించారు. గత ప్రభుత్వంలో ఆయన తప్పిదాలు ఉంటే చర్యలు తీసుకుం టామని, నాకు ధర్మవరం స్వచ్ఛ తగా ఉండాలనేది లక్ష్యం, ఇందుదకు నేను అధికారుల మీదనే ఆధారపడాలి కదా అని మంత్రి సత్యకుమార్ తన అభిప్రాయాన్ని వెల్లడించారు.

# అభివృద్ధి 'పండుగ'

>> నుంచి వచ్చినందున పనులకు ఇబ్బందులు తలెత్తవని పేర్కొన్నారు. గ్రామసభలు ఆమోదించిన పనులు ,15వ ఆర్థికసంఘం నిధులతో చేపట్టాల్సిన కార్యక్రమాలపై ప్రధానంగా చర్చించారు. 13326 పంచాయతీల్లో ఉపాధిహామీ పనులకు తీర్మానాలు చేశారని, ఈ మేరకు చేపట్టే పనుల్ని, పనిదినాల వివరాల్ని అధికారులు ఆయనకు వివరించారు.

# ఎవరి మెడకు 'కల్తీ' లడ్డూ!

>> ఘటనలు మరోసారి పునరావృతం కాకుండా చూడాలని భక్తులు, ముఖ్యమంత్రి కోరారు. ఈ నేపథ్యంలోనే లడ్డూలకు కల్తీనెయ్యి వినియోగించారనే ఆరోపణలపై దర్యాప్తుకు ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)ను ప్రభుత్వం నియ మించింది. ఈ బృందంలో అధిపతిగా గుంటూరు రేంజి ఐజి సర్వశ్రేష్ఠత్రిపాఠి, సభ్యులుగా విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథజెట్టీ, కడప జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధనరాజు, తిరుపతి అదనపు ఎస్పీ వెంకట్రావు, డిఎస్పీలు జి.సీతారామారావు, జె.శివనారాయణస్వామి, టి.సూర్యనారాయణ, అన్నమయ్యజిల్లా ఎస్‌బి సిఐ సత్యనారాయణ, ఎన్టీఆర్‌జిల్లా సిఐ కె.ఉమామహేశ్వర్, చిత్తూరు జిల్లా కల్లూరు సిఐ ఎం.సూర్యనారాయణ ఉన్నారు. ఈ సిట్ బృందం దర్యాప్తుకు శనివారం ఉదయం తిరుపతికి చేరుకుంది.

తిరుపతిలోని పద్మావతివిశ్రాంతి భవనంలో తొలుత టిటిడిలో మార్కెటింగ్ విభాగం జిఎం మురళీకృష్ణ, సూపరింటెండెంట్,ఎఇఒలను ప్రత్యేకంగా విచారణ చేసింది. అంతేగాక కల్తీనెయ్యి సరఫరాకు టెండర్లు పిలిచిన టిటిడి బోర్డు ఛైర్మన్, కొనుగోలుకమిటీలో సభ్యులు ఎవరున్నారనే సమాచారం సేకరించారు. దీనికి సంబంధించి కొన్ని రికార్డులు కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆ తరువాత సిట్ బృందంలోని ఐజి త్రిపాఠి, డిఐజి గోపీనాథజెట్టీ, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు శనివారం సాయంత్రం తిరుమలకు చేరుకున్నారు. తొలుత ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకు న్నారు. ఆ తరువాత పోటులోని బ్రాహ్మణ వైష్ణ వులను, కొందరు కార్మికులను పలకరించి కొన్ని వివరాలు రాబట్టారు. ఈ వివరాలతో ఇప్పుడు పోటువిభాగంపై సిట్ దృష్టి సారించింది. లడ్డూ తయారీలో బూందీ ప్రత్యేకమని, ఇందుకు వినియోగించే నెయ్యి. శనగపిండి, యాలకులు, జీడిపప్పు,ఎండుద్రాక్ష, కుంకుమపువ్వు ఇలా వాటిని ఎక్కడ నుండి సరఫరా చేసుకున్నారు? కాంట్రాక్టర్లు ఏ ప్రాంతం వాసులు, ఎక్కడ నుండి పంపారు అనే వివరాలు సేకరించారు. పోటులో కీలకంగా ఉన్న సూపరింటెండెంట్, ఎఇఒ అధికారులను నేడు (ఆదివారం)తిరుపతిలో ప్రత్యేకంగా విచారణకు పిలవనున్నారు. కల్తీనెయ్యి ఘటనపై నిజానిజాలు వెలికితీసి నివేదికను ప్రభుత్వానికి అందించే వరకు తిరుపతిలోనే సిట్ బృందం అధికారులు ఉంటారు. వీరికి అవసరమైన తాత్కాలిక కార్యాలయం, వసతి ఏర్పాట్లు టిటిడి సమకూర్చింది.

**కొంత ప్రాథమిక సమాచారం సేకరించిన సిట్:**

లడ్డూల తయారీలో కల్తీనెయ్యి వాడారనే ఆరోప ణలపై ఏర్పాటైన సిట్ బృందం శనివారం తిరుపతికి చేరుకుని నెయ్యికల్తీకి సంబంధించి పలు విషయాలపై కీలకమైన ప్రాథమిక సమాచారం సేకరించినట్లు తెలుస్తోంది. ఇందులో పోటు కార్మికులు, కొందరు ఉద్యోగులను సిట్ విచారణచేసింది. అంతేగాక ఇప్పటికే కల్తీనెయ్యి ఘటనపై తిరుపతి ఈస్టు పోలీసులు కేసు కూడానమోదు చేసిన విషయం విదితమే. ఈ కేసు సిడి ఫైల్‌ను సిట్ అధికారులు తెప్పించుకుని ఆరా తీసింది. మరో మరో మూడునాలుగు రోజుల్లో కల్తీనెయ్యి సరఫరా, జంతువుల కొవ్వునూనె వాడటంపై పూర్తిస్థాయిలో సిట్ చేపట్టే విచారణలో ఎలాంటి నిజాలు బయటకు వస్తాయనేది, ఎవరిని టార్గెట్ చేసి ఎవరిపై కేసులు నమోదు చేయనున్నారనేది అటు టిటిడి ఉద్యోగులు ఇటు శ్రీవారి భక్తులు ఆసక్తికరంగా చర్చ మొదలు పెట్టేశారు. మరీ ఇదే పోటులో కార్మికులు, పోటు అధికారులు నాణ్యతలేని నెయ్యిపై నోరుమెదుం లేదనే అంశంపై ఈనెల 23వతేదీ "వార్త"లో "అప్పుడు ఎందుకలా...!? ఇప్పుడు గోల ఇలా!!-"కల్తీ" నెయ్యి యవ్వారం "పోటు"పైనేనా!?" కథనం ముందుగానే ప్రచురించింది. ఇప్పుడు సిట్ బృందం కూడా ఆ కోణంలో విచారణ చేపట్టారు.



శనివారం సిఎం చంద్రబాబుతో భేటీ అయిన కర్ణాటక మంత్రి ఈశ్వర్ బి.కండ్రే

# సిఎం చంద్రబాబుతో కర్ణాటక మంత్రి భేటీ

**విజయవాడ సెప్టెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం చంద్రబాబు నాయుడుని సచివాలయంలో కర్నాటక అటవీశాఖ మంత్రి ఈశ్వర్ బి. కండ్రే మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రానికి కర్నాటక నుండి కుంకీ ఏనుగులను పంపే అంశంలో ఎంఓయూ కుదుర్చుకునేందుకు వచ్చిన కర్నాటక మంత్రి ఈశ్వరన్ బి కండ్రే సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు.

# తిరుమలలో సిజెఐ జస్టిస్ చంద్రచూడ్

**తిరుమల,సెప్టెంబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** భారతప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ వై.చంద్రచూడ్ కుటుంబంతో కలసి శనివారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. తిరుమల పద్మావతి అతిథిగృహం వద్ద టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి, డిప్యూటీ ఇఒ భాస్కర్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఆదివారం ఉదయం శ్రీవారిసేవలో పాల్గొం టారు. అంతకుముందు శనివారం సాయంత్రం జస్టిస్ చంద్రచూడ్ కుటుంబంతో కలసి తిరుచా నూరు శ్రీపద్మావతి అమ్మవారిని దర్శించుకు న్నారు. ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ శ్యామలరావు, జెఇఒ వీర బ్రహ్మం అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# సిఎం చంద్రబాబుతో లులు గ్రూప్ చైర్మన్ భేటీ

**విజయవాడ,సెప్తెంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబుతో లులుగ్రూప్ చైర్మన్‌యూసప్ ఆలీ భేటీ అయ్యారు.రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులుపై చర్చిం చారు. విశాఖలో మాల్ మల్టీ ఫ్లెక్స్,ఫైపర్ మార్కెట్ ఏర్పాటు విజయవాడ, తిరుపతిలోని మల్టీ ఫ్లెక్స్ లనిర్మాణంపై చర్చించారు.లులు బృందంతో సానుకూల వాతావరణంలో చర్చలు జరిగినట్లు ఎక్స్(పూర్వపు ట్వీటరు)లో పోస్టుచేసారు. లులు ప్రతినిధులకు పూర్తి స్థాయిలో మద్దతిస్తామని, అభివృద్ధిలో పాల్గొనే భాగస్వా ములు కోసం ఎదురుచూస్తున్నామని చంద్రబాబు తెలిపారు.

# అభివృద్ధి

>> బడులు పెట్టేందుకు రాష్ట్రం నుండి పలువురు ఔత్సాహికులు ముందుకు రావాలని పిపిపి విధానంలో పర్యాటకాన్ని అభివృద్ధి చేయాలన్నారు. అందరం కలిసి సమీకృతంగా పనిచేసి రాష్ట్రాన్ని స్వర్ణ మయంగా తీర్చిదిద్దు కుందామన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు వచ్చాకే రాష్ట్రంలో శాంతిని సాధించుకుంటున్నా మన్నారు. శాంతిస్థాపనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న ప్పుడు చంద్రబాబు నాయుడు నిర్విరామంగా కృషిచేసి పర్యాటకాన్ని ఏ విధంగా అభివృద్ధి చేశారు మంత్రి వివరించారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా గడచిన ఐదేళ్లలో పర్యాటక రంగం క్షీణించింద న్నారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. సుదీర్ఘ పరిపాలన అను భవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పేదలక కంట కన్నీరుతుడవడమే లక్ష్యంగా పాటుపడు తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో వీరి పైనున్న ప్రధాని నరేంద్ర మోడీ ఆశీస్సులతో రాష్ట్రం పర్యాటకంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నామని రాష్ట్ర పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.

# కొత్తపుంతలు

>> టులో ఉన్న వనరులను పూర్తి స్థాయిలో వినియోగించుకునే వెసులుబాటు, ప్రాజెక్ట్ వ్యయంలో భాగస్వామ్యం. ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయడం ద్వారావచ్చే అదనపు విద్యుత్‌తో గ్రిడ్ భద్రత . కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల నుంచి వేగంగా అనుమతులు, అంతర్జాతీయ సంస్థలు బ్యాంకులు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీల నుంచి తక్కువ వడ్డీ రేటుకు రుణం పొందే అవకాశం. పిఎస్పీలకు సుమారు 11200 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. దీనికోసం సుమారు 50395 ఎకరాల భూమి సేకరించాలని అధికారుల అంచనా వేస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 29-09-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
ద్వాదశి సా.4.48
మఖ పూర్తి
వర్జ్యం : సా.4.57-6.44
దు.సా.4.27-5.15
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** దీర్ఘకాలిక కోర్టుకేసుల నుండి బయటపడతారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**వృషభం:** కళా, రాజకీయ రంగాల వారు సన్మానాలు, సత్కారాలు పొందుతారు.

**మిథునం:** బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు.

**కర్కాటకం :** దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. మానసిక ప్రశాంతత పొందుతారు. ఆరోగ్యంపట్ల జాగ్రత్త అవసరం.

**సింహం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. ఉద్యోగులలో ఇంక్రిమెంట్లు పొందుతారు.

**కన్య :** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. కుటుంబంలో శుభ కార్యాల ప్రస్తావనవుంటుంది.

**తుల :** వృత్తి, వ్యాపారాలలో ఆటుపోట్లు ఎదురై చికాకులు పెడతాయి. కీలక నిర్ణయాలలో తొందరపాటు వద్దు.

**వృశ్చికం:** అన్ని పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్విఘ్నంగా జరుగుతాయి.

**ధనుస్సు:** ఆర్థికపరమైన ఇబ్బందులు తొలుగుతాయి. ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న అవకాశం మీ చెంతకువస్తుంది.

**మకరం:** దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. రుణవత్తిడులు తొలుగుతాయి.

**కుంభం:** సోదరుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. గృహం, వాహనాల కొనుగోలు యత్నాలు నిదానంగా ఫలిస్తాయి.

**మీనం :** ప్రముఖులతో ముఖ్య విషయాలపై ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తారు. అనుకోని విధంగా డబ్బు చేతికందుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


THE GOVERNMENT OF BODOLAND
Results of 28/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 415804
2nd Prize Rs.7000/- 17620
3rd Prize Rs.3500/-
06177 09376 16489 20070 42519
46599 51297 70360 72578 95558
4th Prize Rs.200/-
0313 2050 3301 3534 4140
4528 7073 7298 9927 9967
5th Prize Rs.100/-
0019 0033 0653 1405 2803
5210 5892 5927 7154 7925
6th Prize Rs.50/-
0236 1835 2937 4469 6927 8646
0247 1860 2955 4773 6956 8695
0352 1863 2999 4854 6978 8725
0473 1984 3098 5559 7062 8838
0489 2030 3121 5717 7344 9089
0663 2113 3226 5856 7372 9102
0685 2158 3302 5911 7484 9105
0805 2169 3308 5956 7919 9136
0846 2179 3343 6052 7927 9301
0857 2216 3426 6302 7970 9307
1182 2375 3545 6427 8167 9312
1188 2652 3612 6551 8209 9681
1287 2721 3658 6562 8474 9707
1434 2759 3664 6594 8499 9868
1574 2761 3951 6684 8539 9871
1768 2805 4055 6685 8559
1829 2900 4228 6702 8574

SINGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 554931
2nd Prize Rs.7000/- 54021
3rd Prize Rs.3500/-
01774 11485 12040 12820 15979
21243 32082 55742 62109 88314
4th Prize Rs.200/-
0807 2561 4423 4882 6033
6216 7908 8242 9267 9791
5th Prize Rs.100/-
0995 2105 2916 3374 3506
3573 4728 5969 7155 9061
6th Prize Rs.50/-
0009 1473 3195 5500 7270 8974
0117 1639 3419 5573 7288 9042
0153 1904 3555 5733 7309 9046
0290 2098 3564 6120 7428 9048
0501 2151 3787 6236 7528 9159
0618 2189 3795 6434 7652 9258
0693 2296 3993 6519 7703 9364
0703 2375 4308 6587 7814 9374
0831 2388 4452 6667 7879 9516
0847 2458 4457 6792 7990 9705
1030 2530 5020 6932 8014 9722
1035 2705 5033 6951 8092 9743
1237 2754 5070 6996 8278 9771
1297 2963 5148 7045 8523 9855
1356 3015 5290 7080 8626 9871
1358 3071 5450 7082 8721
1398 3175 5488 7165 8752

KUIL SERIES Dr No:13
1st Prize Rs.100000/- 273210
2nd Prize Rs.7000/- 35126
3rd Prize Rs.3500/-
06708 35512 35650 40441 41487
42907 49052 56324 86192 99444
4th Prize Rs.200/-
1652 3430 3910 4633 5589
6103 6388 7366 7479 8928
5th Prize Rs.100/-
2036 3660 4491 4851 5162
5242 6193 6565 7226 8688
6th Prize Rs.50/-
0030 2383 3755 5428 6918 8519
0580 2475 3905 5503 6955 8600
0670 2476 3982 5573 7045 8684
0700 2601 4009 5836 7098 8719
0845 2602 4113 5864 7293 8830
0859 2687 4144 5943 7410 8910
0863 2835 4158 6002 7441 8914
0869 2840 4334 6156 7519 8954
1125 2862 4470 6280 7687 9321
1207 2941 4658 6317 7699 9425
1450 3067 4672 6453 7905 9456
1485 3143 4937 6554 7996 9527
1585 3291 5057 6568 8058 9685
1643 3294 5222 6575 8284 9893
1774 3313 5253 6686 8394 9905
1895 3334 5305 6733 8457
2324 3622 5375 6870 8495

ROSA SERIES Dr No:13
1st Prize Rs.100000/- 117843
2nd Prize Rs.7000/- 52504
3rd Prize Rs.3500/-
00225 00692 11874 26374 56238
60891 74328 81765 88143 96460
4th Prize Rs.200/-
0408 1590 1739 3408 5286
6636 7857 8227 8812 9775
5th Prize Rs.100/-
1138 1388 1957 2199 2336
2894 4103 4918 6524 9071
6th Prize Rs.50/-
0024 1859 3263 5046 6562 8216
0278 1983 3558 5147 6740 8248
0306 2105 3624 5327 6881 8291
0355 2180 3698 5409 7036 8437
0493 2381 3846 5427 7046 8566
0610 2437 3981 5549 7083 8787
0629 2530 4063 5580 7148 8793
0750 2532 4092 5599 7188 8848
0805 2540 4159 5774 7308 8990
0844 2703 4340 5827 7353 9194
0951 2977 4400 5912 7358 9274
0964 3010 4546 5992 7647 9492
1455 3025 4582 6033 7668 9559
1465 3117 4663 6170 7787 9721
1577 3154 4694 6282 7874 9929
1679 3224 4858 6440 8123
1724 3242 4996 6512 8131

KUMARAN SERIES Dr No:13
1st Prize Rs.100000/- 524561
2nd Prize Rs.7000/- 81855
3rd Prize Rs.3500/-
08037 20116 20292 33545 34947
42084 43946 64390 91309 95310
4th Prize Rs.200/-
2544 3252 4346 4821 5744
6227 6300 7102 7647 9600
5th Prize Rs.100/-
0268 1650 2747 3025 3290
5588 5614 6565 7970 8492
6th Prize Rs.50/-
0039 0991 1938 3884 6080 7939
0062 1017 1944 4046 6249 7976
0123 1093 1965 4081 6321 8081
0145 1170 2155 4394 6348 8087
0220 1191 2181 4516 6664 8115
0311 1220 2526 4562 6700 8420
0512 1275 2534 4794 6713 8641
0524 1449 2823 4950 6721 8676
0532 1611 3007 5017 6922 9043
0533 1612 3283 5417 7013 9181
0550 1708 3392 5423 7112 9240
0619 1749 3682 5637 7140 9341
0670 1765 3718 5660 7218 9488
0841 1824 3736 5706 7235 9587
0856 1890 3785 5835 7296 9809
0889 1895 3836 5865 7323
0892 1927 3869 5938 7415

VISHNU SERIES Dr No:13
1st Prize Rs.100000/- 148755
2nd Prize Rs.7000/- 57092
3rd Prize Rs.3500/-
10152 15633 19964 21405 26235
33379 34167 42580 56953 58144
4th Prize Rs.200/-
0049 2461 3816 3932 4464
6671 6874 8803 9267 9511
5th Prize Rs.100/-
2185 2290 4484 5112 5948
7084 7342 9097 9125 9688
6th Prize Rs.50/-
0034 1214 2988 5000 6715 8705
0137 1215 3037 5047 6780 8810
0209 1227 3210 5119 7088 8847
0272 1232 3501 5249 7390 8877
0430 1263 3709 5289 7477 9122
0536 1302 3995 5294 7633 9208
0633 1344 4053 5350 7723 9244
0663 1413 4335 5429 7787 9297
0916 1603 4385 5571 7820 9322
0932 1715 4429 6238 7962 9515
0934 1819 4515 6331 8021 9542
0956 2297 4518 6340 8218 9769
0979 2327 4529 6403 8259 9845
1034 2332 4681 6428 8269 9935
1047 2433 4719 6589 8308 9997
1071 2763 4863 6679 8463
1096 2771 4980 6696 8583

THE GOVERNMENT OF BODOLAND
Results of 28/09/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:13
1st Prize Rs.100000/- 548262
2nd Prize Rs.7000/- 25167
3rd Prize Rs.3500/-
04453 13253 22400 26050 26926
30148 35188 38428 58737 68795
4th Prize Rs.200/-
0601 2067 2923 3030 4464
5974 6651 7048 7663 7894
5th Prize Rs.100/-
2344 2673 4920 5129 5502
5559 5652 5724 7202 8225
6th Prize Rs.50/-
0447 2157 3643 5423 6849 8513
0455 2305 3668 5581 6878 8610
0509 2364 3699 5710 6898 8892
0621 2542 3822 5768 6907 8910
0779 2564 4070 5801 6923 8927
0843 2582 4248 5831 7189 8996
1051 2594 4331 5884 7196 9016
1064 2630 4442 5922 7394 9047
1173 2666 4471 6113 7412 9054
1300 2788 4474 6131 7543 9072
1316 2917 4523 6182 7777 9556
1408 2949 4546 6185 7796 9564
1672 3055 4765 6237 7883 9729
1787 3232 4798 6244 7980 9737
1789 3386 4830 6477 8158 9811
1914 3445 5021 6585 8203
1981 3567 5159 6827 8454

THANGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 126616
2nd Prize Rs.7000/- 27177
3rd Prize Rs.3500/-
20906 33093 34248 35577 55146
74772 76297 76873 78899 83752
4th Prize Rs.200/-
1153 2017 2947 4837 6844
7241 7572 7598 8341 9949
5th Prize Rs.100/-
0053 1170 2094 4091 5029
5130 6457 6585 8777 9301
6th Prize Rs.50/-
0417 1984 3947 5361 6747 7855
0600 1993 4076 5438 6788 8073
0669 2027 4156 5472 7003 8120
0715 2033 4170 5509 7017 8178
0727 2065 4204 5588 7076 8218
0736 2262 4480 5681 7100 8415
0756 2463 4653 5686 7104 8602
0800 2543 4704 5735 7140 8681
0848 2569 4810 5934 7145 8859
0942 2997 4862 6085 7238 8979
0990 3010 4961 6162 7259 9209
1034 3163 4975 6333 7564 9401
1201 3186 4986 6339 7618 9828
1293 3243 5052 6430 7626 9884
1340 3317 5077 6493 7638 9897
1529 3596 5106 6535 7641
1953 3908 5320 6592 7659

ABBLE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 482133
2nd Prize Rs.7000/- 14627
3rd Prize Rs.3500/-
02140 10950 13731 16483 26971
42696 43243 46521 48355 80644
4th Prize Rs.200/-
0214 0859 0860 2159 3415
3739 4634 5695 6403 9034
5th Prize Rs.100/-
0094 2254 3149 3810 5098
5631 5861 6368 6855 7070
6th Prize Rs.50/-
0061 1334 2385 4516 6560 8176
0129 1337 2559 4828 6570 8194
0201 1347 2644 4932 6593 8207
0459 1373 2670 4984 6827 8334
0508 1402 2930 5063 6924 8451
0561 1423 3020 5104 6941 8785
0768 1587 3052 5144 6953 8827
0819 1700 3082 5167 7139 8836
0823 1752 3199 5194 7166 8932
0825 1753 3327 5344 7473 9256
0922 1883 3425 5391 7516 9468
0952 1950 3437 6009 7636 9690
0980 1964 3491 6023 7648 9793
1039 2009 3735 6089 7748 9835
1129 2036 3820 6170 7791 9998
1152 2054 3952 6441 8169
1288 2115 3987 6461 8174

NALLANERAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 984686
2nd Prize Rs.7000/- 75105
3rd Prize Rs.3500/-
02832 06642 07229 11841 39009
59247 68501 84421 90138 98819
4th Prize Rs.200/-
0518 1244 2481 2625 3885
5611 5889 5924 7203 7865
5th Prize Rs.100/-
0814 1058 1097 2117 2319
2571 5321 7777 8985 9638
6th Prize Rs.50/-
0045 2233 4114 5286 7331 8783
0241 2519 4199 5394 7450 8792
0297 2602 4376 5556 7480 8813
0416 2685 4441 5582 7666 8815
0782 3040 4444 6009 7750 9097
0953 3056 4459 6200 7873 9294
1064 3221 4502 6440 7890 9455
1074 3387 4671 6525 8059 9529
1075 3471 4736 6536 8241 9534
1190 3608 4789 6554 8250 9633
1392 3628 4790 6562 8251 9648
1450 3828 4903 6801 8373 9666
1558 3853 4920 6848 8409 9706
1697 3889 4936 6940 8557 9876
1736 4047 4997 7015 8563 9997
1894 4051 5171 7039 8646
2049 4068 5243 7242 8778

SWARNALAXMI SERIES Dr No:13
1st Prize Rs.100000/- 843771
2nd Prize Rs.7000/- 65603
3rd Prize Rs.3500/-
19543 21195 32562 32963 54412
65451 76215 87419 98211 98375
4th Prize Rs.200/-
0617 4003 4310 6015 6858
7025 8065 8788 9169 9411
5th Prize Rs.100/-
0205 0555 2980 3751 3809
4814 5420 6592 8699 9728
6th Prize Rs.50/-
0324 1808 2952 4189 6473 8755
0341 1892 3177 4473 6480 8778
0506 2029 3207 4825 6522 8823
0567 2057 3485 4879 6606 8870
0660 2101 3495 4980 6796 8923
0744 2332 3530 5415 6824 9162
0793 2398 3545 5508 6916 9215
1018 2458 3644 5535 7035 9273
1188 2513 3661 5642 7354 9304
1260 2601 3676 5752 7519 9382
1268 2615 3722 5800 7577 9445
1321 2644 3850 5802 7755 9550
1336 2767 3920 6031 7864 9886
1489 2794 3948 6115 8283 9987
1585 2844 3970 6216 8404 9990
1617 2866 4039 6307 8574
1686 2900 4120 6416 8702

LION SERIES Dr No:13
1st Prize Rs.100000/- 929100
2nd Prize Rs.7000/- 53437
3rd Prize Rs.3500/-
18407 18915 29539 31606 42580
64265 64834 86178 86854 97838
4th Prize Rs.200/-
0283 0299 0693 1971 3102
4608 5721 8024 8319 9973
5th Prize Rs.100/-
0013 0715 2895 4637 4907
5147 5652 5915 7289 8747
6th Prize Rs.50/-
0101 1358 2551 4561 6714 8979
0404 1469 2607 4649 6756 9020
0413 1536 2662 4728 6828 9023
0456 1618 2688 4915 6844 9044
0490 1635 2823 4948 6887 9048
0675 1800 2937 4987 6889 9066
0829 1881 3076 5115 7191 9376
0892 1890 3152 5306 7406 9585
0906 1939 3412 5573 7825 9631
0943 1964 3598 5606 8007 9699
0956 2010 3627 5745 8033 9711
1026 2147 3658 6035 8261 9715
1071 2271 3887 6042 8274 9793
1101 2306 4055 6243 8405 9884
1122 2308 4261 6383 8521 9929
1134 2338 4278 6429 8569
1161 2463 4414 6474 8795



విశ్వకవి జాషువా జయంతి సందర్భంగా ఆయన పేరిట నెలకొల్పిన పురస్కారాలను అందుకున్న కవులతో మంత్రి కందుల

# కవులు, కళాకారులకు ప్రభుత్వం చేయూత

## నలుగురికి గుర్రంజాషువా పురస్కారం ప్రదానం చేసిన మంత్రి దుర్గేష్

**విజయవాడ సెప్టెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆధునిక తెలుగు కవుల్లో ప్రముఖ స్థానం పొందిన కవి గుర్రం జాషువా అని సామాజిక ప్రయోజనం ఆశించి ఆయన రచనలు చేశారని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. కవి కోకిల కవి విశారద, కళాప్రపూర్ణ గుర్రం జాషువా 129 వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ శనివారం ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని కలెక్టరేట్లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి దుర్గేష్ పాల్గొన్నారు. జాషువా చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాషా సాంస్కృతిక శాఖ ఎంపిక చేసిన కర్రి సంజీవరావు దుగ్గినపల్లి ఎజ్రా, శాస్త్రి, టి. వరప్రసాద్ పి.రమణయ్యలకు గుర్రం జాషువా కవి కోకిల పురస్కారం -2024 ప్రధానం చేసిన మంత్రి దుర్గేష్ వారిని ఘనంగా సత్కారించి అభినందనలు తెలిపారు. ఒక్కో పురస్కార తరపున మంత్రి అందించారు. కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన పెయింటింగును మంత్రి ఆసక్తిగా తిలకించారు. ప్రభుత్వం ఎప్పుడు వెన్నంటే ఉంటుందని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అభిజ్ఞ రసజ్ఞులైన ప్రేక్షకులను ఉద్దేశించి మంత్రి కందల దుర్గేష్ మాట్లాడుతూ తన కవితాప్రతిభతో తెలుగు సాహితీ లో కంలో ప్రజ్వరిల్లిన తేజోమూర్తి విశ్వమానవుడు గుర్రం జాషువా అని కీర్తించారు. నిరంతరం రాజకీయ విమర్శలు, ప్రతి విమర్శలతో సతమతమయ్యే తమకు ఆహ్లాదకరమైన జాషువా కవిత సౌరభాన్ని విని తరించే భాగ్యం కలగడం అదృష్టమని మంత్రి అన్నారు. పద్మభూషణ్ గుర్రం జాషువా అద్భుతమైన సామాజిక కవి అన్నారు. నేడు ఆయన జయంతి సందర్భంగా ఆయన చూపించిన మార్గాన్ని అనుసరించాలని ఆయన అందించిన స్ఫూర్తికిక పునర్ అంకితం కావాలని మంత్రి సూచించారు. నాటి సామాజిక పరిస్థితులకు వ్యతిరేకంగా కొందరు ఉద్యమకారులు ఉద్యమాల ద్వారా ఎలుగెత్తిచాటితే గుర్రం జాషువా తనదైన రీతిలో సాహితీ సౌరభంతో సామాజికి రుగ్మతలను ఎదిరించాలని మంత్రి వివరించారు. సామాజిక చైతన్యానికి పెద్దపీట వేసి సాహిత్య ప్రక్రియను సుసంపన్నం చేసిన మహానుభావులు గుర్రం జాషువా అని పేర్కొన్నారు. గుర్రం జాషువా జీవించిన తప్పును నిర్భయంగా చెప్పారన్నారు. సాంఘీక దురాచారాలను అరికట్టాలన్న పరంపరను కొనసాగిస్తూనే తన వారిలో ఉన్న ఇబ్బందులను సరిదిద్దాలని ముందుకు వెళ్లిన నిజమైన కవి గుర్రం జాషువా అన్నారు. నాడు ఆలయాల్లోకి దళితులకు ప్రవేశం లేదని గుర్తించి వారణాసి విశ్వనాథుడికి గబ్బిలం ద్వారా తన ఆవేదనను సందేశం రూపంలో నివేదించిన కవి గుర్రం జాషువా అని మంత్రి తెలిపారు.



# ఏం మాట్లాడుతున్నారో తెలీని స్థితిలో జగన్ :

## హోంమంత్రి అనిత విమర్శ

**విజయవాడ,సెప్టెంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** ఎప్పుడు ఏమీ మాట్లాడాతున్నారో తెలియని స్థితిలో మాజీ సీఎం జగన్ ఉన్నారని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. పూటకో మాట జగన్‌కు బాగా అలవాటుగా మారిందన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ జగన్ ఆఖరి నిమిషంలో తిరుమల పర్యటన ఆపేసుకున్నారు. నోటీసులు ఇచ్చారంటూ అబద్దాలు చెబుతున్నారు. అసత్యాలతో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారు. ఒక్క నాయకుడినైనా గృహనిర్బంధం చేసారా?, ఆయన్ను రావద్దని ఎవరు నోటీసు ఇవ్వలేదే?, తిరుమల వెళ్ళేందుకు జగన్‌కు ఇష్టం లేదు.డిక్లరేషన్ ఇచ్చే ఉద్దేశం లేకనే పర్యటన ఆపేస్తున్నారు. ప్రసాదం ఇస్తే పక్కన పెట్టేవాళ్ళు గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.లడ్డూ రుచిపై మాట్లాడిన జగన్, ఏ రోజైనా తిరుమల లడ్డూ తిన్నారా?, ఆయనకు ప్రసాదం ఇస్తేత టిష్యూ పేపర్‌లో చుట్టి పక్కన పెట్టేస్తారు.అక్షింతలు వేస్తే దులుపేసుకున్న సందర్భాలు ఎన్నో చూడలేదా? డిక్లరేషన్ ఇవ్వమంటే దళితుల అంశాన్ని ముడిపెడుతున్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేసారు. మానవత్వంపై ఆయన మాట్లాడుతుంటే, ఆ పదమే సిగ్గుపడతుంధి,. జగన్ పర్యటన సందర్భంగా ఒక్కరినైనా బైండోవర్ చేసామా ? సెక్షన్ 30 యాక్ట్ చేస్తే తనకే అది జారీ చేసినట్లు కథలు అల్లారు.,జగన్ ప్రజలను తప్పుద్రోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలన్నారు.

# తిరుమల సమాచారం

## భక్తులకు అసౌకర్యం కలుగకుండా పూర్తిస్థాయిలో ఏర్పాట్లు

### - భద్రతాపరంగా పటిష్ట చర్యలు - టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,సెప్టెంబర్ 28ప్రభాత వార్తప్రతి నిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి వారంరోజుల్లో మొదలుకానున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలను విజయవంతం చేద్దామని, భక్తులకు అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేశామని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వీక్షణంతో బాటు మూలవిరాట్టు దర్శనం ప్రశాంతంగా చేసుకునేలా చూడాలన్నారు. ఆలయ మాఢవీధుల్లోనా గ్యాలరీల్లో ఎలాంటి అసౌకర్యం కలగకుండా భద్రత ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. శనివారం మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు తిరుమల అన్నమయ్యభవనంలో తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, టిటిడి సివిఎస్ఒ శ్రీధర్, విఎస్ఒలు ఎన్టీవి రామ్‌కుమార్, ఎ.సురేంద్ర, సిఇ సత్యనారాయణ, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,తిరుపతి అదనపు ఎస్పీ వెంకట్రావు, తిరుమల డిఎస్పీ విజయశేఖర్, టిటిడి సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి సమీక్షించారు. భక్తుల భద్రత అంశాల్లో టిటిడి విజిలెన్స్, తిరుపతి జిల్లా పోలీసులు పరస్పరం సహాయసహకారాలు, సమన్వయంతో పనిచేయాలన్నారు. వార్షిక బ్రహ్మోత్సవాలకు అశేషభక్తులు వస్తారని, భద్రత పరంగా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా మాఢవీధుల్లోని గ్యాలరీల్లోకి సాఫీగా ప్రవేశం, నిష్క్రమణ ఉండేలా చూడాలన్నారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. అక్టోబర్ 8వతేదీ మంగళవారం రాత్రి గరుడసేవరోజు లక్షలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి సాఫీగా వాహనసేవతోబాటు మూలవిరాట్టును దర్శించుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు ఇఒ అన్నారు.

## తిరుమలలో జోరువాన



**తిరుమల,సెప్టెంబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా శనివారం ఉదయం తిరుమలలో జోరువాన కురిసింది. ఉదయం కొంతసమయం ఎండవేడి తీవ్రత ఉన్నా ఆ తరువాత ఉదయం కొద్దిసేపు, సాయంత్రం జోరు వానకురిసింది. కురిసిన వర్షానికి భక్తులు ఆలయం ముందు సంతోషం చెందారు.గత కొంతకాలంగా వర్షాలు లేకపోవడంతో తిరుమలలో ఉష్ణోగ్రత తీవ్రంగా ఉంది. భక్తులు అసౌకర్యం చెందారు.శనివారం ఉదయం కురిసిన వర్షానికి ఆలయం ముందు నీరుచేరింది. సాయంత్రం వాతావరణం మారడంతో చల్లటిగాలులు వీస్తున్నాయి. బ్రహ్మోత్సవాలు ముందు వాన కురవడం కొంత భక్తులు ఊరటచెందారు.

# రాష్ట్ర వ్యాప్తంగా చేనేత ఎగ్జిబిషన్లు ఏర్పాటు

## చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత



చేనేత ఎగ్జిబిషనులో చీర కొనుగోలు చేస్తున్న మంత్రి సవిత

**విజయవాడ సెప్టెంబరు 28 ప్రభాతవార్త ప్రతినిధి:** చేనేతలకు ఆర్థిక భరోసా కల్పించేలా రాష్ట్ర వ్యాప్తంగా ఎగ్జిబిషన్లు, హ్యాండ్లూమ్ బజార్లు ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర బీసీ ఈడబ్ల్యూఎస్ సంక్షేమ చేనేత మరియు జౌళి శాఖమంత్రి ఎస్.సవిత తెలిపారు. విజయవాడ నగరంలోని పీవీపీ స్క్వేర్ మాల్‌లో ఏర్పాటుచేసిన హాండ్లూమ్ బజార్‌ను శనివారం ఆమె జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ చేనేత కార్మికులకు పరిశ్రమ అభివృద్ధి సీఎం చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. ప్రస్తుత మార్పులకనుగుణంగా ట్రెండ్ కు తగ్గట్లుగా చేనేత దుస్తుల తయారీలో డిజైన్లను క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ ఆధ్వర్యంలో నూతన డిజైన్లు రూపొందిస్తున్నామన్నారు. ఈడిజైన్లను చేనేత వస్త్రాల తయారీలో వినియోగించేలా నేతన్నలకు శిక్షనిస్తున్నామన్నారు. చేనేత వస్త్రాల తయారీలో నేచురల్ కలర్స్ వినియోగంపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కేవలండిజైన్లు రూపొందించడమే కాకుండా నేతన్నలు తయారు చేసి వస్త్రాలు మార్కెటింగ్ సదుపాయం కూడాచంద్రబాబు ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. అంతిమంగా చేనేతలకు మేలు చేయాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు ప్రధాన లక్ష్యమన్నారు. అంతకుముందు మంత్రి సవిత హ్యాండ్లూమ్ బజార్లు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ప్రతి స్టాల్ వద్దకు వెళ్లి, ఎక్కడి నుండి వచ్చారు. అమ్మకాలు సాగుతున్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. ఏపీతో పాటు బెంగుళూరు చెన్నై బికనీర్ సహీ ఇతర రాష్ట్రాలకు చెందిన చేనేత కార్మికులు స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన క్రాఫ్ట్ స్టాల్ వద్ద ఆభరణాలను పరిశీలించారు. ఏ మెటీరియల్ తో తయారు చేశారో అక్కడి ఉన్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చేనేత వస్త్రాల అమ్మకాలను ప్రోత్సహించడంలో భాగంగా ఓ స్టాల్ వద్ద చేనేత చీరను మంత్రి సవిత కొనుగోలు చేశారు. చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి కూడా చీరలు కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో క్రాఫ్ట్ కౌన్సిల్ ఆప్ ఏపీ ప్రతినిదిలు రంజన, సుజాత పాల్గొన్నారు.

## గత ప్రభుత్వ హయాంలో జరిగిన మైనింగ్ కుంభకోణంపై సమగ్ర దర్యాప్తు చేయండి

### రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**విజయవాడ,సెప్టెంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో జరిగిన గనుల దోపిడిపై మైనింగ్‌శాఖ మాజీ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి లాంటి తీగలేకాదని,పెద్ద డొంకలు కుడా కదలాలని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు.గత ప్రభుత్వ హయంలో జరిగిన మైనింగ్ కుంభకోణంపై ఏసీబీ విచారణతో పాటు పూర్తి స్దాయి సమగ్ర దర్యాప్తు జరిపించాలన్నారు.ఆమె విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ పెద్ద డొంక ఏ ప్యాలెస్‌లో ఉన్నా,విచారణ జరపాలని ఆమె డిమాండ్ చేసారు. రూ.2,566కోట్ల దోపిడికి పాల్పడిన ఘనుడు వెంకట్‌రెడ్డి అయితే, తెర వెనుక ఉండి, సర్వం తానై రూ. వేల కోట్లు కాజేసిన ఆ ఘనాపాటి ఎవరో రాష్ట్ర ప్రజలందరికి తెలుసునని విమర్శించారు.ఐదేళ్ళగా రాష్ట్రంలో అడ్డగోలుగా సహజ సంపదను దోచుకుని తిన్నారన్నారు.

అస్మదీయు కంపెనీలకు మైనింగ్ కాంట్రాక్టులు ఇచ్చారన్నారు.

# అక్టోబర్ 1న కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం

### - ఎల్లుండి విఐపి బ్రేక్ రద్దు - రేపు సిఫార్సులేఖలు తేవద్దండి

**తిరుమల,సెప్టెంబర్ 28ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు తొలిఘట్టంగా అక్టోబర్ 1వతేదీ మంగళవారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరగనుంది. ఉదయం 6గంటల నుండి 11 గంటల వరకు జరిగే మహాయజ్ఞంలో ఆలయం ప్రాంగణాలు, ఉప ఆలయాలు, సన్నిధి, బంగారువాకిలి, ధ్వజస్తంభం, మహ ద్వారం వరకు సుగంధద్రవ్యాల పరిమళజలంతో శుద్దిచేస్తారు. అక్టోబర్ 1వతేదీ మంగళవారం విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేశారు. దీనికి ముందు ఈనెల 30వతేదీ విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సులేఖలు స్వీకరించరు. ఆ రోజు ఆలయంలో అష్టదళపాదపద్మారాధన సేవ రద్దుచేశారు. బ్రహ్మోత్సవాలకు అక్టోబర్ 3వతేదీ గురువారం సాయంత్రం అంకురార్పణం, 4న శుక్రవారం సాయంత్రం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారమవుతాయి. తొలిరోజు అక్టోబర్ 4వతేదీన ధ్వజారోహణంరోజునే రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు తిరుమలకు చేరుకుని శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు.4వతేదీ రాత్రి తొలివాహనంగా శుక్రవారం రాత్రి 9గంటలకు వైకుంఠ శ్రీమహావిష్ణువు కలియుగప్రత్యక్షదైవంగా శ్రీనివాసుడు అవతారంలో ఏడుతలల పెద్దశేషవాహనంపై అధిరోహించి ఆలయమాఢవీధుల్లో ఊరేగుతారు.ప్రతిరోజూ ఉదయం వాహనసేవ 8గంటలకు ప్రారంభమవుతుంది. రాత్రి వాహనసేవ 7గంటలకు జరగనున్నాయి. అక్టోబర్ 8వతేదీ మంగళవారం రాత్రికి గరుడవాహనసేవమాత్రం సాయంత్రం 6.30గంటలకే మొదలవుతుంది. బ్రహ్మోత్సవాలు జరిగే తొమ్మిదిరోజులు పూర్తిగా ఆలయంలో అన్ని ప్రత్యేక దర్శనాలు, ఆర్జితసేవలు రద్దుచేశారు.

సర్వదర్శనంలోనే భక్తులు స్వామివారి మూలవిరాట్టుతోబాటు వాహనసేవలు వీక్షించాల్సి ఉంటుంది.

# గిరిజనులు, ఆదివాసీల సంక్షేమానికి జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ కృషి

### - కమిషన్ సభ్యుడు జాతోతు హుస్సేన్



**ఒంగోలు, ప్రభాతవార్త** గిరిజనులు, ఆదివాసీల సంక్షేమానికి జాతీయ షెడ్యూల్ తెగల కమీషన్ కృషి చేస్తుందని జాతీయ షెడ్యూల్ తెగల కమీషన్ సభ్యులు జాతోతు హుస్సేన్ పేర్కొన్నారు. శనివారం ఉదయం చీమకుర్తి మండల కేంద్రంలోని గరికమిట్టలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను జాతీయ షెడ్యూల్ తెగల కమీషన్ సభ్యులు జాతోతు హుస్సేన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో విద్యాఢ్ధల సంఖ్య, అందిస్తున్న భోజనం మెనూ వివరాలు, వసతి సౌకర్యాలను హెచ్ఎం ప్రవీణ్‌కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు పట్టిక, పలు రిజిష్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వంట గది, మరుగుదొడ్లు, స్టోర్ రూమ్, విద్యార్థుల నివాస గదులు, తరగతి గదులను సభ్యులు హుస్సేన్ పరిశీలించారు. విద్యార్థులతో మమేకమై వారి అభ్యసన సామార్థ్యాలను పరీక్షించారు. అలాగే రెసిడెన్షియల్ పాఠశాలలో అందుతున్న వసతులు, భోజన వసతులు, అందిస్తున్న విద్య తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నేటి పరిస్థితుల్లో చిన్నపాటి ఉపాధి కలగాలన్న చదువు అవసరమని, ముఖ్యంగా ఆంగ్ల విద్య వచ్చి ఉండాలని, విద్యార్థులు తెలుగు భాషతో పాటు ఆంగ్లం, హిందీ భాషలపై పట్టు సాధించాలని ఈ సందర్భంగా కమీషన్ సభ్యులు హుస్సేన్ విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. రోజువారి సిలబస్‌తో పాటు విద్యార్థులకు కనీస విషయ పరిజ్ఞానం ఉండేలా ఆంగ్ల బోధనపై విద్యార్థులు నైపుణ్యం సాధించేలా ప్రత్యేకంగాస్టడీ అవర్స్ నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ముఖ్యంగా విద్యార్థులకు ఆంగ్ల బోధన పటిష్టంగా అమలు చేసేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఇదే ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న భవనాన్ని పరిశీలించారు. 2016 సంవత్సరంలో వసతి గృహాన్ని రెసిడెన్షియల్ పాఠశాలగా మారుస్తూ నూతన భవనాన్ని ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని, నిధులు పూర్తి స్థాయిలో మంజూరు కాకపోవడంతో కొన్ని పనులు అసంపూర్తిగా మిగిలి పోయాయని, ఈ పాఠశాలలో 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు తరగతి 40 మంది విద్యార్థులతో మొత్తం 320 మంది విద్యార్థులను మంజూరు చేయగా, ప్రస్తుతం అన్నీ తరగతుల్లో కలిపి 134 మంది విద్యార్థులు ఈ పాఠశాలలో ఉన్నారని, అలాగే శాశ్వత ప్రాతిపదికన ఉపాధ్యాయుల నియామకం జరగలేదని, ఆరు మంది ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయులతో విద్యను అందించడం జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ కమీషన్ సభ్యులకు వివరించారు.

## లడ్డూ దుర్మార్గపు వ్యాఖ్యలు చేయించిన పాపం చంద్రబాబుదే!

### - ప్రభుత్వ మాజీ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ,సెప్టెంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబ తిరుమల స్వామివారి లడ్డూ ప్రసాదంపై దుర్మార్గపు వ్యాఖ్యలు చేసారని వైకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఆ వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. కొన్ని యూట్యూబ్ ఛానల్స్ ద్వారా లడ్డూ కల్తీ జరిగిందని బలీయంగా ప్రచారం జరిపించారన్నారు. ఆ రోజే వైవీ సుబ్బారెడ్డి కోర్టును ఆశ్రయించారన్నారు. చంద్రబాబు చేసిన అపచార వ్యాఖ్యలు మాములుగా ప్రజల్లోకి వెళ్ళవన్నారు.ఆ పాపం చంద్రబాబుదేన్న నిజం ప్రజలకు తెలియాలన్నారు.అయోధ్య రామాలయం వారు కుడా ఇక్కడి విధానం నచ్చి ఇక్కడి నుంచి తీసుకోవడానికి ముందుకు వచ్చారన్నారు.కల్తీ లేకుండా ప్రసాదాలు, భోజనాలు అందించిన చరిత్ర టీటీడీదన్నారు.ఇప్పుడు ఆ నమ్మకాన్ని చంద్రబాబు పొగొట్టే ప్రయత్నం చేసారన్నారు. సంజాయి లేఖలోను జంతువుల కొవ్వుకు సంబంధించిన అంశం లేదన్నారు.నేషనల్ ల్యాబ్‌లు ఎవరు కుడా ముందుకు రావడం లేదన్నారు.జంతువులు కొవ్వు ఉన్నట్లు ఏ రిపోర్టులోను చూపించడం లేదన్నారు.వాణ్యాతా లోపం ఉన్న ఏ ఒక్క నెయ్యి ట్యాంకర్ కుడా మేములోనికి రానివ్వలేదని ఆయన వెల్లడించారు.స్వయంగా చంద్రబాబు కొడుకు నారా లోకేష్‌కుమార్ ట్యాంకర్‌లోని వెళ్ళలేదు అంటున్నారన్నారు. చంద్రబాబు మాత్రం పదే,పదే ట్యాంకరు లోనికి వెళ్ళిందని అనడం వెనుక అంతర్యమేమిటో అర్ధం కావడబ లేదన్నారు.వారి ప్రభుత్వంలో మాదిరిగానే మా ప్రభుత్వంలో కుడా కొన్ని ట్యాంకర్లు వెనక్కి వెళ్ళిన సందర్భాలు ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రే జంతువుల కొవ్వు ఉందని ప్రస్తావించినా కుడా నోటీస్‌లో ఎందుకు చేర్చలేదని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు ఘోరమైన అబద్ధం ఆడారని ఆయన విమర్శించారు.యానిమల్ ఫ్యాట్ అని చెప్పినా రిపోర్టులో ఎందుకు లేదని ప్రజలందరు అడగాలన్నారు.హిందువుల మనోబావాలు దెబ్బతీసేలా చంద్రబాబు వ్యాఖ్యలు చేస్తే బీజేపీ స్పందించడం లేదన్నారు.భారతీయ జనతాపార్టీ చంద్రబాబును ప్రశ్నించాల్సింది పోయి,మా పై మాట్లాడుతున్నారన్నారు, జగన్ పట్టుదలకు పోకుండా టీటీడీకి వెళ్ళకుండా ఆగిపోయా రన్నారు. జగన్ వెళ్తే అక్కడ అనవసర సీన్ క్రియేట్ చేయాలని చూస్తున్నారని ,దాని వలకల అక్కడ వున్న భక్తులకు ఇబ్బంది జరుగకుండా జగన్ వెళ్ళక పోవడం అభినందించాల్సిన విషయం అన్నారు.

## వరదబాధితుల సహాయార్థం సిఎంఆర్ భారీ విరాళం

### -సిఎం చంద్రబాబుకు 50లక్షల చెక్కును అందజేత



**విశాఖపట్నం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త** ఆపత్కాలంలో అన్నివిధాలా ఆదుకుంటున్న సిఎంఆర్ సంస్థ మరో బృహత్ కార్యక్రమానికి ముందుకు వచ్చింది. విజయవాడను అతలా కుతలం చేసిన బుడమేరు వరదబాధితుల్ని ఆదుకునేందుకు మరోమారు సిఎంఆర్ సంసథ్ సిద్ధమైంది వరదబాదితుల్ని ఆదుకునేందుకు రూ.50లక్షల సాయం ప్రకటించింది. సిఎంఆర్ ఫౌండర్ చైర్మన్ మావూరి వెంకటరమణ సిఎంరిలీఫ్ ఫండ్‌కు అందజేశారు. విజయవాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి 50లక్షల రూపాయల చెక్కు అందజేసి జ్ఞాపికను కూడా అందజేశారు.

# కట్టుబొట్టుపై ఉద్యోగులపై కట్టడి:ఆకస్మిక తనిఖీలు

## శ్రీకాళహస్తీశ్వరాలయంపై ఆర్‌జెసి ప్రత్యేక దృష్టి



**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 28 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో పని చేసే ఉద్యోగులకు కట్టుబొట్టుపై ఆర్‌జెసి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ దృష్టి సారించారు. వారం క్రితం చంద్రశేఖర్ ఆజాద్ శ్రీకాళహస్తీశ్వరాలయ ఆదనపు పూర్తి బాధ్యత ఇఒగా కూడా స్వీకరించారు.ఆయన బాధ్యతలు చేపట్టిన మొదటి రోజే ఆలయంలో పరిశీలనల పేరుతో సిబ్బందికి దడ పుట్టించారు.అంతేకాక ఆ రోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇఒ కార్యాలయాన్ని కంచుగడప వద్ద ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఆయన బాధ్యతలు చేపట్టిన మరుసటి రోజు వేకువ జాము 3గంటల నుంచే పరిశీలనలు ప్రారంభించారు.మొదట సప్త గోకులంను పరిశీలించి అక్కడ ఉద్యోగం చేస్తున్న ఉద్యోగి కట్టుబొట్టుపై దిశ దెశ నిర్దేశం చేసారు.తరువాత అతిధి గృహాలను పరిశీలించి బాత్‌రూంలో షవర్ పని చేయకపోవటంపై డిఇపై శివమెత్తారు.అలాగే ఆలయంలో కలియ జూసి సిబ్బందికి సూచనలు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న 17 రకాల పూజలకు సంబంధించిన వివరాలతో పాటు టిక్కెట్ కౌంటర్ వద్ద ధరల పట్టికను భక్తులకు అర్థ మయ్యే రీతిలో పలు భాషల్లో ఏర్పాటు చేసారు. గత ఏడాదిగా ఇక్కడ ధరల పట్టిక లేదంటూ గగ్గోలు పెడుతున్న ఇక్కడ పని చేసే ఉద్యోగులు,అధికారులు పట్టించుకోలేదు.ఆజాద్ ఈ సమస్యను గుర్తించి మూడు రోజుల్లో ఏర్పాటు చేసారు.పరిపాలనా పరంగానూ, భక్తుల సౌకర్యాల కల్పనలోనూ ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. శ్రీకాళహస్తీశ్వరాలయ రెగ్యూలర్ ఇఒగానే రావాలని ఆజాద్ ప్రయత్నించినట్లు చర్చలు చోటు చేసుకున్నాయి.అయితే స్థానిక నాయకుడు నుడాలో పని చేస్తున్న స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ (నుడా వైస్ చైర్మెన్)ను నియమించుకోవాలని భావించటంతో ఆయన ప్రయత్నాలు ఫలించలేదు.అయితే తిరుపతి ఆర్‌జెసిగా దేవాదాయశాఖ నియమించింది. గతంలో తిరుపతి ఆర్‌జెసిగా పని చేసిన ఎన్‌వియస్‌ఎన్ మూర్తి శ్రీకాళహస్తీశ్వరాలయ ఇఒగా ఆదనపు ఫుల్ అడిషనల్ చార్జిగా వ్యవహారించారు. ఆయన బదిలి అయ్యారు కాబట్టి దేవాదాయశాఖ కమిషనర్ సూచనలతో చంద్రశేఖర్ ఆజాద్ శ్రీకాళహస్తీశ్వరాలయ పాలనను పర్య వేక్షిస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో పని చేసే ఉద్యోగులెవరో? దళారులు ఎవరో సునాయాసంగా కనిపెట్టుటకు కట్టుబొట్టు సిగను ఆచరించాలని కట్టడి చేసిన ఆర్‌జెసి చంద్రశేఖర్ ఆజాద్ భక్తులకు సంబంధించిన డ్రెస్ కోడ్‌ను కూడా ఛాయా చిత్రాల మూలకంగా ఏర్పాటు చేసారు.

# భారీగా జనసేన ప్రాయశ్చిత్త పాదయాత్ర



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** తిరుమల తిరుపతి లడ్డు ప్రసాద కల్తీ విషయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా అమలాపురంలో మహా పాదయాత్ర చేపట్టారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు నల్లా శ్రీధర్ పర్యవేక్షణలో ఈ ప్రాయశ్చిత్త మహా పాదయాత్రకు అనూహ్య స్పందన లభించింది. అమలాపురం నుంచి అప్పనపల్లి వరకూ సాగిన ఈ పాదయాత్ర సందర్భంగా గోవింద నామస్మరణతో మారుమ్రోగింది. భక్తులు పసుపురంగు ప్రత్యేక వస్త్రధారణతో పాటు స్వామిని ఊరేగింపుగా స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి అప్పనపల్లి బాల బాలాజీ దేవాలయం వరకు కొనసాగింది. ఈ పాదయాత్రలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు, ధార్మిక సంఘాలు పాల్గొన్నాయి. తొలుత ఉదయం వెంకన్న ఆలయంలో కోలాటంతో భక్తులందరిలో చైతన్య పరచి అనంతరం నిర్వాహకులు ప్రత్యేకంగా తయారు చేయించిన స్వామి రథానికి పూజలు నిర్వహించారు. పాదయాత్ర చేసేందుకు విచ్చేసిన వందలాది మందిని అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు జండా ఊపి మహా పాదయాత్రను ప్రారంభించారు. మహిపాల వీధి

# తెలుగు రాష్ట్రాల్లో 'రేషన్' పరేషాన్

భాగ్యనగర్ భాస్కర్‌కుమార్

తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు, ప్రజలు రేషన్ కోసం నిత్యం పరేషాన్ అవడం సర్వసాధారణంగా మారింది. బియ్యం పథకంతోనే బోగస్ కార్డులు పుట్టాయి. అంతిమ లబ్ధిదారు రేషన్ బియ్యం కోసం కార్డుకోసం కళ్లుకాయలు కాసేలా ఎదురుచూస్తుంటే, మరోవైపు బోగస్ లబ్ధిదారులను కట్టడి చేయక ప్రభుత్వాలు ఆపసోపాలు పడుతూ పరేషాన్ అవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి అక్రమంగా సరఫరా అయ్యే చౌకబియ్యం కొనేందుకు తెలుగు రాష్ట్రాలను ఆనుకొని ఉన్న పొరుగు రాష్ట్రాలలో సరిహద్దుల్లోనే దళారులు కొనుగోలు కేంద్రాల దుకాణాలు తెరిచి ఇక్కడి అక్రమార్కులకు రాచబాటలు వేస్తూ సహకరిస్తున్నారు. రేషన్ బియ్యం వందల లోడ్‌ల లారీలు రీసైకిల్ చేసి పొరుగు రాష్ట్రాలకు తరలిపోతున్నాయి. బీరు ఫ్యాక్టరీలకు పశువుల దాణాకో, కోళ్ల దాణాకో వాటిని ఉపయోగించుకొంటున్నారు. ఎన్టీఆర్ నేతృత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వం ఏప్రిల్ 1983లో రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టిన తరువాత రేషన్‌కార్డులకు తెలుగు నేలపై డిమాండ్ పెరిగింది. పౌరసరఫరాలశాఖ సంవత్సరానికి తొలుత 22లక్షల టన్నుల బియ్యం అవిభక్తఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పేద ప్రజలకు పంపిణీ చేసింది. రెండు రూపాయలకు కిలో బియ్యం లబ్ధిపొందాలంటే అప్పుడు వార్షిక ఆదాయం మూడువేల కంటే తక్కువ ఉండాలని నియమంఉండేది. వారికి గ్రీన్‌కార్డు ఇచ్చారు. ఆకుపచ్చ రేషన్ కార్డు కోసం 1985లో వార్షిక ఆదాయం ఆరువేలకు పెంచారు ఫలితంగా 10.2మిలియన్‌కు లబ్ధిదారుల కుటుంబాలు చేరుకున్నాయి. ఆదాయపరిమితి ఆరువేలకు ఎక్కువ ఉన్నవారికి రూ.2.75 కిలో బియ్యాన్ని అందజేశారు. రాష్ట్రంలోని 34వేల చౌకధరల దుకాణాలకు బియ్యం రవాణా చేసేందుకు అప్పుడు ఏటారూ. 24కోట్ల రూపాయలు ఖర్చుచేసేవారు. వార్షిక ఆదాయం మూడువేలు ఉన్నప్పుడు సంవత్సరానికి 13.7లక్షల టన్నులు మాత్రమే బియ్యం సరిపోయేవి. ఎప్పుడైతే వార్షిక ఆదాయం పెరిగిందో 1985 -86లో బియ్యం కోటాను 21.95లక్షల కోట్ల టన్నులకు పెంచారు. 1983లో బియ్యం కోసం 80కోట్లు పేద లకు రెండు రూపాయలకు కిలోబియ్యం సరఫరాకు ఖర్చుచేస్తే 1986-87నాటికి 230కోట్లకు ఆ వ్యయం పెరిగింది. పిడి ఎస్ బియ్యం భారం పెరగడంతో ఎపిఎస్‌సిఎస్‌సి బియ్యం ధరను 2:50కు పెంచాలని సూచించినా ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు ససెమిరా అన్నారు. ఆంధ్రప్రదేశ్‌పై భారం తగ్గించుకోవడానికి బోగస్ కార్డుల ఏరివేత చేసినా అంతగా ఫలితం ఇవ్వలేదు. అవిభక్త ఆంధ్రప్రదేశ్ రెండురాష్ట్రాలుగా 2014న విడిపోయినా ఇప్పటికీ బోగస్ కార్డులు బియ్యం అక్రమరవాణా మాత్రం ఆగిపోలేదు.



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2011 జనాభా లెక్కల ప్రకారం 2,10,22,588 కుటుం బాలలో 8,45,80,777 మంది జనాభా ఉంది. ప్రస్తుతం ఒక్క తెలంగాణలో 89,96,083 కుటుంబాలు ఫుడ్‌సెక్యూ రిటి కార్డులు కలిగిఉన్నారు. 2.83కోట్లు కుటుంబ సభ్యులకు యూనిట్‌కు 6కిలోల చొప్పన బియ్యం పంపిణీ చేస్తారు. నెలకు లక్షా79వేల మెట్రిక్ టన్నులు చొప్పున సంవత్సరానికి 21.48 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం పేదలకు పంపిణీ చేస్తున్నారు. దీనికోసం ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం 3586 కోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్నది. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ లో 1.49 రేషన్ కార్డుదారులు ఉన్నారు వారికి సరఫరా చేసే బియ్యంకు ఏటా 3580కోట్ల రూపాయలు వ్యయం చేస్తున్నది. ఇంటిముందుకే బియ్యం సరఫరా చేసే పథకం గతంలో వైఎస్ జగన్ అమలు చేసేవారు దీనికోసం 530 కోట్లరూపాయలు ఆనాటిప్రభుత్వం ఏటా ఖర్చుచేసేది. 9260మంది వాహనమిత్రులు ఉపాధి కూడా పొందేవారు. వైట్ రేషన్‌కార్డు తో ఉచిత వైద్య పథకం ముడిపడి వుండటంతో వైద్యం కోసం బియ్యం కార్డులు తీసుకొంటున్నారు. దారిద్ర్యరేఖకు ఎగువన ఉన్నవారు కూడా రేషన్‌కార్డులు కలిగి ఉంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వాహన మిత్ర బియ్యం అక్రమరవాణాకు ఉపయోగించడానికి మార్గం మరింత సులభతరం చేశాయని ప్రస్తుత ప్రభుత్వం వాటిని రద్దుచేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో రేషన్ బియ్యం పక్కదారి పట్టడం సర్వసాధారణమైన అంశంగా మారింది. తెలంగాణలో రేషన్ కార్డుల జారీ విషయంలో క్యాబినెట్ సబ్ కమిటి వేశారు. అక్టోబర్ నెల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని సెప్టెంబర్16 జరిగిన క్యాబినెట్ సబ్‌కమిటి ప్రకటన చేసింది. అయితే సోమవారం ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి మంత్రులు రాజనర్సింహ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సిఎస్ శాంతికుమారి, పౌరసరఫరాలశాఖ కమీషనర్ డిఎస్‌చౌహాన్ డిజిటల్ కార్డు జారీచేయాలని నిర్ణయించారు. తెలంగాణ ప్రభుత్వం ఒకే కార్డు ఒకే రాష్ట్రంతో సరికొత్త ప్రయోగం చేయడంతో కొత్తగా రేషన్‌కార్డు కోసం ఎదురు చూసేవారికి ఆశాభంగం అవుతున్నది. అక్టోబర్ నుంచి దరఖా స్తులు స్వీకరిస్తారని భావించిన ఔత్సాహికు ఉత్సాహంపై నీళ్లు చల్లినట్లు అయింది. సెప్టెంబర్ 16న జలసౌధలో సమావేశమైన మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైన అనంతరం సివిల్ సప్లయ్ శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రెవెన్యూమంత్రి కొత్తగా అక్టోబర్ నుంచి దరఖాస్తు చేసు కొనేవారికి ఆదాయ పరిమితి నిబంధనలపై కూడా పరిశీలన చేస్తున్నామని తెలిపారు. గ్రామీణప్రాంతాల్లో లక్షన్నర ఆదాయం లేదా మూడున్న ఎకరాల తరి, ఏడు ఎకరాలఖుష్కీ ఉన్నవారు ఆహారభద్రత కార్డు పొందటానికి దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. పట్టణ ప్రాంతాలవారికి రెండు లక్షల వార్షిక ఆదాయం తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన నాటి నుంచి రేషన్ కార్డులు జారీచేస్తామని ఊరిస్తూనే ఉన్నారు. ప్రజాభవన్‌లో రేషన్ కార్డుల కోసం వేలాది దరఖాస్తు చేసుకున్నారు. అంతే కాదు డిసెంబర్ 20,21,22 తేదిల్లో మీ సేవ కేంద్రాల వద్దకు పెద్దఎత్తున రాష్ట్ర వ్యాప్తం గా దరఖాస్తు చేసుకోవడానికి లబ్ధిదారులు తరలివచ్చారు. ఆరుగ్యారెంటీలు రేషన్ కార్డుల కోసం దర ఖాస్తు చేసుకోవడానిని అని ప్రజలు పోటీపడ్డారు. రేషన్‌కార్డు వైద్యంకు సంబంధించిన కార్డులు వేరువేరుగా ఉంటాయని ప్రభుత్వం నుంచి లీక్‌లు వచ్చాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పా టైన తరువాత ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినకెసిఆర్ రేషన్‌కార్డుల జారీకి ఒక విధానం ఆచరించలేదు. ఉప ఎన్నికలు ఉన్న ప్రాంతాల్లో మాత్రమే రేషన్‌కార్డులు ఇచ్చి గెలుపుబాటలో పయనించేవారు. ఆయన హయాంలో 49,476 ఫుడ్‌సెక్యూరిటీ కార్డులు జారీ చేశారు. మొత్తం పదిసంవత్సరాలలో కేసిఆర్ కారణంగా కొత్తగా విడిపోయిన కుటుంబాలకు రేషన్‌కార్డులు లభించలేదు. చివరకు పెండ్లి చేసుకుని ఇంటికి వచ్చిన ఇల్లాలు పేరు కూడా రేషన్ కార్డులోకి చేర్చడానికి అనుమతి ఇచ్చే అవకాశం కూడా ఇవ్వలేదు. ఫలితంగా అనేకమంది పేదలకు యూనిట్‌కు ఆరు కిలోల బియ్యం అందకుండాపోయింది. ఇంట్లో పిల్లలు పుట్టినా వారి పేరుకూడా కుటుంబ జాబితాలో లేకుండాపోయింది. ●

### ఒకే రాష్ట్రం.... ఒకే డిజిటల్‌కార్డు

రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీకి సన్నాహాలు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్నది. రాష్ట్రంలోని ప్రతి శాసనసభ నియోజకవర్గంలోని ఒక పట్టణం, ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసుకొని కుటుంబసభ్యుల హెల్త్ ప్రొఫైల్‌తో కూడిన డిజిటల్ కార్డు జారీ చేయాలని కసరత్తు చేస్తున్నది. అందులో భాగంగా డిజిటల్ కార్డులు జారీచేసిన కర్ణాటక, రాజస్థాన్, హరియానా రాష్ట్రాలలో తెలంగాణ అధికారులు సమగ్ర అధ్యయనం చేస్తున్నారు. ఒకే రాష్ట్రం ఒకే డిజిటల్ కార్డు విధానంతో ముందుకు పోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రేషన్ కార్డుల జారీకి దిశా నిర్దేశనం చేశారు. అర్హులందరికి సంక్షేమ పథకాలు అందేలా డిజిటల్ కార్డు ఉండాలి. వీటితో లబ్ధిదారులు



రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ ఆరోగ్యసేవలు పొందేలా ఉండాలి. డిజిటల్ కార్డులో ఆయా కుటుంబాల్లో కొత్త సభ్యులు చేరిక, తొలగింపు సంబంధించినవి ఎప్పటికప్పుడు కార్డులను అప్‌డేట్ చేసుకొనేలా కొత్తగా జిల్లాల కేంద్రాలలో పర్యవేక్షకులను ఏర్పాటు చేసేందుకు కూడా సన్నాహాలు చేస్తున్నారు. కుటుంబాల సమగ్ర వివరాల నమోదుతో ఇప్పటికే కర్ణాటక, రాజస్థాన్, హరియానాలు కార్డులు ఇచ్చాయి. అందులో ఉన్నమంచి చెడు బేరీజు వేసుకొని దానికంటే మెరుగైన డిజిటల్ కార్డులు తీసుకొని వచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం చొరవ తీసుకొంటే అది సత్ఫలితాలను ఇస్తుంది. డిజిటల్ కార్డు చిప్‌లో కుటుంబ వివరాలు నిక్షిప్తమవుతుంది.

---

కర్ణాటక

# చిక్కుల్లో 'రామయ్య'!

ఎ.వి.వి ప్రసాద్

ముడా కుంభకోణం కోరలు కర్ణాటకలో మరింతగా పరచుకొంటున్నాయి. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మెడకు బలంగా చుట్టుకొంటున్నాయి. ఆయన రాజీనామా డిమాండ్ చేస్తూ విధానసౌధ (అసెంబ్లీ) వద్ద, బెంగళూరు నగరంలోని మరికొన్ని ప్రాంతాలలో బిజెపి పెద్దఎత్తున ఆందోళనలు జరుపుతుండడంతో కర్ణాటక రాజకీయం గతవారం మరింత వేడెక్కింది. మైసూరు పట్టణాభివృద్ధి ప్రాధికార సంస్థ (ముడా) స్థలాల కేటాయింపుల్లో భారీగా అక్రమాలు జరిగాయనీ, వాటిలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కుటుంబ సభ్యుల హస్తం ఉన్నదనీ ఆరోపణలు రావడంతో అవి అటు తిరిగి, ఇటు తిరిగి ఆయన మెడకే బలంగా చుట్టుకోవడం ఆరంభించాయి. గతవారం ఆయనపై విచారణకు హైకోర్టు అనుమతించడంతో అవి ఇప్పుడు మరింతగా బిగియడం మొదలు పెట్టాయి. అటు ముడా కుంభకోణం, ఇటు వాల్మీకి కుంభకోణం రెండూ బిగియడంతో సిద్ధరామయ్యకు ఊపిరి సలపని పరిస్థితి ఏర్పడింది. ఆయన సీటు కోసం నిరీక్షిస్తున్న ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్‌కు ఈ వ్యవహారం ఊతమిచ్చినట్లయింది. ముఖ్యమంత్రిని అవినీతి కేసులో ప్రాసిక్యూట్ చేసేందుకు గవర్నర్ తవర్ చంద్ గెహ్లాట్ ఇది వరకే అనుమతి ఇచ్చారు. దాని రద్దుకోసం సిఎం సిద్ధరామయ్య హైకోర్టులో వేసిన పిటిషన్ వీగిపోవడంతో ఆయనకు గట్టి దెబ్బే తగిలింది. ముడా లేఔట్ల ద్వారా సిఎం సతీమణి పార్వతి, ఆయన బావమరిది ప్రధానంగా లబ్ధి పొందారన్నది ప్రధానమైన ఆరోపణ. దానితో తనకు సంబంధం లేదని సిద్ధరామయ్య అంటున్నప్పటికి ఎవరైనా ఎలా ఒప్పుకోగలరు? ముడా కుంభకోణంలో సిద్ధరామయ్య కుటుంబం భారీగానే లబ్ధిపొందిందన్నది ప్రత్యర్థుల వాదం. ముఖ్యమంత్రి భార్య పార్వతి నుంచి కెసరె అనే గ్రామంలో 'ముడా' 3.16 ఎకరాలుసేకరించింది. ఈ స్థలాన్ని పార్వతి సోదరుడు మల్లికార్జున ఓ రైతు వద్ద 2004లో కొనుగోలు చేశారనీ, 2005 లో పార్వతికి బహుమతిగా ఇచ్చారనీ రికార్డులు తెలుపుతున్నాయి. కాగా, ఆస్థలం అసలు యజమాని అయిన రైతుకు కేవలం రూ.5.95లక్షలు మాత్రమే ఇచ్చి కొనుగోలు చేశారు. ఈ భూమిని ముడాకు ఇచ్చి, ప్రతిగా ఖరీదైన ప్రాంతంలో పార్వతిఅందుకున్న స్థలాల విలువ ఇప్పుడుదాదాపు 65కోట్లు. ఎక్కడ స్థలం కావాలో తెలుపుతూ తన భార్య 'ముడా'ను కోరలేదనీ, ఆమెకువాటిని ఎలా రాబట్టుకోవాలో తెలుసుననీ సిద్ధరామయ్య చేసిన ఓ ప్రకటన కూడా తాజాగా సంచలనం సృష్టిస్తోంది. ముఖ్యమంత్రి చేసే ప్రకటనలకు, వెలుగులోకి వస్తున్న విషయాలకు మధ్యపొంతన కుదరడం లేదని కూడా భావిస్తున్నారు. తనకు భూములు ఎక్కడ కావాలో పేర్కొంటూ భార్య సిద్ధరామయ్యకు 2014 లోనే ఓ లేఖరాశారనీ, ఆ లేఖలో ఇంకా చాలా విషయాలు ఉన్నాయనీ అంటున్నారు. ఆ లేఖ ప్రకారమే అప్పట్లో ఎసింగా ఉన్న సిద్ధరామయ్య భూములు కేటాయించారనీ, వాట విలువచాలా అధికంగా ఉన్నా, సిఎం నుంచి ఆదేశాలు రావడంతో అధికారులు ఆమెకు స్థలాలు కేటాయించారనీ తెలుస్తోంది. పార్వతికి స్థలాన్ని కేటాయించడానికి 3,500ప్రదేశాలు ఉన్నప్పటికి, ఖరీదైన విజయనగర్‌లోనే ముడా కేటాయించిందనే విషయం ఆర్‌టిఐ ద్వారా వెలుగులోకి వచ్చింది. అంతేగాక, సిద్ధరామయ్య కుమారుడు యతీంద్ర ఎమ్మెల్యే హోదాలో ముడా సమావేశంలో పాల్గొన్న విషయం కూడావెలుగులోకి వచ్చింది. దానితో విచారణ జరపవలసిందిగా గవర్నర్ గెహ్లాట్ ఆదేశించడం, దానిపై ముఖ్యమంత్రి హైకోర్టుకు వెళ్లడం, తర్వాత కోర్టు కూడా గవర్నర్ ఆదేశాలను బలపరుస్తూ తీర్పునివ్వడంజరిగాయి. గత మంగళవారం (24, సెప్టెంబరు) హైకోర్టు గవర్నర్ ఉత్తర్వులు చట్టబద్ధమే అనిస్పష్టం చేయడంతో సిద్ధరామయ్య పరిస్థితి ముందు నుయ్యి, వెనుక గొయ్యిలా మారింది. నెల రోజుల క్రితం ఆగస్టు16న గవర్నర్ ఉత్తర్వులు వెలువడినప్పటి నుంచి కర్ణాటక రాజకీయం వేడెక్కినా, తాజాగా హైకోర్టు ఆదేశాలతో మరింత వేడెక్కింది. విచారణకు తాను వెనుకాడడం లేదనీ, అయితే రాజీనామా చేసే ప్రసక్తికూడా లేదనీ, ఆయన అంటుండడంతో వ్యవహారం మరింత ఆసక్తికరంగా మారింది. పార్టీ పరువును దృష్టిలో ఉంచుకొని ఆయన రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ నేతలనుంచి కూడా డిమాండ్ రావడంతో ప్రత్యర్థి బిజెపికి మరింత బలం చేకూరినట్లయింది. మైసూరు జిల్లా కెసెరెగ్రామంలో సిఎం భార్యపార్వతికి ఉన్న మూడుఎకరాల 16 గుంటల భూమిని దేవనార్ లేఔట్‌కోసం ముడా సేకరించింది. పరిహారంగా 50:50 పథకం కింద 2021లో మైసూరులోని ఖరీదైన విజయనగర ప్రాంతంలో ఏకంగా 14ఖాళీ ప్లాట్లను కేటాయించింది. పార్వతి నుంచి తీసుకున్న భూమి కంటె వీటివిలువ రూ. 45 కోట్లు ఎక్కువ. ఆమె సోదరుడు మల్లికార్జున స్వామి ఆ భూమిని ఆమెకు బహుమతిగా ఇచ్చారని సిద్ధరామయ్య చెప్పగా, ఇతరుల భూమిని అక్రమంగా లాక్కున్నట్లు విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ముఖ్యమంత్రి హోదాలో సిద్ధరామయ్య స్వయంగా అన్నిప్లాట్లు ఆమెకు కేటాయించేట్లు చేశారనీ, అందుకు అనేక లిఖిత సాక్ష్యాలున్నాయనీ విపక్షాలుంటున్నాయి. ఈ వివాదం తేలాలంటే విచారణ ఒక్కటేమార్గం. హైకోర్టు నుంచిఆదేశాలు రాగానే ప్రజాప్రతినిధుల ప్రత్యేకకోర్టు న్యాయాధికారి సంతోష్ భట్ ఉత్తర్వులిస్తూ లోకాయుక్త పోలీసులు ఆరోపణలపై విచారణ జరపాలనీ, దర్యాప్తు నివేదికను డిసెంబరు24లోగా సమర్పించాలనీ పేర్కొన్నారు. లోకాయుక్త పోలీసులు అవసరమైతే ఆయన్ని అదుపులోకి తీసుకుని కూడా విచారణ జరపవచ్చు. ఇటువంటి సంక్లిష్ట స్థితితో ఆయన అధికారానికి దూరంగా ఉంటేనే విచారణ సజావుగా సాగడానికి అవకాశం ఉంటుంది. కోర్టు ఆదేశించే వరకు ఆగకుండా నైతిక విలువలను దృష్టిలో ఉంచుకొని విచారణ కాలంలో ఆయన అధికారం చెలాయించకపోవడమే ఉత్తమం. విచారణలో నిర్దోషిగా రుజువైతే ఆయన అభిమానులకు అంతకంటె కావలసింది ఏముంటుంది. ●



సిద్ధరామయ్య

---

జపాన్

# నిత్య అసమ్మతినేతకు పట్టం!

గన్ని మోహన్

అంతర్జాతీయంగా ఆసియా దేశాల్లో జపాన్‌కు ఉన్న ప్రాధాన్యం ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఆర్థికంగా కానీ, సాంకేతికపరంగా కానీ, పారిశ్రామిక రంగంలోను భారీస్థాయిలో పెట్టుబడులతో ప్రపంచ దేశాల్లో సైతం తన ఉనికిని చాటుకున్న దేశం. అభివృద్ధి చెందిన దేశాల్లో అగ్రగామిగా వెలుగొందుతున్న ఈ దేశంలో రాజకీయ అనిశ్చితి ఒక ప్రధాన మంత్రిని సాక్షాత్తూ బహిరంగ సభలోనే కాల్చివేసిన సంఘటనలతో అట్టుడికిన తరుణంలో ప్రస్తుత ప్రధాని ఫుమియో కిషిడా రాజకీయ వారసుడి ఎంపిక అనివార్యం అయింది. ఈ నేపథ్యంలో జరిగిన ప్రధాని ఎంపిక ఇప్పుడు ప్రపంచ దేశాలను ఆకర్షించింది. జపాన్‌లోని అధికారంలో ఉన్న లిబరల్ డెమొక్రటిక్ పార్టీ ఎల్డీపీ నిర్వహించిన ఓటింగ్‌లో ఒకప్పుడు రక్షణ మంత్రిగా పనిచేసిన 67ఏళ్ల షిగేరు ఇషిబా ఎంపికయ్యారు. ప్రస్తుత ప్రధానమంత్రి ఫుమియో కిషిడా పదవీకాలం సెప్టెంబరు నెలాఖరుతో పూర్తవుతుంది. అవినీతి ఆరోపణలు ఆయన్ను వెంటా డటంతో ఎన్నికల్లో పోటీకి ఆయన ఆసక్తి చూపించలేదు. దీనితో ఎల్డీపికి అనివార్యంగా కొత్త అభ్యర్థి ఎంపిక చేపట్టాల్సి వచ్చింది. పార్లమెంటులో మెజార్టీ ఉన్న పార్టీ నాయకుడే ప్రధానిగా ఎన్నికవుతూ వస్తుండటం జపాన్‌లోని రాజకీయ సాంప్రదాయంగా వస్తుంది. అందుకు అనుగుణంగానే ఎల్డీపీ పార్లమెంటు సభ్యులతో పాటు పది లక్షలమంది పార్టీ ప్రతినిధులు ఓటింగ్‌లో పాల్గొన్నారు. ప్రధానమంత్రి పదవి కోసం ఇద్దరు మహిళలు సహా మొత్తం తొమ్మిది మంది ఎంపిలు పోటీ పడ్డారు. ఇషిబాతోపాటు ఆర్థిక భద్రత మంత్రి సనాయైతకైచి చివరివరకూ పోటీలో నిలిచినా ఇషిబాకే పార్టీ కేడర్, ఎంపిలు పట్టం కట్టారు. ప్రధాన ప్రత్యర్థిగా నిలిచిన తకైచి గెలిస్తే జపాన్ మొట్టమొదటి మహిళా ప్రధానిగా రికార్డుసాధించి ఉండేవారు. ఎంపిల ఓట్లు 368, స్థానిక ప్రభుత్వాల్లోని ఓట్లు 47వరకూ ఉన్నాయి. ఇషిబాకు అనుకూలంగా 215 ఓట్లు, తకైచికి అనుకూలంగా 194ఓట్లు వచ్చాయి. కొందరు ఎంపిలు ఓటింగ్‌కు గైర్హాజరయ్యారు. ప్రస్తుత జపాన్ ప్రధాని కిషిడా, ఆయన కేబినెట్ మంత్రులు ఇక ప్రభుత్వం నుంచి తప్పుకోవా ల్సిందే. అక్టోబరు ఒకటవ తేదీ వారు రాజీనామా చేసిన తర్వాత అదేరోజు పార్లమెంటరీ ఓటింగ్‌లో ఇషిబాను ప్రధానిగా ఎన్నుకోవడం ఇక లాంఛనప్రాయమేనని చెప్పాలి. 1957 ఫిబ్రవరి నాలుగో తేదీ జన్మించిన ఇషిబా టోక్యోలోని చియోడావవార్డులో జన్మించారు. తండ్రి జిరో ఇషిబబా కూడా ప్రభుత్వంలో నిర్మాణరంగ వైస్‌మినిస్టర్‌గా పని చేసారు. ఆ తర్వాత తండ్రి జిరో తట్టోరి ప్రిఫెక్చర్‌కు గవర్నర్‌గా కూడా పని చేసారు. దీనితో కుటుంబం తట్టోరికే తరలి వెళ్లింది. 67ఏళ్ల షిగేరు ఇషిబా న్యాయ విద్యను అభ్యసించిన తర్వాత పిన్న వయసులోనే రాజకీయ అరంగేట్రంచేసారు. 29 ఏళ్ల వయసులో 1986 లో ఎల్డీపి టికెట్‌పై తొలిసారిగా పార్లమెంటుకు ఎన్నికయ్యారు. 38 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నో కీలక పదవులు చేపట్టారు. ఎల్డీపీ సెక్రటరీ జనరల్‌గా కూడా వ్యవహరించారు. వ్యవసాయం రక్షణశాఖల మంత్రిగా పనిచేసారు. ప్రధానికావాలని ఎప్పటి నుంచో తన ఫోకస్‌ను పెంచుకుంటూ వచ్చారు. గతంలో కూడా నాలుగు పర్యాయాలు శక్తి వంచన లేకుండా ప్రయత్నించి విఫలమయ్యారు. ఐదోసారి ప్రయత్నించి విజయం సాధించారు. షింజో అబేతో కూడా ఆయన పార్టీ అధ్యక్ష పదవికి పోటీపడ్డారు. అయితే స్వల్ప మెజార్టీతో అబే చేతిలోఓటమి చవిచూసారు. ఇషిబా తండ్రి కూడా రాజకీయ నాయకుడే. ఆయన కేబినెట్ మంత్రిగా కూడా పనిచేసారు. కిషిడాకు, ఇషిబాకు ఉన్న భేదాభిప్రాయాల వల్లనే ఎల్డీపీలో ఇషిబాకు ప్రాధాన్యం తగ్గింది. అందువల్లనే ఇషిబాకు అధికార పార్టీలో ఉంటూనే అంతర్గత నిరంతర అసమ్మతి నేతగా ముద్రపడింది. అందువల్లనే ఇషిబాకు గత ప్రభుత్వంలో మంత్రి పదవి లభించలేదు. తరచూ తన విమర్శలతో ప్రభుత్వాన్ని ఇరుకున పెడుతున్న ఇషిబాను కిషిడా ప్రభుత్వం పక్కన పెట్టింది. అయినా కూడా తన నిరసన గళాన్ని వినిపిస్తూనే వచ్చారు. ప్రజలపట్ల తనకు ఎంతో నమ్మకం ఉందని ధైర్యం, నిజాయితీతో ఎల్లప్పుడూ నిజాలే మాట్లాడతానని అందుకే తాను అధికార పార్టీపెద్దలకు మింగుడుపడనని చెపుతుంటారు. ఎల్టీపీ అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత ఇషిబా మాట్లాడుతూ జపాన్‌ను సురక్షితమైన, సౌభాగ్యవంతమైన దేశంగా మార్చివేస్తానని చెప్పుకొచ్చారు. ద్రవ్యోల్బణం, అధిక ధరల నుంచి ప్రజలకు విముక్తి కల్పించడమే తన లక్ష్యంగా వెల్లడించారు. ప్రజల జీవనప్రమాణాలు పెరిగితే దేశం ఆర్థికంగా మరింత అభివృద్ధిలోకి వస్తుందని, పునరుత్పాదక ఇంధన వనరులకు ప్రాధాన్యం ఇస్తామంటూ చెప్పారు. కొత్తప్రధాని వ్యాఖ్యలను బట్టి చూస్తుంటే అణుఇంధన వినియోగం తగ్గించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఇంధనంపై ఆధారపడే తత్వం తగ్గాలని చెపుతున్నారు. అలాగే నాటో తరహా కూటమి ఆసియా ఖండంలో కూడా ఏర్పాటు కావాలన్నదే తన ఆకాంక్ష అని చెపుతున్న ఇషిబా ధోరణి అమెరికా ఇతర అగ్రరాజ్యాలకు వ్యతిరేక దిశగా వెళుతున్నారా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. అంతేకాకుండా సహజంగా పెళ్లయిన మహిళలకు అటు అత్తింటి ఇంటిపేరు లేదా పుట్టింటి వారి ఇంటి పేరు ఉంటుంది. కానీ ఇషిబా రెండు ఇంటిపేర్లతో కొనసాగేలా చట్టం తీసుకు రావాలని భావించారు. ఇలాంటి చట్టం అవసరమని ఆయన ఎప్పటినుంచో డిమాండ్ చేయడమే కాదు ప్రభుత్వంపై ఒత్తిడి కూడా తెచ్చేవారు. అలాగే స్వలింగ వివాహాలపట్ల కూడా ఆయన సానుకూలంగా ఉన్నారు. ఈనేపథ్యంలో ఇషిబా అనుసరించే విదేశాంగ విధానం, దేశ ఆర్థికవృద్ధికి చేపట్టే ప్రణాళికలు ఇరుగుపొరుగు సంబంధాలపై షిగేరు అనుసరించే విధివిధానాలు ఇప్పుడు జపాన్ ఆర్థిక వృద్ధికి దిక్సూచిగా మారతాయని చెప్పాలి. ●



షిగేరు ఇషిబా

---

# ప్రజాభిప్రాయాన్ని మారుస్తున్న సోషల్ మీడియా!



శ్రీనివాస్ గుండోజు

సోషల్ మీడియా.. ఇప్పుడు దీని ప్రభావం సమాజంపై తీవ్రంగాఉందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఓవైపు రీల్స్ పిచ్చితో యువత, మహిళలు వెర్రెక్కిపోతున్నారు. మరోవైపు ఫేక్ న్యూస్‌తో ప్రజలు కన్ఫ్యూజన్‌కు గురవుతున్నారు. ప్రపంచాన్ని అరచేతిలో ఉంచుతూ ఎన్నో ఉపయోగాలను సామాన్యునికి చేరువ చేసింది సోషల్ మీడియా. సాంఘిక, అసాంఘిక కార్యకలాపాలకు సోషల్ మీడియా వినియోగం గణనీయంగా పెరిగిపోయింది. విఐపీల నుంచి సామాన్య నిరక్షరాస్యుని వరకు సోషల్ మీడియా టూల్స్ వాడుతుండటంతో సమాజంలో, రాజకీయాల్లో మార్పులు తీసుకురాగలిగే శక్తిగా సోషల్ మీడియా అవతరించింది. ముఖ్యంగా ఫేస్‌బుక్, యుట్యూబ్, వాట్సాప్‌లు మేధావుల నుంచి నిరక్షరాస్యుల వరకు ప్రభావితం చేస్తున్నాయి. సమాజంలో మార్పులకు సోషల్ మీడియా యాప్స్‌లో కంటెంట్ విస్తృతంగా వ్యాప్తి చెందిందనే చెప్పవచ్చు. దీనితో సోషల్ మీడియాలో వ్యాప్తి చెందే కంటెంట్ ఆధారంగా పౌరులు ఆయా ప్రభుత్వాల పనితీరునుఅంచనా వేసే పరిస్థితులు ప్రస్తుతం నెలకొన్నాయి. ముఖ్యంగా రాజకీయ పార్టీల భవితవ్యాన్ని ప్రస్తుతం సోషల్ మీడియా వేదికలు నిర్ణయిస్తున్నాయని భావించవచ్చు. రెండు తెలుగు రాష్ట్రాల్లో తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే ఈ విషయం బోధపడుతుంది. తెలంగాణలో రాజకీయ పరిస్థితిని పరిశీలిస్తే 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఘన విజయం సాధించి రెండోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే, అప్పటికే బిఆర్ఎస్‌పై సోషల్ మీడియా వేదికల్లో తీవ్రమైన వ్యతిరేక భావజాలం విస్తరించినప్పటికీ అప్పటికి తెలంగాణలో ప్రధాన ప్రత్యామ్నాయ పార్టీ ఏదీ స్ట్రాంగ్‌గా లేకపోవడంతో బిఆర్ఎస్‌కు అడ్డు లేకుండా పోయింది. పైపెచ్చు ప్రత్యర్థి పార్టీలు ఎన్నికలకు సిద్ధం కాకముందే ముందస్తుకు బిఆర్ఎస్ వెళ్లి ముందస్తుగా ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించి వ్యతిరేకతను క్షేత్ర స్థాయిలో చక్కదిద్దుకొని ఎన్నికల్లో విజయం సాధించింది. అయితే, ఆ తరువాత పరిస్థితులు బిఆర్ఎస్ ప్రభుత్వం పట్ల తీవ్రంగా మారాయి. అయినప్పటికీ కేసిఆర్ అందించిన ఉచిత సంక్షేమ పథకాలు, జిల్లా స్థాయి నుంచి తండా స్థాయి వరకు చేసిన అభివృద్ధికి ప్రజలు అనుకూలంగానే ఉన్నప్పటికీ యుట్యూబ్, ఫేస్‌బుక్, వాట్సాప్ లాంటి సోషల్ మీడియా మాధ్యమాల్లో బిఆర్ఎస్ వ్యతిరేక భావజాలం తీవ్రంగా వ్యాప్తి చెందుతూ వచ్చింది. అయినప్పటికీ ఫేస్‌బుక్, యుట్యూబ్ లాంటి సామాజిక మాధ్యమాల్లో బిఆర్ఎస్ వ్యతిరేక భావజాలం తీవ్రంగా వ్యాప్తి చెందింది. తీన్‌మార్ మల్లన్నతో పాటు పలువురు జర్నలిస్టులు యాంటీ బిఆర్ఎస్ భావజాలాన్ని యుట్యూబ్ ఛానెళ్ల ద్వారా భారీ స్థాయిలో విస్తరించారు. అలాగే, లక్షల సభ్యులు కలిగిన ఫేస్‌బుక్ పేజీలు కూడా యాంటీ బిఆర్ఎస్ కంటెంట్‌తో విస్తరించాయి. ఈ పరిస్థితులను అప్పటి టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి బాగా క్యాష్ చేసుకొని ప్రచార కార్యక్రమాల్లో సోషల్ మీడియా వార్తల తాలూకు ఉదంతాలను గట్టిగానే లేవనెత్తారు. దీంతో ప్రజల్లో బిఆర్ఎస్ పట్ల తీవ్ర వ్యతిరేకత మొదలైంది. అయితే, కేసిఆర్‌తో పాటు కేటిఆర్ కూడా సోషల్ మీడియా ప్రభావాన్ని తక్కువగా అంచనా వేస్తూ సోషల్ మీడియాలో తీవ్రంగా అవినీతి, భూకబ్జా ఆరోపణలు ఎదుర్కొన్న సిట్టింగ్ ఎమ్మెల్యేలకే మళ్లీ అసెంబ్లీ టికెట్స్ అందించి ముందుకు సాగారు. దీంతో ఎవరిపైనైతే సోషల్ మీడియా వేదికల్లో అవినీతి, భూకబ్జా ఆరోపణలు తీవ్రంగా వచ్చాయో దాదాపు వారందరూ ఓడిపోయారు. ఫలితంగా బిఆర్ఎస్ అధికార పీఠాన్ని కోల్పోవాల్సి వచ్చింది. దీనితో తెలంగాణలో సోషల్ మీడియా వేదికలు ప్రభుత్వ మార్పుకు నాంది పలికినట్టయింది. ఇక ఆంధ్రప్రదేశ్ రాజకీయ పరిస్థితులను పరిశీలిస్తే వైసిపి ప్రభుత్వంపై క్షేత్ర స్థాయిలో ప్రజల్లో అంతగా వ్యతిరేకత లేదనే చెప్పాలి. జగన్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పెన్షన్లు, అమ్మ ఒడి, పేదలకు ఉచిత ఇంటి స్థలం, ఆరోగ్యశ్రీ లాంటి పథకాలతో పాటు, కోవిడ్ సమయంలో



జగన్ పరిపాలన చాలా సమర్థవంతంగా నిర్వహించడం జరిగింది. జగన్ మాత్రం ప్రధాన మీడియా ఛానెళ్లను దిన పత్రికలతో పాటు సోషల్ మీడియాను సైతం పెద్దగా లెక్క చేయలేదనే చెప్పాలి. ప్రధాన మీడియా ఛానెళ్లు, దినపత్రికలను జగన్ విస్మరించినప్పటికీ సోషల్ మీడియాపై దృష్టి సారించి తగు జాగ్రత్తలు తీసుకొని ఉంటే 2024 ఎన్నికల ఫలితాలు మరీ ఇంత దారుణంగా ఉండేవి కావేమో. అసెంబ్లీలో చంద్రబాబు సతీమణిని అవమానించడం, చంద్రబాబు అరెస్ట్ ఉదంతాలు అపర చాణక్యుడైన చంద్రబాబు సోషల్ మీడియా వేదికల ద్వారా సానుభూతిని పొందడమే కాకుండా ఆ ఉదంతాలు జగన్ సర్కార్ పట్ల ఆగ్రహంగా మార్చుకోగలిగారని చెప్పవచ్చు. అలాగే, జగన్ సర్కార్‌లోని మంత్రుల భాష సోషల్ మీడియాలో చాలా ప్రభావం చూపింది. మంత్రులు, ఎమ్మెల్యేల రౌడీయిజం, భూకబ్జా ఆరోపణలు సైతం సోషల్ మీడియా వేదికల్లో అత్యధికంగా విస్తరించాయి. సోషల్ మీడియాలో యాంటీ జగన్ భావజాలం లక్షల సభ్యులున్న ఫేస్‌బుక్ పేజీలు, ట్విట్టర్, వాట్సాప్ వేదికల ద్వారా విచ్చలవిడిగా వ్యాప్తి చెందాయి. అయితే, ఇవేవీ పట్టించుకోకుండా ప్రజలకు ఉచిత పథకాలు అందించాం కాబట్టి తమకు ఓట్లు అనుకూలంగా వేస్తారనే నమ్మకంతో ఎన్నికల్లో ముందుకు సాగడంతో 2024 ఎన్నికల్లో జగన్ అట్టర్ ఫ్లాప్ అయ్యారని చెప్పవచ్చు. నిజానికి 2022 చివరి వరకూ జగన్ సర్కార్ పైన ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత లేదు. 2023 ప్రథమార్థం నుంచే పొలిటికల్ సోషల్ మీడియా క్యాంపెయిన్లు తమ పనిని మొదలుపెట్టి ఎన్నికల నాటికి జగన్ సర్కార్‌పై ప్రజాభిప్రాయాన్ని పూర్తిగా మార్చగలిగాయని చెప్పవచ్చు. రాజకీయాలపై సోషల్ మీడియా ప్రభావాన్ని పరిశీలిస్తే రెండు తెలుగు రాష్ట్రాల్లోని బిఆర్ఎస్, వైసిపి పార్టీలు అధికారం రాకముందు ఒకలా.. అధికారం వచ్చాక ఒకలా వ్యవహరించాయి. ఏపిలో చంద్రబాబు పాలనను పడగొట్టడానికి వైసిపి సోషల్ మీడియాను సమర్థవంతంగా వినియోగించుకొని "బైబై బాబు" అంటూ వీడియోలు ట్రెండ్ చేసి సోషల్ మీడియా వేదికగా భారీగా వ్యాప్తి చేసింది. చంద్రబాబు వ్యతిరేక కంటెంట్‌ను భారీగా వ్యాప్తి చెందించి 2019 ఎన్నికల్లో భారీ విజయం సాధించింది వైసిపి. అయితే, అధికారంలోకి వచ్చాక సోషల్ మీడియాపై శ్రద్ధ తగ్గించి అధికార కార్యకలాపాలకే పరిమితమైంది. దీనితో ప్రతిపక్ష టిడిపి సోషల్ మీడియాపై పట్టు సాధించి జగన్ వ్యతిరేక భావజాలాన్ని భారీగా వ్యాప్తి చెందించింది. ఫలితంగా తాజా ఎన్నికల్లో వైసిపిని చిత్తు చిత్తుగా ఓడించింది. అదేవిధంగా, తెలంగాణసాధన కాలం నుంచి, అధికార పగ్గాలు చేపట్టేదాక నాటి టిఆర్ఎస్‌కుసోషల్ మీడియా అండగా నిలిచింది. అయితే, అధికార పగ్గాలు చేపట్టాక అప్పటి టిఆర్ఎస్, ఇప్పటి బిఆర్ఎస్ సోషల్ మీడియాపై శ్రద్ధ వహించకుండా వ్యవహరిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు, వీడియోలుచేసినవారిని అరెస్టులు కూడా చేయించింది. కానీ, ప్రభుత్వంపై వ్యాప్తిచెందే వ్యతిరేక భావజాలానికి ధీటుగా ప్రభుత్వ అనుకూలాంశాలను సోషల్ మీడియాలో వ్యాప్తి చెందించటంలో విఫలమైంది. దీనితో బిఆర్ఎస్‌పై అభిప్రాయ మార్పు మొదలై అది కాంగ్రెస్‌కు అనుకూలంగామారి ఎన్నికల్లో ఓటమి చవిచూడాల్సి వచ్చింది. మొత్తం మీద రాజకీయాలపై సోషల్‌మీడియా తీవ్రప్రభావం చూపుతోందని చెప్పవచ్చు. క్షేత్రస్థాయిలో ప్రజాభిప్రాయాలను మొదట కృత్రిమంగా మార్చుతూ ఎన్నికలు సమీపించే నాటికి అది సహజ వ్యతిరేకతగా రూపుదాల్చేలా సోషల్ మీడియా చేయగలుగుతోందని రెండు తెలుగు రాష్ట్రాల్లో మారుతున్న ప్రభుత్వాల పరిస్థితులను బట్టి అంచనా వేయవచ్చు. నేటి తీరికలేని సమాజంలో అరచేతిలో వైకుంఠంలా సోషల్ మీడియా ప్రతి ఒక్కరి చేతిలోకి రావడంతో వాస్తవ పరిస్థితులను చూడలేనిస్థితిలో ప్రజలందరూ ఉన్నారు. ఫలితంగా సోషల్ మీడియాలో భారీగా ఎలాంటి భావజాలాన్ని వ్యాప్తి చేయగలిగితే ఆ దిశగానే ప్రజాభిప్రాయం మారుతోందని చెప్పవచ్చు. ఈ క్రమంలోనే తెలంగాణలో బిఆర్ఎస్ వ్యూహాత్మకంగా అడు గులు వేస్తోందని చెప్పవచ్చు. సోషల్ మీడియా ప్రభావాన్ని గుర్తించకుండా గతంలో కేసిఆర్ చేసిన తప్పునే ప్రస్తుతం ముఖ్యమంత్రి చేస్తున్నారని భావించవచ్చు. మరి ఈ పరిస్థితులు ముఖ్యమంత్రికి ఎలాంటి ఫలితాలను ఇస్తాయో వేచి చూడాలి. ●

MN 5 PAGE-GNT:MN 5 PAGE-GNT 01/01/01 9:58 AM Page 1



# డ్రెయిన్ల శాశ్వత పరిష్కారానికి చర్యలు

### -ఇరిగేషన్ అధికారుల సమీక్షలో సమావేశంలో పెమ్మసాని

**గుంటూరు క్రైమ్,సెప్టెంబర్ 28,ప్రభాతవార్త :** డ్రెయిన్ల నిర్వహణ సరిగాలేకపోవడంతో వరదలు ముంచెత్తి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది.దీనికి గత వైఎస్సార్ నల్లమడ వాగు,గుంటూరు నల్లా,గుంటూరు ఛానల్ విస్తరణ,ఆధునీకరణ చేపట్టకపోవడమే కారణం.ఈ మూడు డ్రైన్ల శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటాం.ఈ విస్తరణ ఆధునీకరణ ద్వారా ఐదు



నియోజకవర్గాల్లో 77గ్రామాల రైతులకు ప్రయోజనం చేకూరుతుంది.దీనిపై వెంటనే ప్రతిపాదనలు సిద్ధంచేయండి అని రూరల్ డెవలప్‌మెంట్,కమ్యూనికేషన్స్ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.కలెక్టరేట్ మీడియా కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు,నసీర్ అహ్మద్,గల్లా మాధవితో కలిసి ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.గుంటూరు చానల్ విస్తరణ కోసం అవసరమైన భూసేకరణ గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి రైతుల అభిప్రాయాలు తీసుకోవాలని పెమ్మసాని అధికారులకు సూచించారు.అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో పెమ్మసాని మాట్లాడుతూ గుంటూరు నల్లా ఆధునీకరణ విస్తరణకు రూ.85కోట్లు అవసరమని గుర్తించినట్లు చెప్పారు.కెనాల్ మరమ్మతులు నియంత్రిస్తే కాలుష్యాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారు.మంగళగిరిలో ఎక్సిట్ నిర్మాణాలకు స్థలం లేని క్రమంలో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సమస్య పరిష్కారానికి చేయాలని అధికారులకు ఆదేశించారు.నల్లమడ వాగు ఆధునీకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని వివరించారు.స్కిల్ కమ్యూనికేషన్స్ అధికారులతో సమీక్షలో భాగంగా పెమ్మసాని మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో యువతలో నైపుణ్యాభివృద్ధి పెంచి,ఉద్యోగాలు,ఉపాధిపై అవగాహన పెంచాలని అధికారులకు సూచించారు.గుంటూరులో వివిధ కంపెనీలతో చర్చించి నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించాలన్నారు.దీనిపై రెండునెలల్లో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# శివాలయంలో నవరాత్రులు గోడపత్రికల ఆవిష్కరణ

**పెదకాకాని,సెప్టెంబర్28,ప్రభాతవార్త:** పెదకాకానిశ్రీగంగాభ్రమరాంబ సమేతశ్రీమల్లేశ్వరస్వామి దేవస్థానం నందు శ్రీదేవీనవరాత్రులఉత్సవాలు అక్టోబర్3వతేదీ నుండి అక్టోబర్12వతేదీ వరకు శరన్నవరాత్రులఉత్సవాలు జరుగునని ఆలయ ఉపకమీషనర్ గోగినేని లీలాకుమార్ శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు.ముందుగా దేవీశరన్నవరాత్రులకు సంబంధించిన గోడపత్రిక, ఆహ్వానపత్రికను ఆలయంలోనివేదపండితుల మధ్య ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఆలయ



ఉపకమీషనర్ లీలాకుమార్ మాట్లాడుతూ శ్రీదేవీశరన్నవరాత్రులకు సంబంధించిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా ఏర్పాట్లు పూర్తి చేసినట్లుతెలిపారు.భక్తులకు శ్రీగంగా భ్రమరాంబ అమ్మవారు శరన్నవరాత్రుల్లో వివిధ అలంకరణలతో భక్తులకు దర్శనం ఇస్తారని తెలిపారు.ఆలయానికి వచ్చేభక్తులకు అన్నప్రసాదములు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కావున భక్తులందరూ ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిశ్రీస్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.ఈకార్యక్రమంలో అర్చకస్వాములు, వేదపారాయణులు,ఆలయసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంచి,చెడు స్పర్శల పట్ల అవగాహన అవసరం

**తాడేపల్లి,సెప్టెంబర్ 28,ప్రభాతవార్త :** ప్రస్తుత కాలంలో బాలికలు అప్రమత్తంగా ఉండడంతోపాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని కెఎల్ యూనివర్సిటీ సిఎస్ ఐటి విభాగాధిపతి డాక్టర్ కే.అమరేంద్ర విద్యార్థులకు సూచించారు.శనివారం యూనివర్సిటీ సీఎస్ ఐటీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మంగళగిరి మండలంలోని నూతక్కి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ మంచి,చెడు స్పర్శలు తెలుసుకుని ఉండాలని అవగాహన కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. ఎవరైనా బాలలపై శారీరక,మానసిక,లైంగిక హింస వేధింపులకు పాల్పడితే రక్షణ చట్టం 2012పోక్సో కేసులు వంటి పటిష్టమైన చట్టాలు అమల్లో ఉన్నాయని ,ప్రత్యేక కోర్టుల ద్వారా విచారించి కఠిన కారాగార శిక్షతోపాటు వేధింపులకు పాల్పడిన వారికి జరిమానా కూడా విధించే



అవకాశం ఉంటుందని అధ్యాపకులు డాక్టర్ ప్రవీణ నూతక్కి అవగాహన కల్పించారు.పెదపాలెం జెడ్పీహెచ్‌ఎస్‌లో పౌష్టికాహారం గురించి విద్యార్థులకు బిసిఏ వాలంటీర్లు అవగాహన కల్పించడం జరిగింది.సీఎస్ఈ ఎన్ఎస్ఎస్ విభాగం పెదవడ్లపూడి పాఠశాల్లో పర్యావరణ పరిశుభ్రత గురించి అవగాహన కలి ్పంచి పాఠశాల ఆవరణను శుభ్రం చేయడం జరిగింది.యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధి వర్మ,ప్రొఫెసర్ విసి డాక్టర్లు ఏవిఎస్ ప్రసాద్,డాక్టర్ ఎన్ వేంకట్రామ్,విద్యార్థి విభాగాధిపతి డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్,విద్యార్థి విభాగాధిపతి సలహాదారులు డాక్టర్ హబీబుల్లాఖాన్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్‌రెడ్డి,ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ డి.ఉషారాణి,డాక్టర్ సిహెచ్ నాగమణి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లను అభినందించారు.

# జాషువా కవిత్వం మానవతావాదానికి మేనిఫెస్టో

**గుంటూరు విద్య,సెప్టెంబర్ 28,ప్రభాతవార్త :** ఆధునిక తెలుగు పద్య కవిత్వాన్ని మరోమలుపు తిప్పిన మహాకవి గుర్రం జాషువా అని,ఆయన కవిత్వం మానవతావాదానికి మేనిఫెస్టో లాగా దర్శనమిస్తుందని స్వరా ్ణంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు మాదిగ అన్నారు.గుర్రం జాషువా జయంతి సందర్భంగా అమరావతి రోడ్డులోని పార్టీ సిటీ కార్యాలయంలో గుర్రం జాషువా జయంతి వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా జాషువా చిత్రపటా



నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఏసుబాబు మాదిగ తనప్రసంగాన్ని కొనసాగిస్తూ కవిత్వాన్ని కాకుండా ఆయన కులాన్ని చూచి ఆనాటి కవి పెద్దలు జాషువాను తిరస్కరించారని ఆవేదన వ్యక్తంచేశారు.జాషువా సహజ కవి అని,వాల్మీకి శోకావేశం నుంచి కవిత్వం తన్నుకు వచ్చినట్లే జాషువాకి దు:ఖావేశం నుంచి కవిత్వం పెల్లుబికిందన్నారు.సమకాలీన సమాజంలో జరుగుతున్న అన్యాయాలను తన కవిత్వంలో జాషువా ఎత్తి చూపించారన్నారు.అభాగ్యుని సందేశం ప్రధానంగా గబ్బిలం అనే కావ్యంగా జాషువా రచించారన్నారు.ఖండకావ్యాలు పద గద్ద కావ్యాలను వర్ణించిన తీరు హృదయాలను కలచి వేస్తుందన్నారు.గుర్రం జాషువా దళిత వర్గానికి ఒక ఆధునిక మార్గదర్శి అని అభివర్ణించారు.సమావేశంలో పార్టీ సిటీ అధ్యక్షులు సుబ్బయ ్య మాదిగ,ఉమ్మడి గుంటూరు జిల్లా ఇన్‌చార్జ్ మక్కెన ప్రభాకర్ మాదిగ,రమణ,ప్రసాద్,షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నారై లో విజయవంతంగా అంతర్యుద్ధ్ స్పోర్ట్స్ ఫెస్ట్

**మంగళగిరి,సెప్టెంబర్ 28,ప్రభాతవార్త :** ఎన్నారై మెడికల్ కాలేజీ ఆవరణలో అంతర్యుద్ధ్ స్పోర్ట్ ఫెస్ ్టవిజయవంతంగా ముగిసింది.ముగింపు కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటర్ మండవ విష్ణువర ్ధన్‌రావు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.పీజీ విద్యార ్థు గ్రూప్ ఓ వరాల్ చాంపియన్స్‌గా నిలవగా,ట్రోఫీని ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన జనరల్ సర్జపీ పిజి విద్యార్థి



డాక్టర్ పవన్‌కు అంకితం చేశారు.క్రీడలు మానసిక ఒత్తిడిని అధిగమించడానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.విన్నర ్స,రన్నర్స్‌ను అభినందించారు.కార్యక్రమంలో డీన్ డాక్టర్ లక్ష్మి,ప్రిన్సిపాల్ డాక్టర్ శివ ప్రభోధ్,డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కుమార్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ వెంకటేశ్వరరావు,పిడి గురూనాధం,కళాశాల విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గుంటూరు వార్త

# మేయర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అదనపు కమీషనర్

**గుంటూరు నగరపాలక సంస్థ ,సెప్టెంబర్ 28,ప్రభాతవార్త :** గుంటూరు నగరాభివృద్ధికి ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఎంతో అవసరమని నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ చల్లా ఓబులేష్ మరియు డిప్యూటీ కమీషనర్ డి.శ్రీనివాసరావులు తెలిపారు.నగరపాలక సంస్థ లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడ్ని సంపత్‌నగర్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్క అందజేశారు.ఈ సందర్భంగా మేయర్ కూడా వారిని



సాదరంగా ఆహ్వానించి,నగర ప్రజలు మెరుగైన సేవలు అందించడంలో అభివృద్ధి పనులు వేగవంతంలో పాలకవర్గ కూడా అధికారులకు సహాయ సహకారాలు అందిస్తుందన్నారు.

# స్కిల్ డెవలప్‌మెంట్ శాఖలపై సమీక్ష సమావేశం

**గుంటూరు కలెక్టరేట్,సెప్టెంబర్ 28,ప్రభాతవార్త :** నిరుద్యోగ యువత స్కిల్స్ స్క్రీనింగ్,స్కిల్ కేంద్రాలపై అవగాహన కల్పించేందుకు నియోజకవర్గ స్థాయిలో నోడల్ అధికారిని నియమించడం తోపాటు ,వీటిపై క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు.జిల్లాలో అత్యదిక వేతనాలు అందించే పరిశ్రమల యాజమాన్యలతో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి, వారి పరిశ్రమల్లో ఉద్యోగులకు అవసరమైన నైపుణ్యాలను తెలుసుకొని నిరుద్యోగ యువతకు వాటిపై శిక్షణ అందించేలా చర్యలు రూపొందించాలన్నారు.సమావేశానంతరం కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో జల వనరుల శాఖ,స్కిల్ డెవలప్ మెంట్ శాఖలపై సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు.



గుంటూరు చానల్,గుంటూరు నల్లా డ్రెయిన్,నల్లమడ ఆదునీకరణ,విస్తరణ పనులపై ఇరిగేషన అధికారులతో పూర్తిస్థాయిలో సమీక్షించడం జరిగిందన్నారు.గుంటూరు చానల్ ఆధునీకికరణ అప్‌గ్రేడేషన్,విస్తరణ వలనప్రస్తుతం 28గ్రామాలకు సాగునీరు అందుతుందని,విస్తరణవలన మరో 49గ్రామాలకు సాగునీరు అందించవచ్చని మొత్తం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో 77గ్రామాలకు సాగునీరు చేరుతుందన్నారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గం లోని రైతాంగం గుంటూరు చానల్ పొడిగింపుకై ఎప్పటి నుంచో అభ్యర్థిస్తున్నారని,రైతాంగాన్ని ఆదుకోవడానికి టిడిపి హాయంలో నాలుగు ప్రాజెక్టులు మంజూరయ్యాయన్నారు.గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గంలో వెయ్యినుండి 1200కోట్ల వరకు రైతులకు నష్టం వాటిల్లిందని నష ్టపోయిన వారికి నష్టపరిహారం అందిస్తునా ్నమని,.కానీ 800నుంచి 900కోట్లతోపూర్తయ్యే ఈ ప్రాజెక్టులపై గత ప్రభుత్వం నిర్లక్ష్యం చూపడం వల్ల రైతులు నష్టపోయారని,ఈ ప్రాంత రైతులను ఉన్న కపట ప్రేమ అర్థం అవుతుందన్నారు. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహ్మద్ నసీర్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్కిల్ డెవలప్‌మెంట్ లో ఎవరైతే చదువు కున్నటువంటి విద్యార్థులు కానీ,నిరుద్యోగ యువత కానీ,ఎటువంటి నైపుణ్యం లేక ఉద్యోగాల కోసం ఎదురు చూసే యువతకు అవకాశం కల్పించడంలో భాగంగా స్కిల్ హబ్‌లు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. సమావేశంలో జల వనరుల శాఖ ఎస్ఈ ఉమామహేశ్వరరావు, ఈఈలు ఎన్‌వికె ప్రసాద్, బి.మురళీకృష్ణ, వెంకటరత్నం,డిఆర్డీఏ పిడి హరిహరనాథ్,స్కిల్ డెవలప్‌మెంట్ పిఎపి సునీల్,సీడ ఆఫ్ మేనేజర్ శివప్రసాదరెడ్డి, జిల్లా ఉపాధి అధికారి రఘు,జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ప్రణయ్,మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఈడి జబీర్ భాష,పరిశ్రమ శాఖ జనరల్ మేనేజర్ జయలక్ష్మి,మహిళా ప్రాంగణం మేనేజర్ కృష్ణవేణి,కార్మిక శాఖ అసిస్టెంట్ కమీషనర్ సుభాని,ఆచార్య నాగార్జున వర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ సిద్దయ్య,నాబార్డు శరత్‌బాబు, ఎస్సీ కార్పొరేషన్ ఈడి ప్రేమ్‌కుమారి,బిసి కార్పొరేషన్ ఈడి దుర్గాబాయి పాల్గొన్నారు.

# నాలుగున్నర కేజీల గంజాయి పట్టివేత

**నరసరావుపేట, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** నరసరావుపేట టూటౌన్ పరిధిలోని చంద్రబాబునాయుడు కాలనీలో నాలుగున్నర కేజీల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకొని



ఉప్పుతోళ్ళ తిరుపతయ్య అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఒక స్కూటీని సీజ్ చేశారు. విద్యార్థులకు, ఆటోరిక్షాలు నడిపే డ్రైవర్లకు, యువతకు గంజాయి అమ్ముతున్నట్లు పోలీసులు గుర్తించారు. వివరాలను టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో డిఎస్పీ కె.నాగేశ్వరరావు సి.ఐ. ఎం.హైమారావు, ఎస్.ఐ.లు అశోక్‌బాబు, ఏఎస్ఐ సుబ్బారావు, కానిస్టేబుల్ తిరుమలరావులతో కలిసి వివరాలు తెలిపారు. చంద్రబాబునాయుడు కాలనీకి చెందిన మినీ ట్రాన్స్‌పోర్ట్ వాహనానికి డ్రైవర్‌గా పని చేశారన్నారు. గంజాయిని విశాఖపట్నం నుండి తీసుకువచ్చి నరసరావుపేటలో విక్రయిస్తే ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చనే భావనతో తిరుపతయ్య ఈ పని చేస్తున్నాడన్నారు. గతంలో నల్లపాడు పోలీస్ వారు పట్టుకొని జైలుకు పంపారన్నారు. తర్వాత ఈవెంట్‌లో డ్యాన్సర్‌గా పని చేసినప్పటికీ తిరిగి తన పాత వృత్తిని మానుకోకుండా ఈ నెల 27వతేదీన నాలుగు కేజీల గంజాయిని స్కూటీలో తరలిస్తుండగా సమాచారంతో పోలీసులు అరెస్ట్ చేయడం జరిగిందని డిఎస్పీ కె.నాగేశ్వరరావు తెలియజేశారు.

# నూతనంగా ఏర్పాటైన ఏపి అర్చక సేవా సంఘం కార్యవర్గం

### -అర్చక సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా నారాయణం వేణుగోపాల్ ఎన్నిక

**గుంటూరు,సెప్టెంబర్ 28,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ అర్చకసేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా నారాయణం వేణుగోపాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.శనివారం స్థానిక ఆంధ్రప్రదేశ్ అర్చక సేవా సంఘం రాష్ట్ర కార్యాలయంలో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంధ్యాల వెంకట రామలింగేశ్వర శాస్త్రి అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది.గత ఏడాది పూర్వ అధ్యక్షులు రొంపిచర్ల శేషాచార్యులు మరణించడంతో కార్యనిర్వాహక అధ్యక్షుడిగా వేణు గోపాల్ కొనసాగారు.ఈ సంద ర్భంగా నారాయణం వేణుగోపాల్ మాట్లా డుతూ సంఘ ఆశయాల సాధన కోసం అహర్నిశలు పాటుపడి అర్చకుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అర్చక సేవా సంఘం రాష్ట్ర నాయకులు బృందా వనం రాధా కృష్ణమూర్తి, ఆమంచి రవికుమార్,



గొట్టిపాళ్ళ కృష్ణమాచార్యులు,దీవి వెంకట శేషుబాబు,పరాశరం జగన్మోహన్,నందివెలుగు శేషగిరిరావు,పెద్దింటి ఫణి నాగేంద్ర కుమార్,చెగోలం శేషాచార్యులు,యనమదల ఆంజనేయులు,చిట్యాల మల్లికార్జున శర్మ,వడ్డమాను రమణాచార్య,బృందగానం గోపిచంద్,మేడూరి శ్రీనివాసమూర్తి,వివిధ జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

# తెదేపా కార్యాలయంలో గుర్రం జాషువా జయంతి వేడుకలు

**మంగళగిరి,సెప్టెంబర్ 28,ప్రభాతవార్త :** అక్షరమే ఆయుధంగా అంటరానితనం,కులవివక్షపై పోరాడిన గొప్ప యోధుడు గుర్రం జాషువా అని పద ్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య కొనియాడారు.టిడిపి కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో గుర్రం జాషువా 129వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహి ంచా రు.పలువురు నేతలు జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నందం అబద్దయ్య మాట్లాడుతూ కుల,మత,



ప్రాంతీయ తత్వాలకు,మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా కలాన్ని,గళాన్ని జాషువా ఎక్కుపెట్టారని చెప్పారు.గుర్రం జాషువా అందించిన కవితా స్ఫూర్తితో సమాజంలో అసమానతలు లేకుండా చూడాలి ్సన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు.కార్యక్రమంలో మంగళగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దామర్ల రాజు,రాష్ట్ర సివిల్ సప్లయి కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్ధసారధి,పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు,రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు,గుంటూరు పార్లమెంట్ ఎస్సీసెల్ అధ్యక్షులు వేమూరి మైనర్‌బాబు,వెలగపాటి విలియం,దిండ్ల సత్యానందం,వనమా సురేష్ తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాషువా కవిత్వం యువతకు మార్గదర్శకం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబర్ 28,ప్రభాతవార్త :** సామాజిక స్పృహ, చైతన్యం,సామాజిక రుగ్మతల నిర్మూలనకు మార్గం చూపే జాషువా కవిత్వం యువతకు ఎప్పటికీ మార్గదర ్శకమేనని వరి ్సటీ ఫూలే అధ్యాయన కేంద్ర డైరెక్టర్ ఆచార్య ఎం.త్రిమూర్తిరావు అన్నారు.ఏఎన్‌యు బాబూ జగ్జీవన్‌రామ్ అధ్యాయన కేంద్రం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన గుర్రం జాషువా జయంతి వేడుకలకు ఆచార్య త్రిమూర్తిరావు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాషువా రచనలను విద్యార్థులుతప్పకుండా అధ్యాయనం చేయాలన్నారు.అవరోధాలను అస్త్రాలుగా మార్చుకున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. యూనివరి ్సటీ గాంధీ అధ్యాయన కేంద్రం డైరెక్టర్ ఆచార్య సోమశేఖర్ మాట్లాడుతూ తాను అనుభవించిన పేదరికం,ఎదుర్కొన్న అవమానాలనే ఆయుధాలుగా జాషువా ఆయుధాలుగా మలచుకున్నారన్నారు .అంబేద్కర్ అధ్యాయన కేంద్రం డైరెక్టర్ ఆచార్య వై.అశోక్‌కుమార్ మాట్లాడుతూ జాషువా రచనల ద్వారా ఎప్పటికి మనల్ని మార్గదర్శకం చేస్తూనే ఉంటారన్నారు.ఎమ్మారి ్పఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో జాషువా కళాపీఠాలు ఏర్పాటుచేసి ఆయన సాహిత్యంపై క్షే త్రసా ్థయిలో అధ్యయనం జరిగేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలన్నారు.జాషువా కవిత్వం ఎప్పటికీ ఆదర్శనీయమేనన్నారు.ఉద్యోగ సంఘ నాయకులు ఎస్.వేంకటేశ్వరావు,టిఎన్‌టియుసి నాయకుడు కోటేశ్వరరావు,ఫూలే అధ్యాయన కేంద్రం ప్రోగ్రామర్ బి.కోటి,పరిశోధక సంఘ నాయకులు పి.అభిషేక్,వై.రవికిరణ్,టి.రాంబాబు,డాక్టర్ రాజశేఖర్,వై.రాజేష్, ఎన్.శాస్త్రి,సునీల్,ఎంఎస్ఎఫ్ అధ్యక్షుడు ప్రఫుల్,కార్యదర్శి ఆనంద్,సలహాదారుడు నరేంద్ర,ఉద్యోగులు, విద్యార్థులు,పరిశోధకులు జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# ఎన్నడూలేని విధంగా గుంటూరు తూర్పులో అభివృద్ధి: ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు క్రైమ్,సెప్టెంబర్ 28,ప్రభాతవార్త :** స్థానిక హజరత్ జున్నా షాహిద్ నగర్‌లో రూ,43లక్షల వ్యయంతో సిసి డ్రెయిన్స్,కొబ్బరికాయల సాంబయ్యకాలనీలో రూ.43.65లక్షల వ్యయంతో సిసి డ్రేయిన్‌ల నిర్మాణానికి ఎమ్మెల్యే నసీర్ కొబ్బరికాయకొట్టి శంకుస్థాపన చేశారు .కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా పరుగులు



తీసు ్తన్నాయని జున్ను షాహిద్ నగర్,కొబ్బరికాయల సాంబయ్యకాలనీలో రోడ్డు డ్రైన్ల నిర్మాణ పనులను జనవరికి పూర్తిచేస్తామన్నారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో గుంతలు పడున్న రోడ్లు డ్రైన్ల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.గెలిచిన మూడునెలల్లోనే కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పనులు ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయని ప్రజలు హర్షం వ్యక ్తంచేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సురే శ్రీనివాసరావు,రాతంశెట్టి జగన్,ఈర్ల గురవయ్య,గోగినేని హరి,బేరం వేంకటేశ్వరావు,పాటిబండ్ల శ్రీను,పుట్టగంటి వెంకటేశ్వరరావు,సూరంలక్ష్మీ,నల్లమేకల శ్రీను,మస్తాన్‌వలీ,తదితర అధికారులు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల రద్దుకు మనువాదల కుట్రపై అవగాహన సదస్సు

**గుంటూరు విద్య,సెప్టెంబర్ 28,ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణ జోలికోస్తే రాజకీయపార్టీల పతనం తప్పదని సామాజికవేత్త డాక్టర్ గోళ్ళమూడి రాజా సుందర బాబు హెచ్చరించారు.స్థానిక ఆంధ్రక్రైస్తవ లూథరన్ బిఈడి కళాశాల్లో రిజర్వేషన్ల వర్గీకరణ అనేది రిజర్వేషన్ల రద్దుకు మనువాదుల కుట్ర అనే అంశంపై మాల ఉద్యోగుల అవగాహన కార ్యక్రమం నిర ్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ గోళ్ళమూడి మాట్లాడుతూ ఇటీవల ఏడుగురు జడ్జీలతో కూడిన ధర్మాసనం ఒక జడ్జి మినహా ఇచ్చిన తీరు ్పను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు.కేంద్ర బీజేపి ప్రభుత్వం నరేంద్రమోడీ ఆధ్వర్యంలో ఎస్సీ రిజర్వేషన్లు ఎత్తి వేయడానికి కుట్ర పన్నుతోందని మండిపడ్డారు.ప్రస్తుత జనాభా ప్రాతిపదికన ఎస్సీ రిజర్వేషన్ల శాతాని ్న పెంచాలని డిమాండ్ చేశారు.ఆర్టికల్ 341 ప్రకారం సవరణ పార్లమెంట్‌కి ఉంది తప్ప వేరే ఎవరికి విభజించే హక్కులేదన్నారు.మందకృష ్ణమాదిగ బిజేపి ప్రభుత ్వంలోని నరేంద్ర మోడీకి తాకట్టుపెట్టారని ధ్వజమెత్తారు.ఎస్సీ వర్గీకరణ విషయంలో ఏకపక్ష నిర్ణయం తీసుకుంటే న్యాయ వ్యవస్థ ప్రజల్లో విశ్వాసం కోల్పోతుందని అభిప్రాయపడ్డారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనా విధానానికి తూట్లు పొడిస్తే ప్రజాక్షేత్రంలో న్యాయపోరాటం చేస్తామని తెలిపారు.ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని అలా చేయడం కుదరదని గతంలో సుప్రీంకోర్టు చెప్పిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.తమ రాజకీయ స్వప్రయోజనాల కోసం మాల మాదిగల మధ్య చిచ్చుపెట్టేందుకు ప్రయత ్నం చేస్తున్నారని దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఈ అవగాహన సదసు ్సకు ఉమ్మడి గుంటూరు జిల్లాలనుండి మాల ఉద్యోగులు హాజరయ్యారు.

# సమస్యలు అన్నీ సత్వరమే పరిష్కార మయ్యేవిధంగా చర్యలు : ఎంపీపీ

**యడ్లపాడు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** మండల అన్ని గ్రామాలలో వస్తున్న సమస్యలను అయా పంచాయితీ పరిధిలోని పంచాయితీ కార్యదర్శులు, సర్పంచులతో మాట్లాడి సత్వరమే పరిష్కారం అయ్యేవిధంగా చర్యలు చేపడటం జరుగుతుందని ఎంపీపీ పిడతల ఝాన్సీసాగర్ పేర్కొన్నారు. శనివారం



మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీపీ పిడతల ఝాన్సీసాగర్ అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో అమె పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు శాఖాపరమైన ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. ఎంపీటీసి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. వర్షాలు పడుతున్న నేపధ్యంలో రైతు సేవా కేంద్రాల్లో రైతులకు అవసరమైన విత్తనాలు డీఏపీ, యూరియా తదితర రసాయన ఎరువులు అందుబాటులో ఉంచాలని కోరారు. కుల, అదాయ, ధృవీకరణ పత్రాలు కూడా తిరస్కరణకు గురవుతున్నట్లు ప్రజల నుంచి ఫిర్యాదు వెల్లువె త్తుతున్నాయని తెలిపారు. సొలస సచివాలయంలో దీర్ఘకాలంగా డిజిటల్ అసిస్టెంట్ లేని కారణంగా పౌరసేవలు నిలిచిపోయాయని తెలిపారు. రెవెన్యూ కార్యాలయంలో వారి అదేశాలలో మీ సేవా నిర్వాహకులు దరఖాస్తులు తీసుకోవటం లేదన్నారు. రెవెన్యూ సేవలు నిలిపివేసి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావద్దని కోరారు. వాటికి ప్రాధాన్యతను ఇచ్చి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడివో వి హేమలత, తహాశీల్దార్ విజయశ్రీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పలు శాఖల అధికారులు, స్బంది పాల్గొన్నారు.


R.V.R. & J.C. COLLEGE OF ENGINEERING (Autonomous)
Chandramoulipuram, Chowdavaram, Guntur Dt-522019, Approved by AICTE, Permitted by Govt. of A.P.
Affiliated to ANU :: Non-minority institution :: Website: rvrjcce.ac.in; Ph:0863-2288201
Estd: 1985
MCA & MBA SPOT ADMISSIONS
Eligible candidates who wish to join in first year MCA and MBA are hereby informed to attend Spot Admissions at 10:30 a.m., on 01.10.2024 at the college premises with all original certificates and fee. Please visit our College websites rvrjcce.ac.in for details of vacant seats.
Dt: 28.09.2024 Sd/- PRINCIPAL

R.V.R. & J.C. COLLEGE OF ENGINEERING [Autonomous]
Chandramoulipuram, Chowdavaram, Guntur-522019, Approved by AICTE, Permitted by Govt. of AP
Affiliated to ANU :: Non-minority institution :: NAAC 'A+' Grade
B.Tech. Courses Accredited by NBA - CSE, INF, EEE, MEC & CHE from 2024-25 to 2026-27; CIV & ECE from 2022-23 to 2024-25; Website: rvrjcce.ac.in; Ph:0863-2288201
ADMISSION NOTIFICATION FOR FIRST YEAR MCA & MBA CATEGORY-B SEATS
Applications are invited from eligible candidates for admission into I-Year MCA & MBA under 30% 'B' Category seats (which includes 15% Management Quota + 15% NRI Quota) for the academic year 2024-25 for the following courses.

| Course | MCA | MBA |
|---|---|---|
| Sanctioned intake | 60 | 120 |
| Category 'B' Seats (30%) | 18 | 36 |

Applications can be directly obtained from the College Office from 30.09.2024 onwards. Filled in applications along with copies of relevant certificates and non-refundable Registration fees of Rs.1200/- for qualified candidates and Rs.1600/- for not qualified candidates in APICET-2024 in cash or by DD drawn on any nationalized bank in favour of the College, shall be submitted in the College Office in person between 10.00 am to 3.00 pm or by post, so as to reach on or before 04.10.2024. The eligibility and admission will be as per Government rules. Tuition Fee etc., shall be paid as per the Govt. Orders. Merit / selected list will be displayed on the College website and Notice Board. For more details, visit college website.
Chowdavaram, 28.09.2024 Sd/- SECRETARY & CORRESPONDENT

# ఉప్పలపాడులో మన ఇల్లు - మన గౌరవం

**నరసరావుపేట, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** మండలంలోని ఉప్పలపాడు గ్రామ పరిధిలో నూతనంగా నిర్మితమైన కాలనీలో శనివారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో నివాసితులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. మన ఇల్లు - మన గౌరవం అనే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. వివిధ దశల్లో ఉన్న ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. లబ్దిదారులు ఎవరూ ఎటువంటి ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. మార్చి నాటికి పూర్తిగా ఇళ్ళ నిర్మాణాలను చేసుకోవాలన్నారు. ఇళ్ళు ఉంటేనే గౌరవం అని తెలిపారు. ఇళ్ళు లేని నిరుపేదలకు ఇళ్ళు ఇవ్వడమే కూటమి ప్రభుత్వ



లక్ష్యమన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వ లక్ష్యానికి సహకారం అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. జనసేన ఇన్‌ఛార్జి సయ్యద్ జిలాని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అన్నారు. ప్రజలకు అన్ని విధాలా మేలు చేసే ప్రభుత్వ కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జశ్వంత్‌రావుతో పాటు టిడిపి నాయకులు షేక్.మీరావలి, గూడూరు శేఖర్, తహశీల్దార్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

## అక్టోబర్ 1న పింఛన్ల పంపిణీ పకడ్బందీగా అమలు చేయాలి : కలెక్టర్

**నరసరావుపేట, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** పెన్షన్ల పంపిణీని అక్టోబర్ 1న పకడ్బందీగా నిర్వహించాలని, ఎటువంటి లోపం తలెత్తకూడదని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అన్నారు. శనివారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీపై జిల్లా, మండల ప్రత్యేక అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉదయం 5 గంటలకు పెన్షన్ల పంపిణీ ప్రారంభం కావాలన్నారు. ఇందుకు సంబంధించి పెన్షన్ మొత్తాన్ని బ్యాంక్‌లో నగదును అందుబాటులో పెట్టుకొని డ్రా చేసుకోవాలన్నారు. సకాలంలో పెన్షన్ పంపిణీ జరగాలన్నారు. గ్రామ, మండలస్థాయిలో అధికారులు పెన్షన్ల పంపిణీని వేగంగా నిర్వహించి పల్నాడు జిల్లాను రాష్ట్రంలో నెంబర్ వన్ స్థానంలో ఉంచాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు 30వతేదీ రాత్రి ఆయా మండలాల్లో బస చేసి క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకొని జాప్యం లేకుండా చూడాలని కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఈ సందర్భంగా ఆదేశించారు.



## పారిశుద్ధ్యం పనుల్లో నిర్లక్ష్యం సహించను : ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు

**నరసరావుపేట, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** పారిశుద్ధ్య పనుల్లో ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించబోనని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు స్పష్టం చేశారు. పట్టణంలో పారిశుద్ధ్య పనులను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఉదయం వీధుల్లో పారిశుద్ధ్య నిర్వహణపై స్వయంగా పరిశీలన చేశారు. ప్రజలు, పారిశుద్ధ్య కార్మికులకు సహకరించాలన్నారు. తడి, పొడి చెత్తలను వేర్వేరుగా చెత్త సేకరణ కార్మికులకు అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు సూచించారు. మురుగునీటి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, సిల్ట్ నిల్వ లేకుండా చూడాలన్నారు. అలాగే మురుగునీరు ఎక్కడా ఆగకుండా వెళ్ళాలని తెలిపారు. అదే విధంగా వ్యర్థాలను రోడ్లపై నిర్లక్ష్యంగా పడవేయవద్దన్నారు. డస్ట్‌బిన్‌ల వద్ద ప్రతి రోజూ శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ వేయాలని, దోమలు, వాసన లేకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆదేశాలిచ్చారు.



## ఘనంగా మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు

**నరసరావుపేట టౌన్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌లో ఉన్న కాసును ఆయన అభిమానులు పెద్ద ఎత్తున కలిసి కేక్ కట్‌చేసి శుభాకాంక్షలను తెలియజేశారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు హైదరాబాద్‌కు వచ్చిన పార్టీ నాయకులకు, అభిమానులకు ఈ సందర్భంగా కాసు వెంకట కృష్ణారెడ్డి అభినందనలు తెలిపారు. అదే విధంగా పట్టణంలోని అంథుల పాఠశాలలో అన్నదాన కార్యక్రమాన్ని పార్టీ నాయకులు 157 కరిముల్లా ఆధ్వర్యంలో నిర్వహించారు.



## రాష్ట్ర ప్రతిష్ఠను, తిరుపతి పవిత్రతను వైకాపా మంటగల్పింది : నాగోతు శౌరయ్య

**నకరికల్లు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రతిష్ఠను, తిరుమల తిరుపతి పవిత్రతను వైకాపా మంటగల్పిందని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య అన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. దేవదేవుడు అయిన వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు ఎవరైనా, ఎప్పుడైనా రావచ్చున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు ప్రపంచంలోనూ తిరుమల తిరుపతి వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. కోట్ల సంఖ్యలో భక్తులు ఆయనను ప్రతి రోజూ స్మరించుకోవడంతో పాటు దర్శించుకోవడం జరుగుతుందన్నారు. తిరుపతి లడ్డూ ప్రసాదానికి కూడా ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. లడ్డూ ప్రసాదాన్ని ఎంతో పవిత్రంగా భావించి తీసుకోవడం జరుగుతుందన్నారు. అయితే సాంప్రదాయాలను తుంగలో తొక్కి లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేసి గత ప్రభుత్వం చేసిన అక్రమాలు హిందూ మతానికి తలపెట్టిన ద్రోహం ఎప్పటికీ ఎవరూ క్షమించరానిదన్నారు. అన్యమతస్తులు డిక్లరేషన్ ఇవ్వాలనేది టిటిడి నిబంధన అని, అది కూడా తెలియకుండా ముఖ్యమంత్రి స్థానంలో వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎలా ఉన్నారో అర్థం కావడం లేదన్నారు. సిఎం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో తిరుమలలో జరిగిన అవినీతిని ప్రక్షాళన చేయడంతో పాటు జరిగిన అపవిత్రతను తొలగించేందుకు ఆలయాన్ని శుద్ధి చేయడం జరిగిందన్నారు. హిందూ మత, ధర్మాన్ని కాపాడేందుకు సిఎం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం కట్టుబడి ఉందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య తెలియజేశారు.



## పరశురామ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆందోళన

**నకరికల్లు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** పరశురామ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాయకులు గూడూరు శేఖర్, అత్తులూరి సుబ్బు, అరిపిరాల ఫణీంద్రశర్మ, సుధీర్, కృష్ణకిరణ్‌కుమార్, కృష్ణప్రసాద్, భ్రమర్‌నాథ్, కృష్ణమోహన్, బాలు, గొట్టిపాటి జనార్ధన్‌బాబు, విశ్వేశ్వరరావులు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరమ పవిత్రమైన తిరుమల తిరుపతి లడ్డూ ప్రసాదం కల్తీకి కారకులైన బాధ్యులను గుర్తించి శిక్షించాలన్నారు. డిక్లరేషన్ ఇచ్చిన తర్వాతే మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తిరుపతికి రావాలన్నారు. డిక్లరేషన్ ఇవ్వకపోవడానికి గల కారణం ఏమిటో చెప్పాలన్నారు. దేశవ్యాప్తంగా దేవాలయాలన్నీ దార్మికశాఖకు అప్పగించాలన్నారు. దేవస్థాన పాలకమండలిలో హిందూ సాంప్రదాయాలను గౌరవించేవారికి మాత్రమే స్థానం కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

## పట్టణంలో గుర్రం జాషువా జయంతి

**రొంపిచర్ల, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :**

**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో...**

ఎన్‌బిటి ఎన్‌విసి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ కాకాని సుధాకర్ అధ్యక్షతన గుర్రం జాషువా జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో స్వర్ణ చిన్నరామిరెడ్డి, కవి కరిముల్లా, పండిట్ వెంకట్‌రెడ్డి, దీప, షేక్.బాజీ, సాగర్, సుశీల్, పి.వెంకటరెడ్డి, ఎం.కృష్ణయ్య మాట్లాడారు. పేదరికంలో జన్మించి సంఘంలో సమానత్వాన్ని సాధించేందుకు సాహిత్యం తోడుగా చేసుకొని పోరాడారన్నారు. దేశభక్తిని చాటుతూ తాంజావూరు, హంపి, తమిళనాడు, కొండపల్లి, రాజమహేంద్రవరం, కటకం, ఒరిస్సాలోని పుణ్యక్షేత్రాలు, ఢిల్లీ కైలాసం వంటి ప్రాంతాలను చారిత్రాత్మకంగా తెలియజేసిన గొప్ప కవి అని తెలిపారు.

**గోపిరెడ్డి యువసేన ఆధ్వర్యంలో...**

పట్టణంలో గుర్రం జాషువా జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. గోపిరెడ్డి యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి పంగులూరి విజయ్‌కుమార్ నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చల్లగుండ్ల సతీష్, అడపా మోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుజాతికి గుర్రం జాషువా గర్వకారణం అని తెలిపారు. ఆయన జీవితం ఆదర్శప్రాయమని, వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**ఎమ్మార్పీయస్ ఆధ్వర్యంలో...**

గుర్రం జాషువా 129వ జయంతి సందర్భంగా ఎమ్మార్పీయస్ కార్యాలయంలో నాయకులు ఉసురుపాటి బ్రహ్మయ్య, గూండాల నగేష్, గూండాల ఆనంద్, అంగలకుర్తి విజయ్, శ్యామ్‌సన్, యల్లారావు, సాగర్, రాజా, లలిత్, ప్రభుదాస్, కిషోర్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. సమాజంలోని అసమానతలను తన కవితాశక్తితో తొలగించేందుకు కృషి చేశారన్నారు. కవి కోకిలగా ఆయన ఘనతకెక్కారని తెలిపారు.

## అభయాంజనేయస్వామి దేవాలయంలో వైకాపా నాయకులు పూజలు

**నరసరావుపేట, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** పట్టణంలోని రెడ్డినగర్‌లో వేంచేసియున్న శ్రీ అభయాంజనేయస్వామి వారి దేవాలయంలో వైకాపా నాయకులు శనివారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. నాయకులు ఇ.ఎం.స్వామి, పడాల శివారెడ్డి, మూలే రవీంద్రారెడ్డి, తిరుపతిరెడ్డి, కామిరెడ్డి నాగిరెడ్డి, బత్తుల రవి, వెంకటప్పారెడ్డి, వెంకటనారాయణ, నాగేశ్వరరావు తదితరులు



పాల్గొని మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు పూజలు నిర్వహించామన్నారు. తిరుమల తిరుపతి వేంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదం పవిత్రతపై కూటమి ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాలను వారు ఖండించారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలతో తమ స్వార్థ రాజకీయాల కోసం ఆడుకోవడం దారుణంగా ఉందన్నారు. తిరుమల పవిత్రతను వేంకటేశ్వరస్వామి ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా ప్రభుత్వ వ్యవహారం ఉందన్నారు. భగవంతుని పట్ల భక్తి శ్రద్ధలను అందరిలోనూ పెంపొందించాల్సిన ప్రభుత్వ పెద్దలు కేవలం రాజకీయాల కోసం లడ్డూ ప్రసాదం కల్తీ అయ్యిందంటూ ప్రచారాలుచేయడం న్యాయం కాదన్నారు. వేంకటేశ్వరస్వామి మాజీ సిఎం వై.ఎస్.రాజశేఖరరెడ్డి కుటుంబసభ్యులు ఎన్నోసార్లు దర్శించుకొని పూజలు చేశారని, సిఎం హోదాలో పట్టువస్త్రాలు సమర్పించారన్నారు. అటువంటివారిని డిక్లరేషన్ ఇవ్వాలంటూ ఇప్పుడు కొత్తగా వివాదాలు, మతాల మధ్య ఘర్షణలు పెట్టే వ్యవహారం మానుకోవాలని వారు హితవు పలికారు. తొలుత టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు.

## గుండె ఆరోగ్యం కొరకు 5కె వాక్ : డాక్టర్ కారసాని

**నరసరావుపేట, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** గుండె ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు 5కె వాక్ కార్యక్రమంలో పాల్గొని సహకరించాలని మహాత్మాగాంధీ హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం పల్నాడు జిల్లా ప్రెస్‌క్లబ్ నాయకులు, జర్నలిస్టులు 5కె వాక్‌కు సంఘీభావం తెలుపుతూ జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత కొన్ని సంవత్సరాలుగా 5కె వాక్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు జర్నలిస్టులు తమవంతు సహకారాన్ని అందిస్తున్నారని తెలియజేశారు. 5కె వాక్‌లో ఎటువంటి రన్నింగ్ ఉండదన్నారు. సత్తెనపల్లి రోడ్డు స్టేడియం నుండి ప్రారంభమయ్యే వాక్ ప్రతి కిలో మీటరుకు ఆగడం జరుగుతుందన్నారు. ఆరోగ్య సమస్యలపై నిపుణులైన వైద్యులు అక్కడ మాట్లాడటం జరుగుతుందన్నారు. గుండె వ్యాధులతో పాటు షుగర్, బిపి, ఎటువంటి వ్యాధులు ఉన్నా ఆ సమస్యలకు పరిష్కారాన్ని రిజిస్ట్రర్ చేసుకున్న నెంబర్ల ద్వారా అడగవచ్చున్నారు. అదే విధంగా 5కె వాక్ గురించి మంచి క్యాప్షన్ ఇచ్చినవారికి తగిన నగదు బహుమతి అందజేస్తామని డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ నాయకులు టీవీ 9 ప్రసాద్, సాక్షి రమణారెడ్డి, వార్త జగన్‌మోహన్‌రెడ్డి, సాంబశివారెడ్డి, అప్పారావు, జిలానీ తదితరులు పాల్గొన్నారు.



## హెచ్.ఐ.వి, ఎయిడ్స్‌పై అవగాహన

**దుర్గి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** హెచ్.ఐ.వి, ఎయిడ్స్‌పై శనివారం అవగాహన ర్యాలీ జరిగింది. లీడ్స్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో మీకు తెలుసా కార్యక్రమం ద్వారా హెచ్.ఐ.వి, ఎయిడ్స్‌పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఎయిడ్స్ నిర్వహణ నియంత్రణ విభాగం సహకారంతో ఈ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా లీడ్స్ స్వచ్ఛంధ సంస్థ ప్రాజెక్టు అవుట్ రీచ్ వర్కర్ నాగరాజు మాట్లాడుతూహెచ్.ఐ.వి, ఎయిడ్స్ వ్యాప్తికి గల కారణాలు, వాటి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపకుండా సమాజంలో కలసి జీవించాలన్నారు. గ్రామాలలో హెచ్.ఐ.వి., ఎయిడ్స్, క్షయ, సుఖ వ్యాధుల పట్ల, వాటి చికిత్స తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఆశా మల్లిక, ఫీల్డ్ ఎడ్యుకేటర్ సునిత తదితరులు పాల్గొనా న్నరు.




## రైతులు ఈనెల 30 లోగా ఈకేవైసీ చేయించుకోవాలి : ఏడీఏ

**మాచర్ల, సెప్టెంబరు 28 ప్రభాతవార్తః** ఖరీఫ్ సీజన్‌లో పంట నమోదు చేసుకున్న రైతులు ఈనెల 30వ తేదీలోగా ఈకేవైసీ చేయించుకోవాలని ఏడీఏ జగదీశ్వరరెడ్డి సూచించారు. మీ గ్రామాల పరిధిలోని రైతు సేవా కేంద్రాల సిబ్బదిని సంప్రదించి ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. ఈకేవైసీ చేయించుకుంటేనే పంటల బీమాతోపాటు పంటల మద్దతు ధరకు విక్రయించుకునే సమయలో లబ్ధిపొందుతారని ఏడీఏ జగదీశ్వరరెడ్డి తెలిపారు.



## అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఏపీపీగా నాగమణి

**గురజాల, సెప్టెంబరు 28 ప్రభాతవార్తః** గురజాల అదపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏపీపీగా నేలపాటి నాగమణి నియమితులయ్యారు. శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె మంగళగిరి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు.



## జాషువా ప్రజాకవి.. తెలుగు ప్రజల కవి

**గుంటూరు కల్చరల్,సెప్టెంబర్ 28,ప్రభాతవార్త :** పుట్టుకతో దళితుడై,కృషితో కవిశేఖరుడై నవయుగ కవిచక్రవర్తి, తన కవితా యాత్ర విజయకేతనాన్ని తెలుగు సాహితీగగనంలో ఉవ్వెత్తున ఎగరేసిన విశ్వ మానవుడు గుర్రం జాషువా అని అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు.అవగాహన సంస్థ కార్యాలయంలో నవయుగ కవిచక్రవర్తి జాషువా జయంతి కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో సాహితీవేత్త ముప్పాళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ జాషువా ప్రజాకవి,తెలుగు ప్రజల కవి అని ఆయనే కవితాకంఠం విలక్షణమైందని, జాషువా పధ్యాలు పండితులే కాక పామరులు కూడా అలవోకగా పాడగలగటం ఆయన గొప ్పదనమన్నారు.తెలుగు పండితులు రాజన్న మాస్టారు, మాట్లాడుతూ జాషువా ఖండకావ్యాలు ఫిరదౌశీ,గబ్బిలం,ముంతాజ మహాల్,స్మశానవాటిక వంటి ఖండకావ్యాలు సంస్కరణ భరితంగా సాగి విశేషప్రజాధరణ పొందాయన్నారు.సభలో విద్యావేత్త చంద్రయ్య,రచయిత్రి పింగళి భాగ్యలక్ష్మి,డాక్టర్ సురేష్‌కుమార్,బిళ్ళా అశోక్ జాషువాకి నివాళులర్పించారు.



## ధైర్యం లేక తిరుమల పర్యటన రద్దు చేసుకున్న జగన్: ఎమ్మెల్యే జీ.వీ

**వినుకొండ,సెప్టెంబర్28,ప్రభాతవార్త:** పవిత్రమైన తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ చేశారు కాబట్టే ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి ముందు నిలబడే ధైర్యం లేక మాజీ సీఎం జగన్ తిరుమల పర్యటన రద్దు చేసుకున్నారని ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు విమర్శించారు. స్థానిక



నర్సరావుపేట రోడ్డులోని శనీశ్వర ఆలయంలో ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఆయన సతీమణి లీలావతి దంపతులు ప్రత్యేక పూజలు, హోమం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీ.వీ మాట్లాడుతూ తిరుమల లడ్డూ కల్తీ చేయడమే కాకుండా జగన్ కులాలు, మతాలు మధ్య విద్వేసాలు రెచ్చగొడుతున్నారని ధ్వజమెత్తారు. డిక్లరేషన్ ఇచ్చి వెళ్ళమంటే జగన్‌రెడ్డి తిరస్కరించడం సబబు కాదన్నారు. తప్పు మీద తప్పు చేస్తున్న జగన్‌ను దేవుడే శిక్షిస్తాడన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన, జనసేన నాయకులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## లయోలా స్కూల్ నందు రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలు

**వినుకొండ, సెప్టెంబర్28,ప్రభాతవార్త:** స్థానిక లయోలా స్కూల్ నందు 68వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఆంధ్ర 17 బాలబాలికల ఫుట్బాల్ టోర్నమెంట్ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై క్రీడా జ్యోతి వెలిగించి పోటీలు ఆరంభించారు. ఎమ్మెల్యే జీ.వీ మాట్లాడుతూ గెలుపోటములతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు క్రీడాస్ఫూర్తితో మెలగాలన్నారు. కార్యక్రమంలో తెదేపానాయకులు, జనసేన నాయకులు, మున్సిపల్ కమీషనర్ సుభాష్‌చంద్రబోస్, ఎంఈవో జఫ్రుల్లా, స్కూల్ గేమ్ సెక్రటరీ ఎన్. సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు అందుబాటులో ఎరువులు

**నూజెండ్ల, సెప్టెంబర్28,ప్రభాతవార్త:** మండలంలో సాగుకు అవసరమైన యూరియా, డిఎపి, కాంప్లెక్స్ ఎరువులు సొసైటీలు, జిడిసిఎంఎస్, కేంద్రాలు, రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి సుగుణాబేగం తెలిపారు. శనివారం మండలంలోని ఐనవోలు సొసైటీ కేంద్రంలో ఎరువులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులు ఎరువుల కోసం ఆందోళన చెందాల్సి అవసరం లేదన్నారు. డీలర్లు ఎమ్మార్పీ ధరలకు ఎరువులను విక్రయించాలని లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.



## స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం

**నూజెండ్ల, సెప్టెంబర్28,ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నూజెండ్ల గ్రామంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం శనివారం నిర్వహించారు. గ్రామసభ ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర 2047 వ్యర్థ పదార్థల నిర్వహణ, మరుగుదొడ్ల నిర్మాణం, వాటర్ మేనేజ్‌మెంట్ తదితర అభివృద్ధి కార్యక్రమాలు గురించి




ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ వీర్ల వెంకటస్వామి, పంచాయతీ కార్యదర్శి మాల్యాద్రి, మండల రిసోర్స్ కో ఆర్డినేటర్ సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## పి.వి సురేష్‌బాబుకు డాక్టరేట్ ప్రధానం

**వినుకొండ, సెప్టెంబర్28, ప్రభాతవార్త:** మానవసేవా సమితి స్వచ్ఛంద సేవా సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్, బెస్ట్ సోషల్ యాక్టివ్ వర్కర్ అవార్డు గ్రహీత పి.వి సురేష్‌బాబుకు వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమీషన్ వారి ఆధ్వర్యంలో డాక్టరేట్ అవార్డు ప్రధానం చేశారు. ఢిల్లీ అశోక్‌హోటల్ నందు మాజీ కేంద్రమంత్రి షహనాజ్ హుస్సేన్ చేతుల మీదుగా ఈ డాక్టరేట్ అందజేయడం జరిగింది. కార్యక్రమంలో డబ్ల్యూఆర్‌పిసి ఛైర్మన్ తపన్ కుమార్ రౌత్రే, గోవా మాజీ సీఎం ఫ్రాన్సిస్ కో సర్ధినోహ, నటి శిల్పాశెట్టి తదితరులు పాల్గొన్నారు.



## పింఛన్ల పంపిణీలో వినుకొండను ప్రధమ స్థానంలో నిలపాలి : మున్సిపల్ కమీషనర్

**వినుకొండ, సెప్టెంబర్28,ప్రభాతవార్త:** అక్టోబర్ 1వ తేది సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమం నూరుశాతం పూర్తి చేయాలని మున్సిపల్ కమీషనర్ ఎం. సుభాష్‌చంద్రబోస్ అన్నారు. శనివారం మున్సి పల్ కౌన్సిల్ హాలు నందు అధికారులతో సమావేశం నిర్వహించారు. పింఛన్ల లబ్ధిదారులకు 1 తేదినే అందజేయాలని అందుకు అధికారులు కృషి చేయాలని చెప్పారు. ఒక రోజు ముందే లబ్ధిదారులకు సమాచా రం అందించి పంపిణీ చేయడంలో వినుకొండను ప్రధమ స్థానంలో నిలపాలని పేర్కొన్నారు. సమావేశంలో మేనేజర్ వెంకటరావు, డిఈఈ వెంకయ్య, నోడల్ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నూజెండ్లలో పౌష్టికాహార మాసోత్సవాలు

**నూజెండ్ల, సెప్టెంబర్28,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నూజెండ్ల గ్రామంలో పౌష్టికాహార మాసోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. సిడిపివో ఎం. అనురాధ ఆదేశాల మేరకు సెక్టార్ సూపర్‌వైజర్ ఇన్యాసమ్మ పర్యవేక్షణలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు, మహిళలు, పిల్లలు తగిన రీతిలో పౌష్టికాహారం తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఆకుకూరలు, కూరగాయలు, చిరుధాన్యాలు, తాజా పండ్లు తీసుకో వాలని తద్వారా అనారోగ్య బలహీనతలు తగ్గి ఆరోగ్యం స్థిరంగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యకర్తలు వాణి, పద్మావతి, లక్ష్మీరాజ్యం, అంజలి, అనురాధ, నాగవల్లి తదితరులు పాల్గొన్నారు.



## కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో పోషకాహారంపై అవగాహన

**నరసరావుపేట, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆధ్వర్యంలో శనివారం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో పోషకాహారంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కిశోర బాలికలు, ఎంఎస్‌కెలు, ఇతర లబ్దిదారులకు పోషణకు సంబంధించిన వివిధ అంశాలను తెలియజేశారు. జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమశాఖ పీడి కె.ఉమారాణి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ బి.రవి, డిఆర్‌డిపి ప్రాజెక్ట్ డైరెక్టర్ బాలునాయక్, జిసిడిఓ డి.రేవతి, ఆర్డీవో సరోజిని, పలువురు సిడిపిఓలు, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు కార్యక్రమానికి హాజరయ్యారు. గర్భిణీ స్త్రీలకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన, ప్రాథమిక విద్యలో భాగంగా అక్షరాభ్యాసాలు, వెల్‌బేబీషో కార్యక్రమాలు జరిగాయి.

MN 7 PAGE-GNTv:MN 7 PAGE-GNTv 01/01/01 8:16 AM Page 1



## సాహిత్యమే ఆయుధంగా సాంఘిక దురాచారాలపై పోరాడిన వ్యక్తి గుర్రం జాషువా : ఎమ్మెల్యే జీవీ

**వినుకొండ,సెప్టెంబర్28,ప్రభాతవార్త:** తన పదునైన కవిత్వం ద్వారా సమాజంలోని సాంఘిక దురాచారాలను ప్రశ్నించి ఆలోచింపజేసిన అభ్యుదయ కవి గుర్రం జాషువా అని శాసనసభ్యులు జీ.వీ ఆంజనేయులు అన్నారు. శనివారం మహాకవి గుర్రం జాషువా జయంతి పురస్కరించుకొని స్థానిక నర్సరావుపేట రోడ్డులోని జాషువా విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ



సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ సాహిత్యాన్నే ఆయుధంగా ఎంచుకొని దోపిడి, వర్గ, వర్ణ, కుల వివక్షలపై పోరాడిన అభ్యుదయవాది గుర్రం జాషువా అని తన రచనల ద్వారా తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయులుగా నిలిచిపోయారని కొనియాడారు. కార ్యక్రమంలో తెదేపా నాయకులు, జాషువా సమాఖ్య కమిటీ సభ్యులు జాన్ సుందర్‌రావు, రెడ్డిబోయిన ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గృహ లబ్దిదారులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి

**చెరుకుపల్లి, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** ప్రభుత్వం మంజూరు చేసిన గృహ నిర్మాణాలను లబ్దిదారులు వేగవంతంగా పూర్తి చేసుకోవాలని తహశీల్థార్ సిహెచ్ పద్మావతి అన్నారు. శనివారం చెరుకుపల్లి గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద నిర్వహించిన గ్రామసభలో ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెరుకుపల్లిలో లబ్దిదారులకు 50 గృహాలు మంజూరయ్యాయని ఇప్పటికే కొన్ని నిర్మాణంలో ఉన్నాయని మిగిలినవాటిని త్వరితగతిన లబ్దిదారులు పూర్తి చేసుకోవాలని ఆమె సూచించారు. జనవరిలోపు నిర్మాణాలను పూర్తిచేసుకున్న లబ్దిదారులకుత్వరితగతిన బిల్లులు చెల్లించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని తెలిపారు.



ప్రభుత్వం లబ్దిదారులకు ఇచ్చే రూ.1.80లక్షలు ఉచితంగా పొందవచ్చని వాటిని తిరిగి చెల్లించాల్సిన అవసరంలేదని అటుపైన ఆర్థిక సహాయం కావాలనుకున్న లబ్దిదారులకు గ్రామసమైక్య సంఘాలద్వారా ఆర్థిక సహాయం అందించబడుతుందని వాటిని వాయిదాల పద్దతిలో చెల్లించుకోవచ్చని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి జి మురళికృష్ణ, సిసి బాటసారి, టిఎ, విఆర్ఓ నాగరాజు , తదితరులు పాల్గొన్నారు.

## చెరుకుపల్లిలో పందుల సంచారంతో అవస్థలుపడుతున్న ప్రజలు

**చెరుకుపల్లి, సెప్టెంబరు 28, ప్రభాతవార్త ః** మండల కేంద్రమైన చెరుకుపల్లి గ్రామంలో పందుల సంచారంతో నిత్యం గ్రామంలో అపరిశుభ్రత ఏర్పడి గ్రామస్థులు అవస్థలు పడుతున్నారు. పందుల సంచారాన్ని అరికట్టాలని గ్రామస్థులు పలుమార్లు పంచాయితీలో ఫిర్యాదు చేసినప్పటికీ తగిన కఠిన చర్యలు తీసుకోకపోవటం పట్ల అధికారుల తీరుపై గ్రామస్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా నివాస ప్రాంతాల మద్య సంచారం ఎక్కువై మురుగు కాలవలను చిన్నాభిన్నం చేస్తూ మురుగునీటి పారుదలకు తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయి. పందుల పెంపకందారులకు అధికారులు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నారని గ్రామంలోని ప్రజలు అధికారులు సైతం అసహనం వ్యక్తం



చేస్తున్నారు. పందుల సంచారం అధికంగా ఉండటంతో దుర్వాసన వెదజల్లుతూ గ్రామంలో దోమల ఉధృతికి కారణమవుతున్నాయి. పందులకుతోడు గాడిదల సంచారం కూడా గ్రామంలోని నివాస ప్రాంతాల మద్యఅధికంగా ఉండటంతో బాటసారులు ఎవరైనా వాహనాలకు తగిలించిన సరుకులకవర్లను చించివేస్తున్నాయి. పలువురు బాధితులు వాపోతున్నారు. ఇప్పటికైనా పంచాయితీ అధికారులు పందుల సంచారంపై కఠినచర్యలు చేపట్ ్ట అరికట్టాలని పెంపకందారులపై చట్టపర చర్యలు తీసుకోవాలని గ్రామంలో పారిశుద్యాన్ని పరిరక్షించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## గోవాడ గ్రామంలో పల్లె నిద్ర


**అమృతలూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని, సైబర్ నేరాల గురించి అవగాహన పెంచుకొని నేరగాళ్ల బారినపడకుండా అప్రమత్తంగా ఉండాలని అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ తెలిపారు. జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్ పరిధిలోని గోవాడ గ్రామంలో అడిషనల్ ఎస్ ్ప విఠలేశ్వర్, ఎస్ఐ అమరవర్ధన్, పోలీస్ సిబ్బంది శుక్రవారం రాత్రి పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్ మాట్లాడుతూ గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ బాలకోటేశ్వరస్వామి ఆలయం



ఉన్నందున స్వామిని దర్శించుకొనేందుకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు వస్తుంటారని, కొంతమంది నేరాలకు పాల్పడే వారు కూడా ఉండవచ్చని ప్రజలు వీలైనంతవరకు తాము ఉండే నివాసాలు, వ్యాపార సముదాయాలు, కూడళ్ల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, నేరాలను కట్టడి చేయడానికి ఇవి ఎంతో ఉపయోగపడతామని తెలిపారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు సంచరిస్తున్నా, నివాసం ఉంటున్న అసాంఘిక కార్యకలాపాలు చోటుచేసుకొనే అవకాశం ఉంటే వెంటనే స్థానిక పోలీస్‌లకు లేదా 112,100 నంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలని తెలిపారు.

## మహాకవి గుర్రం జాషువాకు వైకాపా నాయకులు ఘన నివాళి

**అమృతలూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** సామాజిక రుగ్మతలను రూపుమాపుటకు తన జీవిన్నే ధారపోసిన మహాకవి, నవయుగ కవి చక్రవర్తి, కవికోకిల, కళాప్రపూర్ణ, కవితా విశారద, కవి దిగ్గజం, పద్మ భూషణ్ కీ.శే. గుర్రం జాషువా అని వైసిపి బిసి నాయకులు మోదుకూరి హరిబాబు కొనియాడారు. గుర్రం జాషువా 129వ జయంతి సందర్భంగా మండలంలోని మోపర్రు గ్రామానికి చెందిన బిసి నాయకులు హరిబాబు



తాడేపల్లి వైసిపి పార్టీ కార్యాలయం దగ్గరలో ఉన్న జాఘువా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కనకారావు, బత్తుల దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి: వైద్యాధికారి ఉదయభాను

**మాచర్ల, సెప్టెంబరు 28 ప్రభాతవార్త:** రేబిస్ వ్యాధి పట్ల ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని స్థానిక ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ఎ.ఉదయభాను అన్నారు. ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా శనివారం మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో జరిగిన అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా



ఉదయభాను మాట్లాడుతూ రేబిస్ వ్యాధి కుక్కలతోపాటు పిల్లలు, కోతులు, ఎలకల ద్వారా కూడా ఈ వ్యాధి సోకుతుందన్నారు. ఇవి కరిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. రేబిస్ వ్యాధి లక్షణాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ డా॥ కె.పి.చారి, వైద్యులు కె.జయప్రకాష్, మరియసాగర్‌రాణి, దినేశ్వరరావు, ఎం.రేవతి, మురళి, వివేక్‌రెడ్డి, సురేష్, వంశీ, హెడ్‌నర్సు సుందరి, స్టాఫ్‌నర్సులు అన్నమేరి, కామేశ్వరి, శివరంజని, సౌజన్య, శకుంతల, శ్రీలత, రజిత, లక్ష్మి, సిబ్బంది వెంకటేశ్వర్లు, భార్గవ్, సురేష్, మార్క్ తదితరులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

**బాపట్ల,సెప్టెంబర్28,ప్రభాతవార్త:** గృహ నిర్మాణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు.శనివారం మన ఇళ్ల మన గౌరవం కార్యక్రమంలో భాగంగా బాపట్ల పట్టణం మూలపాలెం లేఅవుట్‌లో గృహ నిర్మాణ లబ్దిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో ప్రస్తుతం 3,436 ఇళ్లు రూఫ్ లెంటిల్ స్థాయిలో ఉన్నాయని డిసెంబర్ 2024 చివరి నాటికి లబ్దిదారులు పూర్తి చేయాలన్నారు.అలాగే వివిధ దశలలో ఉనన్న 18,526 ఇళ్లను మార్చి 2025 నాటికి పూర్తి చేయాలన్నారు.తదుపరి కేంద్రం నుంచి వచ్చే నిధులు ఆగిపోతాయన్నారు.మార్చి 2025 తరువాత యూనిట్ ధర పెంచటం కానీ,బిల్లులు చెల్లించటం వంటివి కేంద్రం నుంచి నిలిచిపోతాయన్నారు.నిర్మాణములో ఉన్న ప్రతి ఇంటికి లబ్దిదారుల అవసరము మేరకు స్వయం సహాయక సంఘాల ద్వారా అదనపు రుణం మంజూరు చేసి ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవడానికి



సహకారము అందిస్తామన్నారు.లబ్దిదారులకు మంజూరైన ప్రతి ఇంటిని మార్చి 2025లోపుగా పూర్తి చేసుకోవాలని కోరారు.ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారిని అలానే ప్రతి లేఅవుట్‌నకు ఒక లేఅవుట్ ప్రత్యేక అధికారిని ప్రతి సచివాలయమునకు ఒక సచివాలయ ప్రత్యేక అధికారిని ఏర్పాటుచేశామన్నారు.నియమితులైన ప్రత్యేక అధికారులు గృహ నిర్మాణములపై పర్యవేక్షిస్తారన్నారు.గృహ నిర్మాణాలకు కావలసిన సిమెంట్,ఇసుక,ఇనుము మొదలగు వాటిని లబ్దిదారులకు అందుబాటులో ఉంచామన్నారు.బిల్లులు చెల్లించుటలో ఎలాంటి అలసత్వము లేకుండా అధికారులుచర్యలు తీసుకోవాల న్నారు.సకాలములో బిల్లులు చెల్లింపులు జరుగుతాయన్నారు. మూలపాలెం లే అవుట్‌లో ఒక వెయ్యి 52గహాలను మంజూరు చేయగా ప్రస్తుతం 297 గృహాలను నిర్మించారన్నారు.మిగిలినవన్నీ పునాది,లెంటల్,రూఫ్ స్థాయిలో నిలిచాయన్నారు.వాటిని త్వరగా పూర్తి చేసుకోవాలని వారిలో స్ఫూర్తినింపారు.ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ జిల్లా ప్రధాన అధికారి ప్రసాద్,బాపట్ల ఆర్‌డివో పి గ్లోరియా,మున్సిపల్ కమీషనర్ నిర్మల్ కుమార్ ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మన ఇల్లు మన గౌరవం పై అవగాహన

**కర్లపాలెం,సెప్టెంబర్28,ప్రభాతవార్త:** కర్లపాలెం మండల పరిదిలో మన ఇల్లు మన గౌరవం కా ర ్య క్ర మ ం పై లబ్దిదారులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నట్లు ఎంపిడివో శ్రీనివాస రావు తెలిపారు.శనివారం మండల పరిధిలోని దమ్మన్న వారిపాలెం సచివాలయమును ఆకస్మిక తనిఖీ చేసి సచివాలయ సిబ్బందికి లబ్ది దారులకు అవగాహన



కల్పించారు. తనిఖీలో భాగంగా గ్రామములో పారిశుధ్యం, స్వర్ణాంధ్ర 2024 కార్యక్రమం మరియు మన ఇల్లు మన గౌరవం కార్యక్రమము గురించి లబ్దిదారుల ఇంటికి వెళ్ళి అవగాహన కల్పించినారు.ఈ కార్యక్రమములో పంచాయితీ కార్యదర్శి మామిడాల గాయత్రి మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ ఎఈను కలిసిన టిడిపి నాయకులు

**కర్లపాలెం,సెప్టెంబర్28, ప్రభాతవార్త:** కర్లపాలెం విద్యుత్ శాఖ ఏఈ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన షేక్ భాషాని శనివారం కర్లపాలెం టిడిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో నెలకొన్న విద్యుత్ సమస్యలపై ఏఈకి వివరించారు.నూతన



స్తంబాల ఏర్పాటు సమస్యలను ప్రధానంగా ఆయనకు తెలియజేశారు.పురాతన కాలం నుంచి ఉన్న పాత వైర్లను తొలగించి వాటి స్థానంలో వైదర్ల ఎత్తును పెంచి కొత్త లైన్లు వేయాలని వారు కోరారు.ఏఈని కలిసిన వారిలో తెదేపా నాయకులు,కర్లపాలెం పంచాయితీ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాషా,గ్రామ పార్టీ అధ్యక్షులు,మాజీ ఎంపిటిసి షేక్ బాజీ, పఠాన్ కరిముల్లా,షేక్ జిలాని,షేక్ రియాజ్,షేక్ గౌస్‌లు ఉన్నారు.

## గాదె యువసేన ఆధ్వర్యంలో శ్రీ బండ్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

**పిట్టలవానిపాలెం,సెప్టెంబర్28,ప్రభాతవార్త:** పి ట్టలవానిపాలెం మండల కేంద్రంలోని శ్రీ బండ్లమ్మ



తల్లి దేవాలయంలో గాదె యువసేన నాయకులు దేగల రవిరెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు గాదె మధుసూదన్ రెడ్డి ఆదేశాలతో తిరుమల పవిత్రతను శ్రీవారి లడ్డు ప్రసాదం విశిష్టతను చంద్రబాబు మంటగలిపారని చంద్రబాబు చేసిన పాపాల ప్రక్షాళన కోసం దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గోవతోటి విజయ్,దేగల రవిరెడ్డి,దోమ తిరుమలరెడ్డి,అలవల అశోక్ రెడ్డి ,కుంచల కిరణ్ కుమార్ రెడ్డి,గాదె యువసేన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : తహశీల్దార్ ఇసుకపల్లి ప్రశాంతి

**పొన్నూరు, సెప్టెంబరు 28,ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని తహశీల్దార్ ఇసుకపల్లి ప్రశాంతి అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో



వాసవిక్లబ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రస్తుతం వాతావరణం కాలుష్యంగా మారిందని, వాతావరణ సమతుల్యత పాటించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలన్నారు. చెట్లను కొట్టేటప్పుడు కొత్త మొక్కలను నాటి వాటి బాధ్యతను కూడా సంబంధిత వ్యక్తులు తీసుకోవాలన్నారు. మొక్కల పెంపకానికి వాసవిక్లబ్ చేస్తున్న సేవలు మరువలేనివ్నారు. వాసవిక్లబ్ అధ్యక్షుడు ఆకి కిషోర్ మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో కోటి మొక్కలను నాటాలనే లక్ష్యంతో వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ ముందుకు సాగుతుందన్నారు. ప్రజల్లో చైతన్యం తెచ్చి సమాజాన్ని చైతన్యపరచడమే లక్ష్యంగా వాసవిక్లబ్ పనిచేస్తోందన్నారు. ఇప్పటికే వాసవిక్లబ్ తన సేవలను వి స్తృ త ప రి చిం ద న్నా రు. సేవే పరమావధిగా వాసవిక్లబ్ పనిచేస్తుందన్నారు. పేదలకు, విద్యార్థులకు అనేక సేవా కార్యక్రమాల ద్వారా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. అనంతరం వివిధ రకాల మొక్కలకు సంబంధించిన విత్తనాలను తహశీల్దార్ ప్రశాంతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ గట్టుపల్లి వెంకట శివ సుబ్రహ్మణ్యం(బుజ్జి), వాసవిక్లబ్ నాయకులు అవ్వారు వెంకటేశ్వరరావు, కార్యదర్శి సృజన్, కోశాధికారి ప్రసాద్, గోద్రేజ్ శివ, ఆలపాటి సురేష్, టి.భావనారాయణ, మధుసూధనరావు తదితరులున్నారు.

## న్యాయవాద గుమస్తాల సమస్యలు పరిష్కరించాలి

**సత్తెనపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** న్యాయవాద గుమస్తాల సమస్యలు పరిష్కరించాలని గుమస్తాల సంక్షేమ సంఘం అధ్యక్షులు అంగులూరి సుబ్బారావు, నాయకులు ఎన్.బాలకృష్ణ, వల్లభాపురపు సురేష్, గోపాలకృష్ణమూర్తి, పోతురాజు, సాంబశివరావు, చిలకా అంబేద్కర్, శామ్యూల్ కోరారు. ఈ మేరకు శనివారం స్థానిక శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ న్యాయవాది గుమస్తాలకు హెల్త్‌కార్డులు మంజూరు చేయాలన్నారు. న్యాయవాదులకు సమానంగా రూ.30 కోట్లు కార్పస్‌ఫండ్ మంజూరు చేయాలన్నారు. ఇళ్ళ స్థలాలు ఇవ్వాలన్నారు. ఈ సమస్యలపై ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్ళి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## అమ్మచేయూత ఛారిటబుల్ సంస్థ సభ్యుల రక్తదానం

**సత్తెనపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** అమ్మచేయూత ఛారిటబుల్ స్వచ్ఛంధ సేవాసంస్థ సభ్యులు శనివారం గర్భవతి అయిన కొండూరు గ్రామానికి చెందిన కె.శ్రీలతకు రక్తదానం చేశారు. ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో కుటుంబసభ్యులు తమను సంప్రదించాలని స్వచ్ఛంధ సంస్థ సభ్యులు తెలిపారు. అధ్యక్షులు



కుమ్మరి దస్తగిరి మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. రక్తదానం చేసేందుకు 18 - 55 సంవత్సరాల వయస్సులోపు వారు అర్హులన్నారు. 50 కేజీల బరువు ఉండాలన్నారు. ఎవరైనా ఆపదలో ఉన్నవారు ఫ్రెండ్స్ టూ సపోర్ట్ యాప్‌లో సభ్యుల పేరు, ఫోన్ నెంబర్, బ్లడ్ గ్రూప్ వంటి వివరాలు ఉంటాయని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.రత్తయ్య, క్యాలిబర్ జాని, షేక్.చిన్నషరీఫ్, మోదుగుల బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## నేడు అవగాహన...లో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్,సెప్టెంబర్ 28,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ వరల్డ్ హార్ట్ డే సందర్భంగా గుండెజబ్బులపై సమగ్రంగా అవగాహన కలుగచేయడం కోసం ప్రత్యేకంగా ఒక సభను ఏర్పాటు చేసింది.ఈ 310వ అవగాహన ఆదివారం ఆరోగ్యసభ కారుమూరి హాస్పటల్,ఓల్డ్‌క్లబ్ రోడ్డు,కొత్తపేటలో సెప్టెంబర్ 29 ఆదివారం ఉదయం 11గంటలకు జరుగుతుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.ఆరోగ్యసభకు ప్రముఖ కార్డియాలజిస్టు డాక్టర్ కారుమూరి శ్రీనివాసరెడ్డి ప్రధానవక్తగా పాల్గొంటారన్నారు.

## ఈవీఎం గోదామును పరిశీలించిన కలెక్టర్

**బాపట్ల,సెప్టెంబర్28,ప్రభాతవార్త:** ఈవీఎం యంత్రాల త్రైమాసిక పరిశీలనలో భాగంగా ఈవీఎం గోదామును జిల్లాకలెక్టర్ జె వెంకట మురళి శనివారం పరిశీలించారు.గోదాము వద్ద విధుల్లో ఉన్న పోలీసులను వివరాలను అడిగి తెలుసుకున్నారు.సిసి కెమెరాలు పనితీరును పరిశీలించి సంబంధిత తనిఖీ దస్త్రంలోఆయన సంతకం చేశారు.తదుపరి గోదాము తలుపును పరిశీలించారు.నిబంధనల ప్రకారం గోదాములోని గదులకు సీల్



వేశారా లేదా చూసి పరిశీలించారు.ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు పటిష్ట భద్రత ఉండాలని ఆయన కోరారు.ఆయన వెంకట జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు,ఆర్డివో పి గ్లోరియా, రాజకీయ పార్టీల ప్రతినిధులు మాల్యాద్రి, కోటేశ్వరరావు,రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి పల్లె నిద్ర

**బాపట్ల,సెప్టెంబర్28,ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారానికే పల్లె నిద్ర కార్యక్రమాన్ని



నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పి తుషార్ దూడి అన్నారు.శనివారం అమర్తులు మండలం,గోవాడ గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో జరుగుతున్న లైంగిక వేదింపులు, దొంగ తనాలు,నేరాల గురించి ప్రజలకు తెలియజేస్తామని అన్నారు.గ్రామాలలో అసాంఘిక కార్యకలపాలకు పాల్పడితే అటువంటి వ్యక్తుల వివరాలను గ్రామాలలో ప్రజల నుండి తెలుసుకుంటామన్నారు. గోవాడలో ప్రసిద్ధి చెందిన శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవస్థానంను ప్రజలు వివిధప్రాంతాల నుండి వచ్చి దర్శించుకుంటారన్నారు.దేవస్దానంకు వచ్చే వారిలో నేరాలకు,దొంగతనాలకు పాల్పడే వారు ఉంటారని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. నివాసాలు,వ్యాపార సముదాయాలు ఉన్న చోట సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.దసర సెలవులు వస్తున్నందున విహార యాత్రలకు వెళ్లెవారు విలువైన వస్తువులను నివాస గృహంలో ఉంచకుండ చర్యలు తీసుకోవాలన్నారు.బంగారం వంటి విలువైన వస్తువులు బ్యాంకు లాకర్‌లో భద్రపరుచుకోవాలని తెలిపారు .సైబర్ నేరాల బారిన పడకుండ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.స్థానిక పోలీసులకు 112,100 ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి అసాంఘిక కార్యకలాపాలు పాల్పడుతున్న వ్యక్తుల గురించి సమాచారం పోలీస్ సిబ్బందికి అందజేయాలన్నారు.కార్యక్రమంలో రేపల్లె డిఎస్పీ డి మురళి కృష్ణ,సిఐ సురేష్‌బాబు,ఎస్ఐలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ పక్కా గృహం నిర్మించుకోవాలి

**నిజాంపట్నం, సెప్టెంబరు 28, ప్రభాతవార్తః** ప్రతి ఒక్కరికీ పక్కా గృహం ఉండాలనే లక్ష్యంతో



కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ఏర్పాటు చేసిందని మండల ప్రత్యేక అధికారి సురేష్ అన్నారు. శనివారం మండలం లోని ఆముదాలపల్లిలో ఏర్పాటు చేసిన మన ఇల్లు మన గౌరవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్ పిటిసి నర్రా సుబ్బయ్య మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న దన్నారు. తీర ప్రాంతమైన రేపల్లె నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ పక్కా గృహం నిర్మించుకుంటే తుఫానుల సమయం లో భయపడాల్సిన అవసరం ఉండద న్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ , మాజీ సర్పంచ్, తదితరులు పాల్గొన్నారు.

## పిఎం ఆవాస్ యోజనకు దరఖాస్తు చేసుకున్న వారందరూ ఇళ్ళు నిర్మించుకోవాలి

**నిజాంపట్నం, సెప్టెంబరు 28, ప్రభాతవార్తః** పిఎం ఆవాస్ యోజన పథకానికి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ రూ.5వేలు వారి బ్యాంక్ ఖాతాల్లో చేశారని హౌసింగ్ ఎఇ లక్ష్మీనారాయణ తెలిపారు. శనివారం మండలంలోని బొ ర్రావారిపాలెంలో ఏర్పాటు చేసిన మన ఇల్లు మన గౌరవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 వరకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ స్కీం క్రింద రూ.1,80,000లు వస్ ్తయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేసన నాగముత్యాలమ్మ, ఎంపిటిసి సభ్యులు, బొర్రా సాంబశివరావు, కార్యదర్శి వీరాస్వామి, విఆర్ఓ సుబాని,బొర్రా శ్రీరామమూర్తి, రత్నబాబు, కృష్ణారావు,తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూరులో మన ఇల్లు- మన గౌరవం అవగాహన సదస్సు

**కొల్లూరు, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త) :** మండల కేంద్రమైన కొల్లూరులోని ది ఎంప్లాయిస్ రిక్రియేషన్స్ క్లబ్ నందు శనివారం మన ఇల్లు మన గౌరవం అవగాహన సదస్సు జరిగింది. రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూధన్‌ప్రసాద్, కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న 2014నుండి 2019సంవత్సరంలో గృహ నిర్మాణం చేసుకొని బిల్లులు రాని లబ్ధిదారులకు బ్యాలెన్స్ ఉన్న గృహాలకు ఇప్పుడు మళ్ళీ తెలుగుదేశం పర్టీ అధికారంలోకి రాగానే మాట ఇచ్చినట్లుగా బిల్లులు చెల్లింపులు చేస్తున్నారని, గృహ నిర్మాణ పథకం అనేది ప్రభుత్వానికి ప్రాధాన్యత కలిగిన కార్యక్రమము అని వివిధ దశల్లో ఉన్న ఇళ్ళను మార్చి 2025నాటికి పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారులకు చెల్లించ వలసిన బిల్లులలో ఏదైనా లోపాలు, బ్యాంకు నందు జమ కాని బిల్లులు కాని బ్యాంక్ ఖాతా అప్డేట్ కానీ, ఆధార్ అప్డేట్ కానీ ఈకేవైసీ పూర్తి



చేయటం, సమస్యలు ఏమైనా ఉన్నచో సంబంధిత గృహ నిర్మాణ సహాయక ఇంజనీర్ ద్వారా సమస్యలు పరిష్కరించబడతాయని అన్నారు. నిర్మాణం పూర్తయిన ఇళ్ళకు పూర్తి బిల్లులు చెల్లిస్తారని, నిర్మాణంలో ఉన్న ప్రతి ఇంటికి లబ్ధిదారుల అవసరం మేరకు ఎస్‌హెచ్‌జి ద్వారా 35వేలు రూపాయలు మంజూరు చేసి ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసుకొనుటకు సహకారం అందించబడుతుందని వారు తెలియజేశారు. తదుపరి మండల ప్రత్యేక అధికారి గృహ నిర్మాణంపై కొన్ని సూచనలు, సలహాలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూధన్‌ప్రసాద్, కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, మండల ప్రత్యేకాధికారి శివప్రసాద్, మండల రెవెన్యూ అధికారి బి.వెంకటేశ్వర్లు, హౌసింగ్ డిఈ సీతారామయ్య, హౌసింగ్ ఏఈ సాంబశివరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు, జి.ప్రసాద్, మరియు గృహ నిర్మాణ లబ్ధిదారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

MN 8 PAGE-GNT :MN 8 PAGE-GNT 01/01/01 8:51 AM Page 1



# నిషేధిత భూముల రిజిస్ట్రేషన్లన్నీ చట్టబద్ధంగానే జరిగాయి కలెక్టర్




బాపట్ల,సెప్టెంబర్28,ప్రభాతవార్త: నిషేధిత భూముల జాబితా 22ఏ నుంచి 22బి వరకు జరిగిన భూమి రిజిస్ట్రేషన్, బదలాయింపులన్నీ బాపట్ల జిల్లాలో చట్టబద్ధంగానే సాగాయని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు.శనివారం రాజధాని నుంచి సిసిఎల్ఏ, రెవెన్యూశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్ పి సిసోడియా అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు.సమావేశానికి హాజరైన కలెక్టర్ జిల్లాలో భూముల పరిస్థితిని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూముల క్రయవిక్రయాలు,క్రమ పద్ధతిలో రిజిస్ట్రేషన్లు జరిగాయని అన్నారు.బాపట్ల జిల్లాలో నిషేధిత భూముల జాబితా నుంచి 6,363 ఎకరాలు తొలగించగా అసైన్డ్ భూములు 818 ఎకరాలు రిజిస్ట్రేషన్ జరగ్గా,25 ఎకరాలు చట్టబద్ధంగానే బదలాయింపులు జరిగాయన్నారు.అలాగే చుక్కల భూమి కింద 1,089 ఎకరాలు తొలగించగా 23 ఎకరాలు చట్టబద్ధంగానే మార్పిడి జరిగాయన్నారు.178 ఎకరాల ల్యాండ్ రికార్డ్స్ పట్టిక ప్రకారమే మార్పులు చేసినట్లు వివరించారు.సర్వీస్ ఇనామ్ భూములలోనే ఎలాంటి మార్పులు జరగలేదని ఆయన తెలిపారు.మండల స్థాయిలో ప్రత్యేక కమిటీలు నియమించి ఒక ప్రాంతానికి సంబంధించిన దస్త్రాలను మరొక ప్రాంతానికి చెందిన విఆర్వోలతో విచారణ జరిపించామన్నారు.విచారణ పక్కగా నిర్వహించామని తాహశీల్దార్ ధ్రువీకరణ పత్రాలు తీసుకున్నట్లు ఆయన సిసిఎల్ ఏ దృష్టికి తీసుకువెళ్లారు.వీక్షణ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు,కెఆర్ఆర్ సి ఉప కలెక్టర్ లక్ష్మీ కుమారి పాల్గొన్నారు.

# శ్రీవారి లడ్డూ ప్రసాదంపై వస్తున్న ఆరోపణలు అవాస్తం

## -వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ

పొన్నూరు, సెప్టెంబరు 28,ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జీవేల తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ప్రసాద లడ్డుపై చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. స్థానిక శ్రీ సహస్రలింగేశ్వరస్వామివారి దేవాలయం ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ స్వర్ణ వెంకటేశ్వరస్వామివారికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, లడ్డూపై జరుగుతున్న ఆరోపణలను ఆ శ్రీవారే చూసుకుంటారని, తప్పు ఎవరు చేసినా శిక్షింపబడడం




ఖాయమన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రజలు దేశంతో, భాషతో సంబంధం లేకుండా శ్రీ వేంకటేశ్వరస్వామివారిపై అచంచల విశ్వాసంతో, నమ్మకంతో కోట్లాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకొంటూ ఉంటారన్నారు. శ్రీవారు దినదిన ప్రవర్ధమానంగా తెలుగొందుతూ ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడుగా పేరుగాంచడం అంటే విశ్వమానవాళికి శ్రీవారిపై ఉన్న నమ్మకాన్ని తెలియజేస్తుందన్నారు. స్వామివారి ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందన విమర్శ ఈ మధ్యకాలంలో వచ్చిందన్నారు. ల్యాబ్ రిపోర్టులో జంతువుల కొవ్వు కలిసిందని, అయితే ఈ కొవ్వు వేరే జంతువు నుంచి వచ్చి కొవ్వు కాదని కూడా రిపోర్టులో చెప్పడం జరిగిందన్నారు. పోషకాహారం అందని ఆవుల్లోని పాల వల్ల కూడా ఇలాంటి కొవ్వు వచ్చి ఉండవచ్చని రిపోర్టులో తెలపడం జరిగిందన్నారు. అయితే మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు ఆపాదించేందుకు చేస్తున్న కుట్రలో భాగమే ఇలాంటి విమర్శలని చెప్పారు. శ్రీవారిపై తప్పుడు ఆరోపణలు చేసిన వారిని తప్పకుండా శ్రీ వేంకటేశ్వరస్వామివారి శిక్షిస్తారని అన్నారు. దేవదేవునిపై వచ్చిన ఆరోపణలను ఆయనే చూసుకొంటాడని, తప్పుడు ఆరోపణలు చేసినవారిని మాత్రం ఆ దేవదేవుడు క్షమించడని అంబటి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భవనం పద్మలీల, వైస్ ఎంపిపి అంబటి రాఘవయ్య, మైనార్టీ కమీషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా, వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, వైకాపా ఎస్టీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి యందేటి వెంకటసుబ్బయ్య, గేరా సంజీవ్, అంబటి వెంకటేశ్వరరావు, షేక్ నాజర్, నందూరు సర్పంచి నాగరాజు, గోవిందరాజు, కందుల వెంకటసుబ్బారావు తదితరులున్నారు.

# స్వయం ఉపాధికి కొండంత అండగా కేంద్ర ప్రభుత్వ పథకాలు

## -మోటార్ అసోసియేషన్ సభ్యుల సమావేశంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట,సెప్టెంబర్28,ప్రభాతవార్త: పేదల స్వయం ఉపాధి, ఆర్థిక స్వావలంబనకు కొండంత అండగా కేంద్రప్రభుత్వం ఏన్నో పథకాలు అందిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని, మాజీమంత్రి, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ప్రధానమంత్రి ఉపాధికల్పన కార్యక్రమం పియంఇజిపి ద్వారాలో చిన్న చిన్న వ్యాపారాలకు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల స్థాపనకు లబ్ధిపొందే అవకాశం ఉందని అన్నారు. అవగాహనతో వాటిని ఉపయోగించుకోగలిగితే ముఖ్యమంత్రి చంద్రబాబు కోరుకుంటున్న పేదరికం లేని ఆంధ్రప్రదేశ్ స్వప్నాన్ని త్వరలో చూస్తామని అన్నారు. చిలకలూరిపేట మోటార్ వెహికల్ అసోసియేషన్ సభ్యులు ముఖ్యమంత్రి సహాయనిధికి రూలక్ష చెక్కును ప్రత్తిపాటికి అందజేశారు. శనివారం కెబిరోడ్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ చెక్కును ప్రత్తిపాటికి సంఘనాయకులు అందచేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటిమాట్లాడుతూ మోటార్ వెహికల్ అసోసియేషన్‌కు చెందిన కార్మికులు వారి కష్టాన్ని విరాళంగా అందించారని, ఈ విరాళం కోట్లాది రూపాయలతో సమానమని వివరించారు. ఎంతోమంది సహృదయంతో చేస్తున్న సాయం స్వల్పవ్యవధిలోనే సీయం సహాయనిధికి రూ400 కోట్లకు పైగా విరాళాలు వచ్చి కొత్త చరిత్రను సృష్టించగలిగామని అన్నారు. మోటారు కార్మికులకు సంబంధించి ఆటోనగర్‌లో ధర తగ్గించి యంఎస్‌యంఈ వసతులన్నీ కల్పిస్తామని హామీ ఇచ్చారు. అవకాశం ఉన్నంతవరకు బ్యాంకు రుణాలు కూడా ఇప్పించి కెబి రోడ్‌లో ఉన్న ఆటోకార్మికులలో ఆసక్తి ఉన్నవారందరిని ఆటోనగర్‌కు మార్చే ప్రయత్నం చేస్తామని అన్నారు. కెబి రోడ్‌లో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా కొంత వెనక్కి జరగమని చెప్పామని, ఎవరినీ నష్టపొమ్మని చెప్పలేదని, ఎవరైనా నష్టపోయినట్లు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ప్రత్తిపాటి తెలిపారు. ప్రజలు



సహకరించడం వల్లనే పట్టణంలో ఒక్కచుక్క నీరుకూడా నిలవకుండా చేశామని అన్నారు. ఒకరికి నష్టపరిస్తే వచ్చేది ఏమీలేదని, అందరూ కష్టపడి తనను గెలిపించారని అన్నారు. బ్యాంకులలో రుణాలకు సంబంధించి వారు సహకరించకపోతే తనతోపాటు యంపి లావు శ్రీకృష్ణదేవరాయలు కలెక్టర్‌తో మాట్లాడి రుణాలందుపాయం కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. నెలరోజుల తరువాత బ్యాంకర్లతో ముఖ్యమంత్రి సమక్షంలో సమావేశం నిర్వహించి తరువాత టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు కేటాయిస్తామని, ఎవరైతే అక్కడకు వెళ్లి చేరుతారో వారికే అందిస్తామని అన్నారు. 5520 టిడ్కో ఇళ్లు ఉన్నాయని, 2వేలమంది నివాసం ఉంటున్నారని, మిగిలిన వాని ఎవరు చేరతామంటే వారికి ఇల్లు కేటాయిస్తామని తెలిపారు. టిడ్కో గృహాల వద్ద అన్ని వసతులు కల్పిస్తున్నామని, పాఠశాల, ఆసుపత్రి, షాపింగ్ కాంప్లెక్స్, కమ్యూనిటీ హాల్, చర్చి, మసీదు, దేవాలయం, మినరల్‌వాటర్ ప్లాంట్ అన్ని సౌకర్యాలు ఉండేలా చేయబోతున్నామని వివరించారు. చేతివృత్తుల వారికి కూడా అక్కడే గదులు కట్టించి ఇవ్వబోతున్నామని తెలిపారు. అక్కడ ఎలాంటి అసాంఘీక కార్యక్రమాలు జరిగినా ఒప్పుకోబోమని, పోలీస్ ఔట్ పోస్ట్ పెడుతున్నామని, ఆ రోడ్డును రెండు లైన్ల రహదారిగా చేస్తున్నామని తెలిపారు. రహదారి నిర్మాణం పూర్తయిన తరువాత చెరువుకు, టిడ్కో గృహ సముదాయానికి మధ్య వాకింగ్‌ట్రాక్ కూడా ఏర్పాటుచేస్తామని ఈ సందర్భంగా ప్రత్తిపాటి తెలిపారు.

# తిరుమల పవిత్రను దెబ్బతీసిన వైకాపా ప్రభుత్వం

## -జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు

చేబ్రోలు(పొన్నూరు), సెప్టెంబరు 28,ప్రభాతవార్త: భక్తులు ఎంతో విశ్వాసంతో, నమ్మకంతో, తమ కోర్కెలను చెప్పుకొని, వాటిని తీర్చుకొనేందుకు తిరుమలకు వివిధ రకాల మొక్కులతో వెళ్తుంటారని, అలాంటి తిరుమలను అపవిత్రం చేసే విధంగా వైకాపా ప్రభుత్వం వ్యవహరించిందని, అందుకు తగిన మూల్యం చెల్లించుకొందని, ఇంకా చెల్లించుకుంటుందని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. మండల కేంద్రమైన చేబ్రోలులో జనసేన పార్టీ అధ్యక్షుడు గుట్టుపల్లి సుజిత్‌కుమార్ ఆధ్వర్యంలో జనసేనపార్టీ అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా గ్రామంలోని శ్రీరంగనాయకస్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భక్తులు



ఎంతో పవిత్రంగా భావించే లడ్డూ ప్రసాదంలో జంతువులకు సంబంధించిన వివిధ పదార్థాలను కలపడం ఎంతో అపచారమన్నారు. అపవిత్రం చేసిన నాయకులకు తప్పని సరిగా తిరుమల దేవదేవుడు శిక్షి విధిస్తాడన్నారు. జనసేన మహిళా నాయకురాలు బోని పార్వతీనాయుడు మాట్లాడుతూ తిరుమల లడూడ అపవిత్రం చేసినవారిపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలన్నారు. లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేయడం అంటే హిందువులను అవమానపరచడమేనన్నారు. వైకాపా ఐదేళ్ళ పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా నష్టపోయిందన్నారు. వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మళ్ళీ రాష్ట్రానికి జవసత్వాలు వస్తున్నాయన్నారు. రాష్ట్రాన్ని అన్ని హంగులతో తీర్చిదిద్దాలంటే ఒక్క కూటమి ప్రభుత్వం వల్లే సాధ్యమని ప్రజానీకం నమ్మారని, అందుకు వైకాపాని 11సీట్లకే పరిమితం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన చేబ్రోలు మండలపార్టీ అధ్యక్షుడు చందు శ్రీరాములు, టిడిపి సినియర్ నాయకుడు ఉగ్గిరాల సీతారామయ్య, టిడిపి రాష్ట్ర నాయకుడు వడ్రాణం హరిబాబు, శిఖబాలు, మేకల రామయ్య, ఆవుల రాజశేఖర్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# విజయభారతి నిష్క్రమణ దేశానికి పెద్దలోటు

## -దళితమహాసభ వ్యవస్థాపకులు డాక్టర్ కత్తిపద్మారావు



పొన్నూరు, సెప్టెంబరు 28,ప్రభాతవార్త: ప్రముఖ రచయిత్రి, మహాకవి బోయి భీమన్న కుమార్తె, ప్రముఖ అంబేద్కర్ వాది బొజ్జా తారకం సతీమణి డాక్టర్ బి.విజయభారతి(86)మృతి భారతదేశానికి పెద్ద లోటని దళిత మహాసభ వ్యవస్థాపకులు డాక్టర్ కత్తి పద్మారావు అన్నారు. విజయభారతి మహాత్మాపూలే జీవిత చరిత్రను తెలుగులోకి అనువదించిన సంఘసంస్కర్తగా నిలిచిందన్నారు. పురాణాల గుట్టు విప్పి షట్ చక్రవర్తుల ఆర్యరాజ్య విస్తరణకు పాల్పడ్డారని తెలుగు ప్రజలకు వివరించిన మంచి పరిశోధకురాలు విజయభారతి అని కొనియాడారు. విజయభారతి లేని లోటు తీర్చలేనిదన్నారు. దళిత మహాసభ తరపున విజయభారతికి ఘనంగా నివాళులర్పిస్తున్నట్లు డాక్టర్ కత్తిపద్మారావు తెలిపారు.

# కులమత బేధాలను నిరసించిన మహోన్నతుడు జాషువా

పొన్నూరు, సెప్టెంబరు 28,ప్రభాతవార్త: కులమత బేధాలను నిరసించిన మహోన్నతుడు, కులాంతర సంస్కృతికి పట్టం కట్టిన ఘనత మహాకవి, నవయుగ కవిచక్రవర్తి, కవికోకిల గుర్రం జాషువాకే దక్కుతుందని ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ వ్యవస్థాపకులు డాక్టర్ కత్తి పద్మారావు అన్నారు. పట్టణంలోని లుంబినీవనంలో శనివారం జరిగిన మహాకవి జాషువా 129వ జయంతి ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొని కత్తిపద్మారావు మాట్లాడారు. కులాంతర వివాహాలను ప్రోత్సహించిన జాషువా పేరు మీద కులాంతర వేదికలు ప్రతి మండలంలో ఏర్పాటు చేయాలని దళిత మహాసభ రెండు తెలుగు రాష్ట్రాలను డిమాండ్ చేస్తుందన్నారు. సమాజా నికి ఆదర్శపురుషుడు జాషువా అయినందువల్లే ఆయనకు ఎమ్మెల్సీ ఇచ్చి శాసనమండలిలో కూర్చోబెట్టడం జరిగిందన్నారు. ఇప్పటి ప్రభుత్వాలు కూడా దళిత కవులకు పాలనా బాధ్యతల్లో భాగస్వామ్యం కల్పించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. మహాకవి జాషువా రచనలను ఆరవ తరగతి నుంచి పీజి వరకు



పాఠ్య గ్రంథాలుగా తీసుకురావాలని కోరారు. జాషువా పద్యాలను బస్సులమీద వ్రాయించడమే కాకుండా స్కూల్లో, ప్రతి అసెంబ్లీలో, ప్రతి పార్థనలో చదివించి విద్యార్థుల్లో కవితా శక్తిని రూపొందించాలని కోరారు. దళిత మహాసభ కోశాధికారి వేము మాధవ్ మాట్లాడుతూ డాక్టర్ కత్తి పద్మారావు 55ఏళ్ళుగా మహాకవి జాషువా జీవితాన్ని, సిద్ధాంతాన్ని దేశం నలుమూలలా ప్రచారం చేస్తున్నారన్నారు. ఆయన ద్వారానే ప్రపంచమంతా జాషువాను మననం చేసుకుంటుందన్నారు. అందుకే ఖమ్మం జాషువా సాహితీ వేదికవారు స్వయంగా వచ్చి డాక్టర్ కత్తి పద్మారావును సత్కరించి మన కాలపు జాషువా అనే బిరుదును ప్రదానం చేసిందన్నారు. తొలుత మహాకవి జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గేరా ప్రసన్నకుమారి, జాన్నలగడ్డ రాణి, జి.శాంతి తదితరులున్నారు.

# మహాకవి గుర్రం జాషువాకు ఘన నివాళులు


మంగళగిరి,సెప్టెంబర్ 28,ప్రభాతవార్త : భావ కవిత్వ రీతులకు భిన్నంగా,సామాజిక ప్రయోజనమే లక్ష్యంగా,పేదలు,అణగారిన వర్గాల జీవితాలను ప్రతిభింబించేలా,విశ్వమానక కళ్యాణానికి తన కవిత్వాన్ని అంకితమిచ్చి,ఆధునిక తెలుగు కవుల్లో విశిష్ట స్థానాన్ని సంపాదించిన కవిచక్రవర్తి గుర్రం జాషువా కు ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం యువజన రాష్ట్ర అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్ ఘన నివాళులర్పించారు.స్థానిక రాష్ట్ర కార్యాలయంలో జరిగిన గుర్రం జాషువా జయంతి వేడుకల్లో పలువురు



బిసి నాయకులు పాల్గొని జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం క్రాంతికుమార్ మాట్లాడుతూ జాషువా 1895సెప్టెంబర్ 28న గుర్రం వీరయ్య-లింగమ్మ దంపతులకు పల్నాడు జిల్లా,వినుకొండ మండలం,చాటగడ్డపాడులో జన్మించారన్నారు.తండ్రి యాదవునిగా పుట్టి,క్రైస్తవ పాస్టర్‌గా మారడం,తల్లి మాదిగ కులస్తురాలు కావడంతో చిన్నప్పటినుంచి కులం తక్కువ వాడంటూ అపవాదులు,అవమానాలతో జాషువా బాల్యం గడిచిందన్నారు.అయితే యువకుడిగా మంచి ఆత్మవిశ్వాసంతో, తన సృజనాత్మక శక్తితో కవిత్వాన్నిఆయుధంగా చేసుకొని మూఢనమ్మకాలు,అంధవిశ్వాసాలు,అసమానతలపై తన కవితా ఖడ్గాన్ని ఝుళిపించి, చీత్కారాలు ఎదురైన చోటే జాషువా సత్కారాలు పొందాడన్నారు.జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ మాట్లాడుతూ గుర్రం జాషువా తన బాల్యమిత్రుని ద్వారా ఆనాటి రచయిత దీపాల పిచ్చయ్య శాస్త్రి సాంగత్యంతో కవిత్వంపై మక్కువ పెంచుకొని అక్కడినుండి వెనుదిరగకుండా వందలాది కవితా ఖండికలను రాశారన్నారు.వాటిలో గబ్బిలం,ఫిరదౌశీ,క్రీస్తుచరిత్ర తదితరాలు ఎంతో ప్రసిద్ధి చెందాయ న్నారు.యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లూరు హనుమంతరావు మాట్లాడుతూ తిరుపతి వెంకట కవులుచే కాలికి గండేపెండేరాన్ని తొడిగించుకొని గౌరవించబడ్డ ఘనాపాటి జాషువా అన్నారు.ఏపి ప్రభుత్వం శాసనమండలి సభ్యత్వాన్ని ఇచ్చి జాషువాను గౌరవించిందన్నారు.కవితా విశారద,కవి దిగ్గజం,నవయుగ కవిచక్రవర్తి,మధర శ్రీనాథ్,విశ్వకవి సా మ్రాట్ వంటి బిరుదలతో పాటు అనేక పురస్కారాలు అందుకొని,విశ్వమానవుడిగా తన కవిత్వం ద్వారా మానవతను వెలుగెత్తి చాటిన మహనీయుడు గుర్రం జాషువా,మనందరికి ఆదర్శం కావాలిన హనుమంతరావు ఉద్బోదించారు.ఇంకా కార్యక్రమంలో తిరువీధుల కిరణ్,వుడతా శ్రీనివాసరావు,దానా గౌడ్ తదితరులు పాల్గొని జాషువాకు ఘన నివాళులర్పించారు.

# గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలి

## - హౌసింగ్ డిఈ భాస్కరరావు



కొల్లిపర,సెప్టెంబరు 28 ప్రభాతవార్త: గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని హౌసింగ్ డిఈ వై.భాస్కరరావు అన్నారు. శనివారం మండలంలోని అన్ని గ్రామాల్లో మన ఇల్లు మన గౌరవం కార్యక్రమంలో భాగంగా జగనన్నకాలనీలలో లబ్ధిదారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.గృహ నిర్మాణాలు ఎంత వరకు పూర్తయ్యాయి..ఇంకా ఏఏ దశల్లో ఉన్నాయి..అని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ స్థలం మంజూరైన లబ్ధిదారులందరూ వెంటనే గృహ నిర్మాణం మార్చి 2025 సంవత్సరంలోపు పూర్తి చేయాలని చెప్పారు.గృహ నిర్మాణం పూర్తయిన వెంటనే లబ్ధిదారులు ఖాతాలో నగదు జమ చేయటం జరుగుందన్నారు.కార్యక్రమంలో ఎంపీడీఓ విజయలక్ష్మీ,హౌసింగ్ ఏఈ సుబ్బారావు,ఏపిఎం ప్రియదర్శిని,సంభందిత అధికారులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిది: ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

పొన్నూరు, సెప్టెంబరు 28,ప్రభాతవార్త: సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. మండల కేంద్రమైన చేబ్రోలు యుటిఎఫ్ కార్యాలయంలో శనివారం జరిగిన యుటిఎఫ్ స్వర్ణోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడారు. వ్యక్తులుగా కంటే అందరూ కలిసి సమైక్యంగా పోరాటం చేయడం ద్వారానే హక్కులను, సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు.50ఏళ్ళ ప్రస్థానంలో



ఉపాధ్యాయులకు అప్రెంటిస్ట్ పిరియడ్ రద్దు, అప్రెంటిషిప్ కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్లు వంటి విజయాలను సాధించడంలో యుటిఎఫ్ పాత్ర ప్రముఖమైనదన్నారు. పాత పెన్షన్ విధానం సాధించేవరకు సంఘం చేసే పోరాటంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలుగా భాగస్వాములు అవుతామని చెప్పారు. రాష్ట్ర ప్రచురణల కమిటి కన్వీనర్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ ఈ నెల 4,5,6తేదీలలో గుంటూరులో జరుగుతున్న యుటిఎఫ్ రాష్ట్ర క్రీడోత్సవాలలో ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులకు అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వరరావు, కె.విజయరాజు, పి.పార్థసారధి, ఎం.శ్రీనివాసరావు, షేక్ పర్వీన్, ఐ.శ్రీనివాసరెడ్డి, కె.శ్రీనివాసరావు, బి.ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# కొల్లిపర ఎస్ఐ కు ప్రశంసాపత్రం, అభినందనలు



కొల్లిపర,సెప్టెంబరు 28 ప్రభాతవార్త: కృష్ణానది వరదల సమయంలో విశేష సేవలు అందించి..లంక గ్రామాల ప్రజలకు ఎలాంటి ప్రాణ నష్టం కలుగకుండా సురక్షిత ప్రాంతాలకు తరలించటంలో కొల్లిపర ఎస్ఐ కోటేశ్వరరావు చేసిన కృషికి గాను జిల్లా ఎస్పి సతీష్‌కుమార్ ఆయనను అభినందించారు.ఎస్ఐ కోటేశ్వరరావుకు అభినందనలతో పాటు ప్రశంసా పత్రాన్ని..నగదు పురస్కారాన్ని అందించినట్లు కోటేశ్వరరావు వెల్లడించారు.ఈ నేపథ్యంలో ఎస్ కోటేశ్వరరావు ఎస్పి సతీష్‌కుమార్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా నీల్ లాల్ పుస్తకావిష్కరణ



పొన్నూరు, సెప్టెంబరు 28,ప్రభాతవార్త: నీల్ లాల్ పుస్తకం ఒక చారిత్రక కర్తవ్యాన్ని నిర్వహించగలిగిన పుస్తకమని అభినవ అంబేద్కర్, మహాకవి డాక్టర్ కత్తి పద్మారావు అన్నారు. పట్టణంలోని లుంబినీవనంలో ప్రముఖ మార్క్సిస్ట్, అంబేద్కర్ రైట్ జి.రాములు రచించిన నీల్ లాల్ పుస్తకాన్ని డాక్టర్ కత్తిపద్మారావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కత్తి పద్మారావు మాట్లాడుతూ నీల్ లాల్ పుస్తకం ఎంతో విలువైనదన్నారు. ప్రస్తుతం భారతదేశంలో రెండు ప్రధాన ఉద్యమాలు నడుస్తున్నాయని, అందులో ఒకటి కారల్ మార్క్స్ భావాలతో కూడిన ఉద్యమం, మరొకటి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సిద్ధాంతాల పునాదులపై నడుస్తున్న ఉద్యమమన్నారు. ఈ రెండు ఉద్యమాల సమైక్యతే నీల్ లాల్ ఉద్యమమని, ఐక్యతను చాటి చెప్తున్న రాములు చాలా గొప్ప వ్యక్తి అని, నిరాడంబరుడని, అధ్యయనశీలి, సమన్వయకర్త అని పద్మారావు కొనియాడారు. పుస్తక రచయిత జి.రాములు మాట్లాడుతూ డాక్టర్ కత్తి పద్మారావు భారతదేశంలోనే మార్క్సిజాన్ని, అంబేద్కరిజాన్ని సమన్వయపరస్తున్న తాత్వికుడని, ఉద్యమకారుడని, గొప్ప రచయితని, మహోపన్యాసకుడని, నక్సల్ బరీ మూమెంట్‌లో మేము ఉన్నప్పుడే ఆయన వాయిస్ విన్నామన్నారు. అందుకే తాను లుంబినీవనానికి వచ్చి ఈ పుస్తకాన్ని ఆవిష్కరించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గేరా ప్రసన్నకుమారి, మాతా రమాబాయి అవార్డు గ్రహీత స్వర్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక అంశాలపై అవగాహన తప్పనిసరి

## -ప్రొఫెసర్ మెహరన్ మంజాందరణి

పొన్నూరు, సెప్టెంబరు 28,ప్రభాతవార్త: ఇంజనీరింగ్ విద్యార్థులు వారి బ్రాంచిలకు సంబంధించిన సబ్జెక్టులపైనే కాకుండా ప్రాథమిక



సైన్స్, మేథమేటిక్స్ విషయాలపైఅవగాహనతో ఉంటే ఎంతో మంచిదని చైనాలోని షెంఘెన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ మెహరన్ మజాందరణి తెలిపారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగంలోని డిపార్టుమెంట్ ఆఫ్ మేథమ్యాటిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ విభాగం, సెర్బ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ నాన్-లీనియర్ అనాలిసిస్ అండ్ సైంటిఫిక్ కంప్యూటింగ్ అనే అంశంపై మూడు రోజులపాటు నిర్వహించిన అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌ను హైబ్రిడ్ మోడ్‌లో (ఆన్‌లైన్ అండ్ ఆఫ్‌లైన్)శనివారం ఘనంగా ముగించారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ మెహరన్ మజాందరణి మాట్లాడుతూ మార్కెట్‌లలో ఆర్థిక పరిస్థితులను అర్థం చేసుకోవడానికి, సమీకృత ఆర్థిక మార్పులపై అధ్యయనం చేయడానికి మేథమేటిక్స్‌లోని డిఫరెన్షియల్ సమీకరణాలనే ఉపయోగించాలన్నారు. అంతేకాకుండా జనాభా వృద్ధి, వ్యాధుల వ్యాప్తి మొదలైన వాటిని అంచనా వేసేందుకు కూడా ఈ సమీకరణాలు ఉపయోగిస్తామని వెల్లడించారు. మరో అతిథి యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీ ప్రొఫెసర్ పూనమ్‌సింగ్ మాట్లాడుతూ ఆర్థోగోనల్ అర్రేల సహాయంతో ఒక ప్రోడక్ట్ యొక్క నాణ్యతను మెరుగుపరచడం, తగిన ప్రమాణాలు ఎలా కలవాలి? ఎంతమేరకు విభిన్న ప్రామాణికాలను పాటించాలి అనే విషయాలను అంచనా వేయడానికి ఇవి ఉపయోగిస్తారన్నారు. విమానాలు, రాకెట్లు, వంటి సాంకేతిక పరికరాల్లో పునారవృత పరీక్షలు చేయడానికి ఆర్థోగోనల్ అర్రేలతో తక్కువ సంఖ్యల పరీక్షలతో మంచి ఫలితాలు పొందవచ్చన్నారు. డేటా ట్రాన్స్‌మిషన్‌లో ఆర్థోగోనల్ కోడింగ్ టెక్నిక్స్‌ను ఉపయోగించి లోపాలను నివారించడంలో సాయం చేస్తాయన్నారు. విద్యాసాగర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ మధుమంగల్ పాల్ మాట్లాడుతూ ఫజీ గ్రాఫ్‌లను టెలికమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లలో ఉపయోగించవచ్చునన్నారు. క్షణిక మార్పులు లేదా తప్పులు వచ్చినప్పుడు కూడా సర్వీసులను ప్రభావితం చేయకుండా ఉంచడంలో ఇవి ఉపయోగపడతాయన్నారు. కంప్యూటర్ విజన్, ఇమేజ్ ప్రాసెసింగ్ రంగాలలో ఫజీ గ్రాఫ్‌లు, టోపోలాజికల్ ఇండెక్సులు వాడటం ద్వారా ఇమేజ్‌లలోని అంచులు, ఆకారాలు, రంగులను సులభంగా గుర్తించవచ్చని తెలిపారు. సదస్సులో భోపాల్ ఐఐఎస్ఈఆర్ డాక్టర్ మానస్‌కర్ మాట్లాడుతూ స్కానింగ్ పద్ధతుల ద్వారా కలిగిన డేటా ఆధారంగా ఆంతరంగిక అవయవాల రీడింగ్ చెయ్యడానికి ఇన్వర్స్ ప్రాబ్లమ్స్ ఉపయోగిస్తారన్నారు. సిటీ స్కాన్, ఎంఆర్ఐ వంటి స్కానింగ్ సాంకేతిక పరిజ్ఞానాల్లో ఈ పద్ధతులను విస్తృతంగా వాడతారన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన పలు పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో వర్సిటీ వీసి ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు,

# మార్చి 31లోపు గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి

## -మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

పొన్నూరు, సెప్టెంబరు 28,ప్రభాతవార్త: అమృత పథకం లబ్దిదారులు మార్చి 31లోపు గృహ నిర్మాణాలను పూర్తి చేయాలని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు కోరారు. నిడుబ్రోలు టిడ్కో గృహాల సముదాయంలో జరిగిన మన ఇల్లు-మన గౌరవం గ్రామ సభలో ఆయన మాట్లాడారు.




ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన కాలనీల్లో అన్ని వసతులు కల్పిస్తామని, అందుకు ఎమ్మెల్యే నరేంద్రకుమార్ పూర్తి సహాయ సహకారాలున్నాయన్నారు. స్థలాలు పొందిన లబ్దిదారులు త్వరగా ఇంటి నిర్మాణాలు ప్రారంభించి పూర్తిచేయాలని కోరారు. ఇప్పటికే టిడ్కో గృహాలలో నివశిస్తున్న లబ్దిదారుల సమస్యలను కూడా పరిష్కరిస్తున్నామన్నారు. ఈ ప్రభుత్వ లక్ష్యం ఒక్కటేనన్నారు. ప్రతి పేదవాడికి ఇల్లు ఉండాలన్నదేనన్నారు. పేదవాడి సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు టి.లక్ష్మీనారాయణచౌదరి, మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, పఠాన్ పిరోజ్‌ఖాన్, యరసాని శ్రీరామమూర్తి, జాగర్లమూడి సుధీర్, బండ్లమూడి బాబూరావు, షేక్ బాజిసాహెబ్ తదితరులున్నారు.

29-9Pg5.qxd:29-9Pg5.qxd 01/01/01 7:24 AM Page 1





# ఇజ్రాయెల్ దాడుల్లో హెజ్బుల్లా చీఫ్ హసన్ నస్రల్లా హతం

## డిఫెన్స్ ఫోర్స్ ధ్రువీకరణ

**బీరుట్, సెప్టెంబరు 28:** హెజ్బుల్లా లక్ష్యంగా దాడులు కొనసాగిస్తున్న ఇజ్రాయెల్ శుక్రవారం భీకరంగా విరుచుకుపడింది. ఈ క్రమంలోనే బీరుట్‌లోని హెజ్‌బొల్లా ప్రధాన కార్యాలయంపై విధ్వంసకర బాంబులను ప్రయోగించింది. ఈ దాడుల్లో హెజ్బుల్లా చీఫ్ హసన్ నస్రల్లా మరణించినట్లు తాజాగా ఇజ్రాయెల్ డిఫెన్స్ ధ్రువీకరించింది. ఈ మేరకు తమ 'ఎక్స్' ఖాతాలో పోస్టు చేసింది. 'నస్రల్లా ఇక ఈ ప్రపంచాన్ని ఉగ్రవాదంతో భయభ్రాంతులకు గురిచేయలేడు' అని రాసుకొచ్చింది. అటు ఇజ్రాయెల్ వార్ రూమ్ దీనిపై స్పందించింది. 'ఆపరేషన్ న్యూ ఆర్డర్' మిషన్ విజయవంతమైనట్లు వెల్లడించింది. శుక్రవారం రాత్రి దక్షిణ లెబనాన్‌లోని దాహియాలోని ఇళ్ల కింద నేలమాళిగలో ఉన్న హెజ్‌బొల్లా ప్రధాన కార్యాలయంపై ఐడిఎఫ్ వైమానిక దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో నస్రల్లా ఇదే కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు తమకు పక్కా సమాచారం వచ్చిందని ఇజ్రాయెల్ మిలిటరీ వెల్లడించింది. ఈ దాడుల్లో భవనం పూర్తిగా ధ్వంసమైందని, ఇందులో నస్రల్లా సహా ఎవరూ బతికే అవకాశాలు లేవని ఆ తర్వాత ఐడిఎఫ్ అభిప్రాయం వ్యక్తం చేసింది. తాజాగా అతడు మృతి చెందినట్లు ధ్రువీకరించింది. ఈ దాడుల్లో ఆరుగురు మృతి చెందినట్లు లెబనాన్ ఆరోగ్య శాఖ ప్రకటించింది. హసన్ నస్రల్లా మరణ వార్తలపై హెజ్బుల్లా ఇంకా స్పందించలేదు. అయితే, శుక్రవారం రాత్రి అతడు కాంటాక్ట్‌లో లేదని హెజ్‌బొల్లా వర్గాలు వెల్లడించాయి. అలు నస్రల్లా కుమార్తె కూడా ఈ దాడుల్లో చనిపోయినట్లు ఇజ్రాయెల్ మీడియా కథనాలు వెల్లడించిన సంగతి తెలిసిందే. దక్షిణ బీరుట్‌లోని హెజ్బుల్లా స్థావరాలపై జరిపిన వైమానిక దాడుల్లో జైనబ్ నస్రల్లా మరణించినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. ఆమె మృతిని కూడా హెజ్‌బొల్లా గానీ, లెబనాన్ అధికారులు గానీ ధ్రువీకరించలేదు. శనివారం ఉదయం కూడా లెబనాన్‌లోని బెకా వ్యాలీలో ఐడిఎఫ్ వైమానిక దాడులతో విరుచుకుపడింది. ఇందులో హెజ్బుల్లా క్షిపణి యూనిట్ కమాండర్ మహమ్మద్ అలీ ఇస్మాయిల్‌ను తుదముట్టించినట్లు ఇజ్రాయెలన సైన్యం తెలిపింది. మరోవైపు, బీరుట్‌లో దాడుల నేపథ్యంలో హెజ్బుల్లా ప్రతీకార చర్యలకు దిగింది. ఇజ్రాయెల్ భూభాగాలను లక్ష్యంగా చేసుకొని రాకెట్లతో విరుచుకుపడింది.



# ఆ మూడు కుటుంబాలే నాశనం చేశాయ్..

## జమ్ముకాశ్మీర్ ప్రచారంలో ప్రధాని మోడీ

**శ్రీనగర్, సెప్టెంబరు 28:** కాంగ్రెస్, ఎ న్సీ, పిడిపి ఈమూడు కుటుంబ పార్టీలతో జమ్ము కాశ్మీర్‌ప్రజలు విసిగిపోయారని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. మూడో విడత జరిగే ఎన్నికల కోసం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధానిమోడీ అవినీతి, ఉద్యోగాల్లో వివక్షను ఈప్రాంత ప్రజలు కోరుకోవడం లేదన్నారు. ఉగ్రవాదం, వేర్పాటువాదం, రక్తపాతానికి దూరంగా ఉండాలనే జమ్ము కాశ్మీర్‌ప్రజలు కోరుకుంటున్నారని ప్రధాని అన్నారు. దేశం కోసం ప్రాణాలు త్యాగంచేసిన జవాన్ల విలువ కాంగ్రెస్‌కు తెలియదంటూ ఆ పార్టీపై తీవ్ర ఆరోపణలు చేసారు. కాంగ్రెస్ హయాంలో సరిహద్దుల్లో కాల్పులు జరిగినప్పుడల్లా ఆ పార్టీ తెల్ల జెండాలను ఎగురవేసింది. కానీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్ ఉగ్రవాదులపై ఎదురుకాల్పులకు దిగింది. 2016 సెప్టెంబరు 28 రాత్రి మెరుపుదాడులు జరిగాయి. శత్రువుల భూభాగంలోకి వెళ్లి దాడిచేసి నవభారత్‌ను నేడు ప్రపంచం అంతాచూసిందని మోడీ అన్నారు. దేశ రక్షణకోసం జవాన్లుచేసిన త్యాగం విలువ ఆ పార్టీకి తెలియదని వారిని ఎన్నటికీ దేశం గౌరవించదని నాలుగు శాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ సైనికులకు మాయమాటలు చెప్పిందని వన్ ర్యాంక్ వన్ పెన్షన్ ఇస్తామంటూ వారికి ఆశలు కల్పించి ఇవ్వలేదని తీవ్ర ఆరోపణలు చేసారు. జమ్ముకాశ్మీర్‌లోని ఏడు జిల్లాల పరిధిలో తొలిదశకింద 24 శాసనసభ నియోజక వర్గాలకు ఎన్నికలు జరిగాయి. ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తుందని ప్రధాని ధీమా వ్యక్తం చేసారు. ఈ విజయదశమి మనందరికీ ఎంతో ప్రత్యేకమని జమ్ముకాశ్మీర్‌లో తొలిసారిగా బిజెపి ప్రభుత్వం పూర్తి మెజార్టీతో అధికారంలోకి వస్తుందని మోడీ విశ్వాసం ప్రకటించారు.

# 300 యూనిట్ల విద్యుత్ ఉచితం

## రూ.25 లక్షల వరకూ ఉచిత వైద్యం

## 200 గజాల ఇళ్లస్థలం లేదా పక్కా ఇల్లు

## హర్యానాలో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో



**చండీఘర్, సెప్టెంబరు 28:** హర్యానా అసెంబ్లీ ఎన్నికలకోసం కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోను విడుదలచేసింది. ఉచిత విద్యుత్, ఉచిత వైద్యం, మహిళలకు ఆర్థికసాయం, పంటలకు గిట్టుబాటు ధరలు, ఎంఎస్‌పి, కులగణన నిర్వహణ వంటి అంశాలు మేనిఫెస్టోలో ఉన్నాయి. కాంగ్రెస్ నేత భూపేందర్‌సింగ్ హూడా, రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లోత్, హర్యానా పిసిసి అధ్యక్షుడు ఉదయ్‌భాన్‌లు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. తమ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి కుటుంబానికి 300 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందచేస్తామని, 25 లక్షలరూపాయల వరకూ ఉచిత వైద్య సౌకర్యం కల్పిస్తామని వెల్లడించింది. మధ్యప్రదేశ్‌లో ప్రకటించిన లాడ్లీ బెహెన్ యోజన, మహారాష్ట్రలో నలడ్కీబెహెన్ యోజనా పథకాల తరహాలోనే హర్యానాలో కూడా మహిళలకు పథకం ప్రకటించారు. ప్రతి నెలా 18 నుంచి 60 ఏళ్ల మహిళలకు నెలసరి 2000 రూపాయలు అందచేస్తామని చెప్పారు. మేనిఫెస్టోలో గ్యాస్ సిలిండర్లను మహిళలకు 500 కే అందిస్తామనికూడా హామీ ఇచ్చింది. లోక్‌సభ ఎన్నికల తరహాలోనే కాంగ్రెస్ ఎంఎస్‌పికి చట్టబద్ధత కల్పిస్తామని, పంటలకు నష్టపరిహారం వెంటనే అందచేస్తామని వెల్లడించింది. అలాగే రైతు కమిషన్‌ను ఏర్పాటుచేస్తామని, రైతులకు డీజిల్‌పై సబ్సిడీ కూడా ఇస్తామని వివరించింది. అలాగే హర్యానాలోని నిరుపేదలకు 200గజాలస్థలం, ఇల్లు కట్టుకోలేనివారైతే వారికి రెండుగదుల పక్కా ఇల్లు అందిస్తామని వివరించింది. అలాగే ప్రభుత్వం పాలన చేపట్టిన వెంటనే రాష్ట్రంలో కులగణన చేపడతామని ప్రకటించింది. అలాగే క్రీమీలేయర్‌ను పదిలక్షలకు పెంచుతామని వెల్లడించింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుద్యోగ యువతకు రెండులక్షలు ఉద్యోగాలు కల్పిస్తామని, రాష్ట్రాన్ని డ్రగ్‌రహితంగా మారుస్తామని ప్రకటించింది. అలాగే పింఛన్‌దార్లకోసం పాత పింఛన్ వ్యవస్థనే అమలు చేస్తామని, సామాజిక న్యాయం అందిస్తామని చెపుతూ పార్టీ సీనియర్ సిటిజన్లకు ఆరువేల రూపాయలు, వితంతువులు, వికలాంగులకు బుధపా పింఛన్ అందిస్తామని, దివ్యాంగ్ పెన్షన్, విధవా పెన్షన్లను కూడా అందచేస్తామని ప్రకటించింది. కురుక్షేత్రలో యూనివర్సిటీని ఏర్పాటుచేస్తామని, గురుగోవింద్‌సింగ్‌జీ పేరిట వర్సిటీ ఏర్పాటవుతుందని హామీ ఇచ్చింది. అలాగే పంజాబి భాషను గౌరవిస్తామని, మేవత్‌లో ఇందుకోసం ప్రత్యేక వర్సిటీని ఏర్పాటుచేస్తామన్నారు. కాంగ్రెస్ నాయకుడు భూపేందర్‌సింగ్ హూడా మాట్లాడుతూ కఠోరశ్రమతో మేనిఫెస్టోను రూపొందించామని రాజస్థాన్‌తోపాటు అనేక ఇతరరాష్ట్రాల్లో అమలవుతున్న పథకాలను పరిశీలనచేసి కొత్తగా రూపొందించామన్నారు. మేనిఫెస్టో ఛైర్మన్ గీతా, రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లోత్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 90 స్థానాలున్న హర్యానా అసెంబ్లీకి వచ్చేనెల ఐదున ఎన్నికలు జరుగుతాయి. ఓట్ల లెక్కింపు అదేనెల 8వ తేదీ జరుగుతుంది. 2019లో బిజెపి ఏకైక అతిపెద్దపార్టీగా వచ్చింది. 40 స్థానాలు గెలుచుకుంది. కాంగ్రెస్ 30 స్థానాలతో రెండో అతిపెద్దపార్టీగా నిలిచింది. మరో ప్రాంతీయ పార్టీ జన్‌నాయక్ జనతాపార్టీ పదిమందితో మూడోస్థానంలో నిలిచింది. అందువల్లనే మనోహర్‌లాల్ ఖట్టర్ ప్రభుత్వం జెజెపి మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

# మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై సిఇసి ప్రత్యేక సమీక్ష



**ముంబయి,సెప్టెంబరు 28:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సన్నాహకాలను ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ శనివారం సమీక్షించారు. ముంబయికి వచ్చిన ఆయన అన్ని విభాగాల అధికారులతో సమావేశం అయ్యారు. ఎన్నికల కమిషనర్లు జ్ఞానేష్‌కుమార్, ఎస్ఎస్ సంధు, జిల్లా ఎలక్టోరల్ అధికారులు ఎస్పీలు, మున్సిపల్‌కమిషనర్లు, డివిజనల్ కమిషనర్లు పలువురు ప్రభుత్వ సీనియర్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ ఏడాది ప్రారంభంలో లోక్‌సభ ఎన్నికల సమయంలో జరిగిన ఎన్నికల నేరాలపై విచారణ వేగవంతంచేయాలని రాష్ట్రపోలీస్‌లకు రాజీవ్‌కుమార్ ఆదేశాలు జారీ చేసారు. తర్వాత జరిగిన మీడియా సమావేశంలో ఎన్నికల తేదీలపై రాజీవ్‌కుమార్ స్పందించారు. మహారాష్ట్రలోని 288 నియోజకవర్గాల్లో 25ఎస్సీ, 29 ఎస్టీ నియోజకవర్గాలు ఉన్నట్లు చెప్పారు. ప్రస్తుత మహారాష్ట్ర అసెంబ్లీ గడువు నవంబరు 26వ తేదీతోముగుస్తున్నదని అందువల్ల ఆ తేదీకి ముందే ఎన్నికలు పూర్తికావాల్సి ఉంటుందని వివరించారు. రాష్ట్రంలో మొత్తం 9.59 కోట్లమంది ఓటర్లు ఉన్నారని, వారిలో 4.59 కోట్లమంది పురుషులు, 4.64 కోట్లమంది స్త్రీలు ఉన్నట్లు తెలిపారు. 18–19 ఏళ్లకలిగి తొలిసారి ఓటింగ్ హక్కు పొందినవారి సంఖ్య ప్రోత్సాహకరంగా ఉందని సుమారు 19.48 లక్షలమందివరకూ ఉంటారని చెప్పారు. నవంబరు 26వ తేదీతో అసెంబ్లీ గడువు ముగియనుందని ఈసీ వివరించిన నేపథ్యంలో అక్టోబరులో ఎన్నికలు ఉంటాయని రెండు విడతల్లో ఎన్నికలు జరిగే అవకాశం ఉందని మహారాష్ట్రలోని రాజకీయ పార్టీల నాయకులు చెపుతున్నారు.

# ముంబయికి మరోసారి ఉగ్రముప్పు

## నగర వ్యాప్తంగా ముందస్తు జాగ్రత్తలు

**ముంబయి, సెప్టెంబరు 28:** దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో భయానక పరిస్థితులు నెలకొన్నాయి. ముంబయి మహానగరానికి మరోసారి ఉగ్రముప్పు పొంచి ఉందని కేంద్ర నిఘా వర్గాలు హెచ్చరించాయి. దీనితో అప్రమత్తమైన నగర పోలీసులు ముంబై వ్యాప్తంగాభద్రతను కట్టుదిట్టంచేసారు. ఎక్కడికక్కడ తనిఖీలుచేపట్టారు. రద్దీప్రాంతాలతోపాటు మతపరమైన ప్రాంతాల్లోసైతం పోలీసులు భారీగా మొహరించారు. ఆయా ప్రాంతాల్లో మాక్‌డ్రిల్స్ కూడా నిర్వహించారు. నగరంలోని డిసిపిలు కూడా తమ తమ జోన్లలో భద్రతా ఏర్పాట్లపై అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేసారు. ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే ముందు జాగ్రత్త చర్యగా వెంటనే పోలీసులకు సమాచారం అందచేయాలని సూచించారు. అయితే పండుగల సీజన్ నేపథ్యంలో నగరంలో భద్రతను కట్టుదిట్టంచేసినట్లు అధికారులు తెలిపారు.



ఈ నెల 10 రోజుల పాటు గణేశ్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకున్న ముంబయి వాసులు ఇపుడు దుర్గాపూజ, దసరా, దీపావళి పండుగలకు సిద్ధం అవుతున్నారు. నవంబరులో మహారాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరిగే అవకాశం ఉండటంతో ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా భద్రతను కట్టుదిట్టం చేసినట్లు పోలీసు ఉన్నతా ధికారులు వివరించారు.

# కుల్గాంలో ఎన్‌కౌంటర్ ,ఇద్దరు మిలిటెంట్లు హతం

## నలుగురుసైనికులు, అదనపు ఎస్పీకి తీవ్రగాయాలు



**శ్రీనగర్, సెప్టెంబరు 28:** జమ్ముకాశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో భద్రతా దళాలకు మిలిటెంట్లకు మధ్య జరిగిన కాల్పుల్లో ఇద్దరు మిలిటెంట్లు హతమయ్యారు. తొలుత కాల్పులు ప్రారంభించిన వెంటనే నలుగురు సైనికులు, ఒక పోలీస్ అధికారికి తీవ్ర గాయాలయ్యాయని వారిని వెంటనే ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. తెల్లవారుతుండగానే అడిగమ్ దేవ్‌సర్‌కుల్గామ్ ప్రాంతంలో కాల్పులు ప్రారంభించారు. భద్రతా దళాలు ఈప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టారు. ఉగ్రమూకల కదలికలను గుర్తించాయి. దీనితో వెంటనే కాలునపలుప్రారంభించారు. గాలింపు కాస్తా తర్వాత ఎదురుకాల్పులకు దారితీసింది. సమీపంలో నక్కి ఉన్న ఉగ్రవాదులు వెంటనే కాల్పులుజరిపారు. విచక్షణారహితంగా కాల్పులు జరపడంతో నలుగురు ఆర్మీ సిబ్బంది, పోలీస్ అదనపు ఎస్పీలు గాయపడ్డారు. ఈ కాల్పుల్లో ఇద్దరు మిలిటెంట్లు హతమయ్యారు. ఇద్దరూ కూడా స్థానికులేనని పోలీసులు గుర్తించారు. అవంతిపోరా ప్రాంతంలో పోలీసులు ఆరుగురు అనుమానిత మిలిటెంట్లను అరెస్టుచేయడంతో ఉగ్రవాదులు నక్కి ఉన్నట్లు గుర్తించారు. వారినుంచి అదునాతన పేలుడు సామగ్రి, ఆయుధాలు, ఆయుధ సామగ్రిని స్వాధీనంచేసుకున్నారు. అలాగే మిలిటెంట్ సాహిత్యం కూడా వారినుంచి రాబట్టారు. పాకిస్తాన్‌లోని జైషే ముహ్మద్ సంస్థనుంచి వారికి స్పష్టమైన ఆదేశాలు అందినట్లు మిలిటెంట్లు వెల్లడించారు. స్థానిక యువతకు శిక్షణ ఇచ్చి మనదేశంపైనే దాడులకు పురిగొలుపుతున్నట్లు గుర్తించారు. త్రాల్‌లోని పోలీస్ స్టేషన్‌లో ఈ ఏడుగురిపైనా కేసునమోదు చేసారు. అలాగే ఉగ్రవాదులకు కొంత నగదును కూడా పంపిణీచేసినట్లు తేలింది. ఇప్పటివరకూ ఆరుగురిని అరెస్టుచేసారు. భారీ ఎత్తున ఆయుధాలు ఆయుధ సామగ్రితోపాటు అధునాతన ఐఇడిలు, రిమోట్లు, 30 డిటొనేటర్లు, 17 బ్యాటరీలు 20వేల నగదును కూడా రికవరీ చేసారు.

# లెబనాన్ జనం బీరుట్‌ను విడిచివెళ్లాల్సిందే

## ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ హెచ్చరిక



**బీరుట్, సెప్టెంబరు 28:** హెజుబల్లాపై ఇజ్రాయెల్ దాడుల పరంపర కొనసాగుతుంది. ఈ తరుణంలో బీరుట్‌లోని దాహియాతోపాటు పౌరుల ప్రాంత ప్రజలు తమ ఇళ్లను వదిలివెళ్లాలని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ హెచ్చరించింది. ఈ మేరకు ఎక్స్‌లో ఓ విడియోని పోస్ట్ చేశారు. 'మా యుద్ధం హెజ్‌బొల్లాతో కానీ.. లెబనాన్ ప్రజలతో కాదు. ఇజ్రాయెల్ పౌరులు లక్ష్యంగా హెజ్‌బొల్లా దాదాపు 1,50,000 రాకెట్లు లెబనాన్‌లో ఉంచింది. వాటిల్లో కొన్ని వ్యూహాత్మకంగా పౌరులు నివసించే ప్రాంతాల్లో ఉంచింది. మేము ఆ ప్రాంతాలను నిర్వీర్యం చేయాలని నిర్ణయించుకున్నాం. కాబట్టి ప్రజలు తక్షణమే ఆ ప్రాంతాలను విడిచివెళ్లండి' అని ఐడిఎఫ్ పేర్కొంది. ఇక, ఉత్తర ఇజ్రాయెల్‌లోని పౌరులను హెజ్‌బొల్లా లక్ష్యంగా చేసుకున్నట్లు ఐడిఎఫ్ అధికారి పేర్కొన్నారు. లెబనాన్ నుంచి ప్రయోగించిన రాకెట్‌తో ఆ ప్రాంతం మొత్తం ధ్వంసమైనట్లు వెల్లడించారు. తమ పౌరులను లక్ష్యంగా చేసుకున్న హెజ్‌బొల్లా నుంచి తమ దేశ ప్రజలతోపాటు గాలి, సముద్రాన్ని రక్షించుకుంటామన్నారు. ఇదిలా ఉండగా.. లెబనాన్ రాజధాని బీరుట్‌పై ఇజ్రాయెల్ శుక్రవారం విరుచుకుపడింది. ఈ దాడిలో 300 మంది మృతి చెందినట్లు అక్కడి మీడియా తెలిపింది. ఈ దాడుల్లో హెజ్‌బొల్లా అధిపతి హసన్ నస్రల్లా కూడా మృతి చెందినట్లు సమాచారం. అయితే ఈ విషయాన్ని హెజ్‌బొల్లా వర్గాలు ధ్రువీకరించలేదు.

# నేరం రుజువయితే మాజీ ప్రిన్సిపాల్‌కు ఉరిశిక్షే

## బెయిల్ నిరాకరించిన సిబిఐ కోర్టు జడ్జి

**కోల్‌కత్తా, సెప్టెంబరు 28:** ఆర్జీకర్ మెడికల్ కళాశాలప్రిన్సిపల్‌పై సిబిఐ నమోదు చేసిన కేసులు విచారణ చేస్తున్న సిబిఐ ప్రత్యేక కోర్టు మాజీ ప్రిన్సిపాల్ సందీప్‌ఘోష్‌కు బెయిల్ నిరాకరించింది. ఆయనపై నమోదయిన అభియోగాలు తీవ్రస్థాయిలో ఉన్నాయని, నేరాలు రుజువయితే ఆయనకు మరణశిక్ష కూడా పడుతుందని న్యాయమూర్తి వ్యాఖ్యలుచేయడంతో ఈకేసు సంచలనంగా మారింది. సిబిఐ ఘోష్‌తోపాటు టాలా పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఒను కూడా అరెస్టుచేసింది. సాక్ష్యాలను తారుమారు చేయడం, ఎఫ్ఐఆర్‌నమోదుచేయడంలో జాప్యం వంటివి చోటుచేసుకున్నాయని, ట్రైనీడాక్టర్ సాక్షాత్తూ ఆసుపత్రిలోనే అత్యాచారానికి గురయి ఆ తర్వాత హత్యకు గురయినా కళాశాల యాజమాన్యం సవ్యరీతిలో కేసును చేపట్టలేదని సిబిఐ చేసిన ఆరోపణలతో కోర్టు ఏకీభవించింది. ఈనెల 25వ తేదీ జారీచేసిన ఈ ఉత్తర్వుల్లో కేసు డైయిరీని పరిశీలిస్తే కేంద్ర దర్యాప్తుసంస్థ చేపట్టిన విచారణ వేగవంతంగానే ఉన్నట్లు విశ్వసించింది. అదనపు చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఎస్ డే గోష్‌కు బెయిల్ నిరాకరించారు. ఈకేసు అత్యంత అరుదైన కేసు అని ఆరోపణలు రుజువయితే నిందితుడికి మరణశిక్ష ఒక్కటే పడుతుందని ఆయన అన్నారు. కోర్టు ఆయనకు బెయిల్‌మంజూరుచేస్తే న్యాయాన్ని పక్కన పెట్టినట్లే అవుతుందని వానయఖ్యానించారు. మరికొందరితోకలిసి నేరానికి పాల్పడితే ప్రధాన నిందితుడితోపాటు నేరం జరిగిన ప్రాంతంలో ఇతరులు కూడా ఉండాల్సిన అవసరం లేదని చెప్పారు. కోర్టు అభిజిత్ మోండల్‌కు కూడా బెయిల్ నిరాకరించింది. సిబిఐ అభ్యర్థనమేరకు మోండల్‌ను, ఘోష్‌ను ఈనెల 30వ తేదీవరకూ జ్యుడిషియల్ కస్టడీకి అనుమతించింది. ఘోష్‌ను తప్పుడు కేసుల్లో ఇరికించారని ఆయన తరపు న్యాయవాది వ్యాఖ్యలుచేసారు. ఈ నేరం చేసారనడానికి ఆయనపై ఎలాంటి ఆధారాలను సేకరించలేకపోయారని, సాక్ష్యాలు తారుమారు చేసేందుకు కుట్రలు చేసారని కల్లబొల్లి ఆరోపణలు సిబిఐ చేస్తోందని వాదించారు.





# ఐఎన్ఎస్ అధ్యక్షుడుగా శ్రేయామ్స్ కుమార్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 28:** ది ఇండియన్ న్యూస్ పేపర్ సొసైటీ అధ్యక్షుడుగా ఎంవి శ్రేయామ్స్ కుమార్ ఎన్నికయ్యారు. ఆయన మాతృభూమి దినపత్రికకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. న్యూఢిల్లీలోని ఐఎన్ఎస్ భవనంలో 85వ వార్షిక సమావేశం విడియోకాన్ఫరెన్స్‌ద్వారా జరిగింది. ఈ సమావేశంలో 2024–25 సంవత్సరానికి అధ్యక్షుడుగా ఎంవి శ్రేయామ్స్‌కుమార్‌ను ఎన్నుకున్నారు. డిప్యూటీ అధ్యక్షుడుగా వివేక్ గుప్తా, ఉపాధ్యక్షుడుగా లోక్‌మత్ ప్రతినిధి కరణ్ రాజేంద్ర దర్డా, అమర్ ఉజాలానుంచి తన్మయ్ మహశ్వరి కోశాధికారిగాను, మేరీపాల్ ప్రధాన కార్యదర్శిగాను ఎన్నికైనట్లు ఇండియన్ న్యూస్ పేపర్ సొసైటీ తెలిపింది. ఇక తెలుగు పత్రికల పరంగా సాక్షి నుంచి కెఆర్‌పి రెడ్డి, ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నుంచి వివేక్ గోయెంకా, టెలిగ్రాఫ్ నుంచి అతిదేవ్ సర్కార్, దైనిక్ జాగరణ్‌నుంచి మహేంద్రమోహన్‌గుప్తా, ఈనాడు నుంచి ఐ. వెంకట్, మళయాల మనోరమ నుంచి జయంత్ మెమెన్ మాథ్యూలు కార్యవర్గంలో సభ్యులుగా ఎంపికయ్యారు.



# కేంద్ర ఆర్థికమంత్రిపై కేసు నమోదు చేయాలి: గజానన హెగ్డే

**బెంగళూరు, సెప్టెంబర్ 28:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌పై కేసు నమోదుకు చట్టసభ ప్రతినిధుల న్యాయస్థానం బెంగుళూరు తిలక్ నగర్ పోలీసులకు ఉత్తర్వులు జారీ చేసింది. బిజెపికి నిధులు వచ్చేందుకు ఎన్నికల బాండ్ల పేరుతో పలువురు పారిశ్రామికవేత్తలను నిర్మలా సీతారామన్ బెదిరించారని జనాధికార సంఘర్ష పరిషత్తుకు చెందిన ఆదర్శ్ అయ్యర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు దాఖలు చేయటానికి వెళ్లగా, పోలీసులు ఫిర్యాదును తిరస్కరించటంతో ఆయన న్యాయస్థానానికి మొర పెట్టుకున్నారు. విచారణ తర్వాత న్యాయమూర్తి సంతోశ్ గజానన హెగ్డే ఈ కేసుపై ఎఫ్ఐఆర్ నమోదు చేయమని పోలీసులను ఆదేశించారు. అక్టోబర్ 10కి తదుపరి విచారణ వాయిదా వేసినట్లు తెలిపారు.

# భద్రతామండలిలో భారత్ సభ్యత్వ డిమాండ్‌కు పెరుగుతున్న మద్దతు

## తాజాగా భూటాన్, పోర్చుగీస్ ప్రధానుల మద్దతు

**న్యూయార్క్, సెప్టెంబరు 28:** ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వతసభ్యత్వం కల్పించాలన్న డిమాండ్‌కు ప్రపంచ దేశాలనుంచి మద్దతు పెరుగుతోంది. సంస్కరణలు రావాలని ప్రవేశపెట్టిన ప్రతిపాదనకు కూడా ప్రపంచదేశాలు మద్దతిచ్చాయి. ఇప్పటికే అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలు భద్రతా మండలిలోసభ్యత్వాన్ని సమర్థించాయి. ఇపుడు కొత్తగా భూటాన్ ప్రధాని త్సే రింగ్ తోబ్గే, పోర్చుగీస్ ప్రధానమంత్రి లూయిస్ మోంటెనెగ్రోలు కూడా మద్దతు ప్రకటించారు. ప్రస్తుతం సమితి భద్రతా మండలిలో కేవలం అమెరికా, బ్రిటన్, చైనా, ఫ్రాన్స్, రష్యా దేశాలుమాత్రమే శాశ్వతసభ్యదేశాలుగా ఉన్నాయి.



వీటికి మాత్రమే ఏ తీర్మానంపైన అయినా వీటో చేసి వీగిపోయేటట్లు చేసే అధికారాలుంటాయి. ఏళ్లతరబడి ఇప్పటికీ భారత్ వివిధ అంతర్జాతీయ వేదికలపై శాశ్వత సభ్యత్వం కల్పించాలని డిమాండ్‌చేస్తూ వచ్చింది. అయితే చైనా ఇందుకు మొదటినుంచి మోకాలొడ్డుతూ వస్తోంది. ఐక్యరాజ్యసమితిలో సమగ్ర సంస్కరణలు రావాలని ప్రస్తుతపరిస్థితులకు అనుగుణంగా సంస్కరణలు అతనయవసపరమని భూటాన్‌ప్రధాని త్సే రింగ్ తోబ్గే అన్నారు. ప్రస్తుత మండలి గతకాలం నాటి అవశేషాలుమాత్రమేనని స్పష్టం చేసారు. దక్షిణాదిప్రపంచం ఇపుడు ఎంతో ఆర్థికవృద్ధితో ఉందని అందుకు అనుగుణంగా భారత్‌కు శాశ్వతసభ్యత్వం అత్యవసరమని వెల్లడించారు. గ్లోబల్ సౌత్ అంటే ఆర్థికంగా అభివృద్ధిచెందుతున్న దేశాలు, పేదరికం, ఆకలిమంటలు ఎక్కువ ఉన్న దేశాలను మండలి గ్లోబల్ సౌత్‌గా చూస్తోంది. ఉత్తరాది దేశాలకంటే ఈ దేశాల్లో ఆర్థికవృద్ధి తక్కువ అన్న నినాదానికి భారత్ చెక్‌పెట్టింది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా మారుతున్న సంగతి తెలిసిందే. తక్కువ ఆర్థికవృద్ధిచెందిన దేశాల కేటగిరీలో ఉన్న దేశాలకు భారత్ చేయూతనిస్తోందని ఆయన అన్నారు. అందువల్లనే భారత్‌కు విధిగా భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం భద్రతామండలి కూడిక కాలం చెల్లిందని, పోర్చుగీసు ప్రధాని లూయిస్ మోంటెనెగ్రో అన్నారు. మండలిలో సంస్కరణలు అవశ్యమని తాము భావిస్తున్నామన్నారు. కొన్ని దేశాల ప్రాతినిధ్యమే లేదని విధిగా వాటికిసైతం కల్పించాలని కోరారు. బ్రెజిల్, భారత్ లాంటి దేశాలకు కూడా యుఎన్ఎస్‌సిలో శాశ్వత సభ్యత్వం కల్పించాలని సూచించారు. విచక్షణా రహితంగా వీటో అధికారాలు వినియోగించడానికి భవిష్యత్తులో తావీయకూడదని ఆయన అభిప్రాయపడ్డారు. దీనివల్ల సమితి సభ్యదేశాల్లో వివాదాలకు తెరతీసినట్లవుతున్నదని ఆయన అన్నారు.

# ఒకే ఇంట్లో తండ్రి నలుగురు కుమార్తెల అనుమానాస్పద మృతి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 28:** ఒకే ఇంట్లో నలుగురు కుమార్తెలతో సహా తండ్రి హతుడయి కనిపించడం పోలీసులను విస్మయానికి గురిచేసింది. ఆ వ్యక్తి తన కుమార్తెలను హత్య చేసి ఆ తర్వాత విషం సేవించి ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. నలుగురి మరణంపై కేసులునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. దేశ రాజధాని ఢిల్లీలోని రంగ్‌పురి ప్రాంతంలోని అద్దె ఇంట్లో నివసిస్తున్న ఒక వ్యక్తి ఆతడి నలుగురు కుమార్తెలు సెప్టెంబరు 24నుంచి బయటకు రాలేదు. తలుపులు మూసి ఉన్న ఇంటి నుంచి దుర్వాసన రావడాన్ని భవన యజమాని ముందురోజు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. ఇంటివద్దకు చేరుకున్న పోలీసులు ఫైర్ సిబ్బంది సాయంతో తలుపులు తెరిచి లోనికి వెళ్లారు. కార్పెంటర్‌గా పనిచేసే 46 ఏళ్ల హీరాలాల్‌శర్మ ఒక గదిలో ఆతడి కుమార్తెలయిన 26 ఏళ్ల నీతు, 24 ఏళ్ల నిక్కి, 23 ఏళ్ల నీ2రూ 20 ఏళ్ల నిధి మరో గదిలో మరణించి ఉండటాన్ని చూసారు. కుమార్తెల నడుము మెడకు ఎర్రటి దారం కట్టి ఉన్నట్లు గమనించారు. అంతేకాకుండా గదిలో మూడు ప్యాకెట్ల విషం, ఐదు గ్లాసులు, అనుమానాస్పద ద్రవంతో కూడిన చెంచా ఆ ఇంట్లో కనిపించాయని పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో తండ్రి మొదట ఆడపిల్లలకు విషం ఇచ్చి చంపి ఆ తర్వాత విషం సేవించి ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని అనుమానిస్తున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఏడాది కిందటే కేన్సర్‌తో భార్య చనిపోవడంతో హీరాలాల్ అప్పటినుంచి కుటుంబాన్ని సరిగ్గా పట్టించుకోవడం లేదని పొరుగువారు పోలీసులకు తెలిపారు. అనారోగ్యంతో ఉన్న కుమార్తెలకు చికిత్సకోసం ఆసుపత్రుల చుట్టూ ఆతడు తిరిగినట్లు బంధువులు చెప్పారు. ఈ నేపథ్యంలో నలుగురి మరణాలకు కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# చంద్రబాబుకు భయం, భక్తి రెండూ లేవు: మాజీ మంత్రి రోజా

## - మధురై మీనాక్షి టెంపుల్‌లో ఘాటు వ్యాఖ్యలు



నగరి, సెప్టెంబరు 28 ప్రభాత వార్త: చంద్రబాబుకి బుద్ధి రావాలని తాను అన్ని ఆలయాలు తిరిగి పూజలు చేయిస్తున్నానని రోజా తెలిపారు. మధురై మీనాక్షి అమ్మవారిని ఆమె దర్శించుకున్నారు. కుల రాజకీయాలతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన నాయకులు, ఇప్పుడు మత రాజకీయాలు మొదలు పెట్టారని మండి పడ్డారు. మాజీ మంత్రి రోజా ఏపీలో ప్రస్తుతం మత రాజకీయాలు జోరందుకున్నాయని అన్నారు. మధురై మీనాక్షి ఆలయంలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం బయటకు వచ్చిన రోజా మీడియాతో మాట్లాడుతూ కూటమి నేతలపై మండి పడ్డారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్, నాగబాబులపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. సీఎం చంద్రబాబుకి దేవుడంటే భయం, భక్తి రెండూ లేవని విమర్శించారు. ఆయన పూజలు చేసే సమయంలో కూడా కాళ్ళకు షూ వేసుకుంటారని అన్నారు. కనీసం షూ విడిచి పూజలు చేయాలని కూడా ఆయన అనుకోరని, కొన్ని ఫోటోలను చూపించారు. చంద్రబాబు షూ వేసుకుని పూజలు చేస్తున్నట్టుగా వీడియో ఆధారాలు కూడా ఉన్నాయన్నారు. ఇక పవన్ భార్య, క్రిష్టియన్ అని ఆయనతో పాటు ఆయన పిల్లలు కూడా బాప్టిజం తీసుకున్నారని తెలిపారు. వీళ్ళంతా సనాతన ధర్మం గురించి మాట్లాడడం షాకింగ్‌గా ఉందన్నారు. పవన్ అన్నయ్య నాగబాబు గతంలో దేవుడే లేడని అన్నారని, ఆ వీడియో కూడా సోషల్ మీడియాలో ఉందని, ఇలాంటి వారంతా ఇప్పుడు దేవుడి గురించి గొప్పగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. తిరుమల లడ్డూ వివాదంపై తాము సీబీఐ తనిఖీలు నిర్వహించాలని కోరారు. బీజేపీతో పొత్తు పెట్టుకుని కేంద్రంలోని కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు భాగస్వామిగా ఉన్నారని, వారు ఏ విచారణ జరిపించినా ఎదు ర్కొవ డానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. అసలు తిరుమల లడ్డూలో కల్తీ జరగలేదని తేల్చి చెప్పారు. సీబీఐ తనిఖీలు నిర్వహించి సుప్రీం కోర్టు పర్యవేక్షణలో విచారణ జరిపించాలన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు దసరాకు ఐఆర్, డిఏ లు ఇవ్వాలి

**విజయవాడ, సెప్టెంబర్ 28, ప్రభాత'వార్త' :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు దసరా కానుకగా ఐఆర్, డిఏలు ఇవ్వాలని ఏపి గ్రామ రెవెన్యూ అధికారులసంఘం అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు , ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరారు. తమ సమస్యలు పరిష్కరిస్తారనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులంంతా కలిసికట్టుగా టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషి చేశారని, ఆ మేరకు ఉద్యోగులకు పెండింగ్ బిల్లులు, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు. గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్‌లను నిలిపివేస్తూ ఆదేశాలిచ్చిన కూటమి ప్రభుత్వం కు వారు కృతజ్ఞతలు తెలపుతూ హర్షం వెలిబుచ్చారు.

# బ్రాందీషాపుల్లో పనిచేసే వారి భవిష్యత్తు ఏమిటో?

**ఒంగోలు, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌లో నూతన మద్యం విధానం వచ్చే నెల నుంచి అమల్లోకి రానుంది. ఈ మేరకు ఆర్డినెన్స్ జారీ అయింది. దీనిని గవర్నర్ ఆమోదించగానే నోటీఫికేషన్ జారీ కావాల్సి ఉంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ 3,236 మద్యం షాపులు ఉన్నాయి. ఈ షాపులన్ని ఇప్పటి వరకు ప్రభుత్వ ఆధీనంలోనే పని చేశాయి. అయితే నూతనంగా బాధ్యతలు చేపట్టిన టీడీపీ ప్రభుత్వం ఈ విధానాన్ని మార్చి ప్రవేటు వ్యక్తులకు అప్పగించనుంది మద్యం ధరలను కూడా తగ్గించనుంది. మద్యం షాపుల్లో సేల్స్ మేన్‌లుగా 7324 మందిని, సూపర్‌వైజర్‌లుగా 2834 మందిని గత ప్రభుత్వం ఔట్‌సోర్సింగ్ పద్ధతిపై తీసుకుంది. వీరికి మద్యం అమ్మకాలపై తగిన శిక్షణ కూడా ఇచ్చింది. ఏడాది కాలానికి ఔట్‌సోర్సింగ్ ఏజన్సీ ద్వారా కొనసాగిస్తూ వచ్చింది. మద్యం విధానం మారి ప్రైవేటు వారి చేతుల్లోకి వెళ్తున్నందున షాపుల్లో వారికి ఇష్టమొచ్చిన వారిని సేల్స్ మెన్‌లుగా, సూపర్‌వైజర్లుగా నియమించుకుంటారు. అదే జరిగితే 10258 మంది పరిస్థితి ఏమిటనే సందిగ్ధం కొనసాగుతుంది. ఇంత వరకు వీరి గురించి ప్రభుత్వం ఎటువంటి ప్రకటన చేయలేదు. కేవలం ఔట్‌సోర్సింగ్ పద్ధతిపై కొనసాగుతున్నారు. కాబట్టి ఏజన్సీతో ఒప్పందం రద్దు కావడం వల్ల వీరిని ఎట్టి పరిస్థితుల్లోనూ కొనసాగించేఅవకాశం లేదు. తాము ఐదుళ్లుగా పని చేస్తున్నాం, కాబట్టి తమను కాంట్రాక్ట్ పద్ధతిపై క్వాలిఫికేషన్ బట్టి వేరే సెక్టార్‌లలో అవకాశం కల్పించాలని కోరుతున్నారు. ఉన్నతాధికారులకు ఈ మేరకు అర్జీలు కూడా ఇచ్చారు. నూతన మద్యం విధానం ప్రకారం లాటరీ ద్వారా షాపుల కేటాయింపు జరుగుతుంది. మొత్తం షాపుల్లో 340 కల్లుగీత కులాల వారికి కేటాయించారు. మద్యం పాలసీపై నివేదిక ఇచ్చిన ఉప సంఘం సిఫార్సుల మేరకు అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. కల్లుగీత వారికి పోను 3396 షాపులను లాటరీ ద్వారా ఎంపిక చేస్తారు. లాటరీలో పాల్గొనేందుకు డిపాజిటు చేయాల్సి ఉంటుంది.

# పవిత్రమైన లడ్డూపై దుష్ప్రచారం ఇకనైనా ఆపండి

## వైఎస్సార్సీ ఇంచార్జి తోట నరసింహం



**గండేపల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** పవిత్రమైన తిరుపతి లడ్డూపై దుష్ప్రచారం ఇకనైనా ఆపాలని, ప్రపంచ దేశాల్లోనే వెంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలు దెబ్బతీయవద్దని మాజీ మంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోట నరసింహం కూటమి ప్రభుత్వానికి హితవు పలికారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహనరెడ్డి పిలుపు మేరకు కాకినాడ జిల్లా గండేపల్లి మండలం తాళ్లూరు జీయర్ మఠం వెంకటేశ్వర స్వామి ఆలయంలో మెట్లు కడిగి ప్రక్షాళన చేసి స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పడ్డాక 100 రోజులు పూర్తయినా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. పైగా ప్రజల దృష్టిని మళ్లించి దానికి డైవర్షన్ పాలిటిక్స్ ఒక్కొక్కటిగా తెరతీస్తున్నారని ఆరోపించారు. అందులో భాగంగానే కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ప్రసాదం లడ్డూపై కల్తీ జరిగిందని ఆరోపిస్తూ అందుకు బాధ్యులు గత ప్రభుత్వ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అని బురద జల్లడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న అంశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కూటమి నేతలు రాజకీయ ప్రయోజనాల కోసం రార్థాంతం చేయడం సరికాదన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడాన్ని పాలకులు కుట్రతో అడుకోవడం సరికాదన్నారు. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిణ్ణి సత్యనారాయణ, రామకుర్తి మూర్తి, ఓబిణ్ణి వీరబాబు, తోట అయ్యన్న, బాబ్జి, మద్దిపట్ల రామకృష్ణ, తాళ్లూరి మధు కుమార్, జగాలు, శ్రీను, జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికుల కాళ్లను శుభ్రం చేస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

# ప్రధానమంత్రి నరేంద్రమోడీ బాటలో మంత్రి సత్యకుమార్ యాదవ్

## - పారిశుధ్య కార్మికుల కాళ్లు కడిగి వారి సేవలను స్మరించుకున్న వైనం

**ధర్మవరం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త** స్వచ్ఛభారత్ నిర్మాణానికి పారిశుధ్య కార్మికులే స్ఫూర్తి ప్రదాతలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ పేర్కొన్నారు. సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందని జెఆర్.సిల్క్స్ అధినేత జింక రామాంజినేయులు దుస్తులు మంత్రికి అందజేయగా వాటిని ఎన్‌డిఏ కార్యాలయంలో శనివారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులు చేస్తున్న కృషిని ప్రశంసించారు.

మీరు ప్రతిరోజు సమాజానికి అందించే సేవలు ఎంతో కీలకమైనవన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్లు కేశవా, పార్థ, సంసన్, బిజెపి నాయకులు జింక రామాంజినేయులు, డోలా రాజారెడ్డి, డి.చర్లపల్లి నారాయణస్వామి, జింకా చంద్ర, గొట్లూరు చంద్ర సాకే ఓబులేసు, కోటి బాబు తదితరులు పాల్గొన్నారు.

# స్విమ్స్‌లో మాదక ద్రవ్య వ్యతిరేక అవగాహన కార్యక్రమం



**తిరుపతి హెల్త్, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** స్విమ్స్ ఫిజియోథెరఫి కాలేజ్ ఆధ్వర్యంలో శ్రీ పద్మావతి ఆడిటోయంలో నిషాముక్త భారత్ అభియాన్ డ్రగ్ ఫ్రీ ఇండియా కార్యక్రమంను నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరఫి ప్రిన్సిపాల్ ప్రొ. డా. కె. మాధవి మాట్లాడుతూ నషాముక్త్ భారత్ అభియాన్ దేశంలోని అన్ని చోట్ల అమలులో ఉన్న మాదకద్రవ్యాల రహిత భారతదేశంగా మార్చే ఒక కార్యక్రమం ఈ ప్రచారం ఆరోగ్యకరమైన సమాజం వైపు వెళ్లాలనే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలియజేశారు. విద్యార్థులు జీవితంలో సరైన మార్గంలో నడవడం చాలా అవసరమని పేర్కొన్నారు. మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. మంచి ఆలోచన, శారీరక వ్యాయామాలు, మంచి ఆహార సూత్రాలు పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలికి తోడ్పడతుందన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం, వ్యక్తిగత జీవితం, కుటుంబం, సామాజిక జీవితంలో దాని హానికరమైన పరిణామాలను చిత్రీకరించిన విద్యార్థులు స్కిట్ చాలా చక్కగా ప్రదర్శించారని ఈ కార్యక్రమం ద్వారా స్విమ్స్ పేషంట్లకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సభ్యులు డా. ఎన్. కవిత, డా.కె. సెంథిల్ కుమార్, డా. వి. కుమారి, డా.సి. శాంతి, డా. ఎం. సురేష్ కుమార్, జి. కామేశ్వరి పాల్గొన్నారు.

# మక్తలో చోరీకి పాల్పడిన 8 మందినిందితుల అరెస్టు

## 84 లక్షల నగదు, కారు, బైక్, ఆటో స్వాధీనం

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఘట్‌కేసర్ మండలంలోని మక్త గ్రామంలో ఈనెల 22 వ తేదిన చోరీకి పాల్పడి నగదును తస్కరించిన 8 మంది దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుండి 84 లక్షల రూపాయలు రికవరీ చేసినట్లు పోచారం ఐటీ కారిడార్ పోలీసులు తెలిపారు. మరోక నిందితుడు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. చోరీకి పాల్పడిన నిందితులను చాకచక్యంగా పట్టుకుని కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రాజు వర్మ తెలిపారు. సంఘటన వివరాలు సీఐ రాజు వర్మ తెలిపిన కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మక్త గ్రామానికి చెందిన బైనగారి నాగభూషణం ఇంట్లో ఈ నెల 22 వ తేదిన చోరీ జరిగింది. చోరీలో రెండు కోట్ల నగదు పోయినట్లు అప్పట్లో కుటుంబ సభ్యులు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సంఘటనలో ప్రాథమిక విచారణలో భాగంగా బాధితుడి వద్ద గత పదేండ్లు కారు డ్రైవర్‌గా పనిచేస్తున్న రవిని అదుపులోకి పోలీసులు విచారించగా ఎలాంటి ఫలితం కనిపించలేదు. దీంతో సంఘటన జరిగిన రోజున సీసీ పుటేజీలను పోలీసులు పరిశీలించారు. రెండు బృందాలుగా ఏర్పడిన పోలీస్ బృందం నిందితుల కొరకు 350 సీసీ పుటేజీలను పరిశీలించగా కారుడ్రైవర్ రవి దగ్గరి స్నేహితుడు ఠాగూర్ పవన్‌కల్యాణ్ సింగ్ (27)ను పోలీసులు అదుపులోకి ప్రశ్నించారు.



# భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్న చంద్రబాబునాయుడు

## వైఎస్సార్సీ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

**ఒంగోలు, ప్రభాతవార్త** రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు వెంకటేశ్వరస్వామికి పూజలు నిర్వహించామని ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ పరిశీలకులు, వైఎస్సార్సీ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి వెల్లడించారు. శనివారం మధ్యాహ్నం ఒంగోలులోని సంతపేట సాయిబాబా ఆలయ సముదాయంలోని వెంకటేశ్వరస్వామి గుడి వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజ అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ స్వార్థ రాజకీయాల కోసం సాక్షాత్తు వెంకటేశ్వరస్వామి ప్రసాదంమీద ఆరోపణలు చేసిన సీఎం చంద్రబాబు పాపాల ఎఫెక్ట్ ప్రజలపై పడకూడదని ఈ రోజు వెంకటేశ్వరస్వామి వారికి పూజలు నిర్వహించామన్నారు. వెంకటేశ్వరస్వామిని దర్శించుకోవడానికి జగన్‌ను వెళ్ళనీయకుండా అడ్డుకున్నారని ఆయన తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసం చంద్రబాబు ఎప్పటికైనా దిగజారుతారని విమర్శించారు. చంద్రబాబు ఆడిన అబద్ధాలను నిజం చేయడానికి పడుతున్న తపన చూస్తుంటే జాలి వేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఐదుసార్లు పట్టు వస్త్రాలను తిరుమల వెంకటేశ్వరస్వామికి సమర్పించారని, ఎన్నో సార్లు వెంకటేశ్వరస్వామిని సందర్శించి పూజలు నిర్వహించారని ఆయన పేర్కొన్నారు. ఆయన తనయుడు జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు పాదయాత్ర మొదలపెట్టే ముందు శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారని చెవిరెడ్డి అన్నారు. పాదయాత్ర పూర్తయిన అనంతరం మరలా వచ్చి తిరుపతిలోని అలిపిరి నుంచి కాలినడకన తిరుమల చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారని ఆయన పేర్కొన్నారు. ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉంటే జగన్‌మోహన్‌రెడ్డి పట్టు వస్త్రాలు స్వామివారికి సమర్పించారని ఆయన పేర్కొన్నారు. 4వేల దేవాలయాలను ఎస్సీ,ఎస్టీ కాలనీల్లో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. వేలాది దేవాలయాలకు నిధులు కేటాయించింది జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కరోనా సమయంలో పూజారులను అన్ని విధాల ఆదుకున్న వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయన పేర్కొన్నారు.

# ఇంద్రకీలాద్రిలో వైభవోపేతంగా దసరా ఉత్సవాలు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 28, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా ఉత్సవ ఏర్పాట్లను రాష్ట్ర దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ సత్యనారాయణ పరిశీలించారు. పలు చోట్ల చేయాల్సిన ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. సీతమ్మవారి పాదాలు, కేశఖండనశాల, స్నానఘాట్లు, షవర్లు, ఘాట్‌రోడ్డుపై పనులు, వినాయకస్వామి వారి గుడినుండి క్యూలైన్ల నిర్మాణం, షామియానాల ఏర్పాటు వంటి పలు ఏర్పాట్లను పరిశీలించారు.



వెండి గిన్నెలు విరాళమందిస్తున్న దాతలు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం దసరా ఉత్సవాలను వైభవోపేతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ దసరా ఉత్సవాలకు ప్రభుత్వానికి మంచి పేరుతెచ్చేలా ఏర్పాట్లు చేయాలన్నారు. సామాన్యభక్తులకు త్వరితంగా, సౌకర్యవంతంగా దర్శనం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సాయం సంధ్యాసమయంలో పవిత్ర కృష్ణనదిమతల్లికి ట్రైల్‌రన్‌గా నిర్వహించిన నవహారతుల ను వీక్షించారు. కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు విష్ణుబొట్ల శివప్రసాద్ శర్మ, కార్యనిర్వహక ఇంజనీర్లు కెవిఎస్ కోటేశ్వరరావు, వైకుంఠరావు, లింగం రమ, డిఇఇ, ఎఇఇ, ఏఇఓలు, పర్యవేక్షకులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**- దుర్గమ్మ ఆలయానికి విరాళాలు, కానుకలు:** దుర్గమ్మవారికి రేపల్లెకు చెందిన ఏ విజయ్ కుమార్ మరియు కుటుంబ సభ్యులు 752 గ్రాముల బరువైన వెండి పళ్లెంను శనివారం కానుకగా సమర్పించారు. అలాగే విజయవాడకు చెందిన వాగిచర్ల శ్రీనివాస్ సునీత, మరియు కుటుంబ సభ్యులతో కలిసి 1975గ్రాముల బరువైన 4వెండి గిన్నెలను ఇఓ కెఎస్ రామారావుకు అందించారు. హైదరాబాద్‌కు చెందిన శివరామరాజు, కుటుంబసభ్యులతో కలిసి రు.1,00,116ల విరాళాన్ని స్వర్ణతాపడం పనులకు విరాళంగా ఇఓ కెఎస్ రామారావుకు అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు, తదుపరి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- దుర్గమ్మ సేవలో హైకోర్టు న్యాయమూర్తి:**



హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి మల్లికార్జునరావు కు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

దుర్గమ్మవారిని శనివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి మల్లికార్జునరావు ఆయన కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

- దుర్గమ్మ ఆలయంలో నూతన డిప్యూటి ఇఓ: దుర్గమ్మ ఆలయంలో నూతన డిప్యూటి ఇఓగా రాష్ట్ర దేవదాయ శాఖ డిప్యూటి కమీషనర్ రత్నరాజు బాధ్యతలు స్వీకరించారు.

**- కూచిపూడి నృత్యంతో దుర్గమ్మకు నీరాజనం:** దుర్గమ్మకు కూచిపూడి నృత్యంతో కళాకారులు నీరాజనాలర్పించారు. శనివారం విజయవాడకుచెందిన హంసధ్వని కూచిపూడి నృత్యాలయ ఆచార్యులు సిహెచ్ అజయ్‌కుమార్ నేతృత్వంలో భజమానస, ఆనంద నర్తన గణపతి, ఆనంద తాండవం, నమశ్శివాయతే, భూపాళం థిల్లానా, శివపంచాక్షరి స్తోత్రం, బృందావన శారంగ థిల్లాన, నవదుర్గ స్వరూపిణి అంటూ సాగిన కీర్తనలకు అనుగుణంగా నృత్యరీతులను ప్రదర్శించారు.

# వరద ముంపునకు గురైన ద్విచక్ర వాహనదారులకు చేయూతనందించండి

## - విజయవాడ తూర్పు నియోజక వర్గ శాసనసభ్యుడు గద్దె రామ్మోహన్

**విజయవాడ,సెప్టెంబరు 28,ప్రభాతవార్త ప్రతినిధి:**ఇటీవల సంభవించిన ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో విజయవాడ నగరం లోని వరద ముంపుకు గురైన ప్రాంతాలలో మరమ్మత్తులకు గురైన ద్విచక్ర వాహనదారుల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వారు నూతన వాహనాలు కొనుగోలు చేసేందుకు కార్పొరేట్ సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని విజయవాడ తూర్పు నియోజక వర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ అన్నారు. బందర్ రోడ్ లోని పీవీపీ మాల్‌లో శ్రీరాం ఫైనాన్స్ సంస్థ ద్విచక్ర వాహనాల ఎక్స్‌ఛేంజి,నూతన వాహనాల కొనుగోలు కోసం శనివారం ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగటా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదలలో లక్షలాది మంది వాహనదారులు పనికిరాని స్థితిలో ఉన్న తమ తమ ద్విచక్ర వాహనాలను సులభకరమైన రీతిలో మార్చుకునేందుకు సంస్థ నిబంధనలను సరళీకృతంగా మార్చడం ఈ సంస్థకు సమాజం పట్ల ఉన్న సామాజిక భాధ్యతను గుర్తు చేస్తోందన్నారు. వరదల సమయంలో సిఎం చంద్రబాబునాయుడు వరద భాధితులకు కార్పొరేట్ సంస్థలు కూడ వివిధ రూపాల్లో వారి వారి అవకాశాలను బట్టి సహకరించాలని ఇచ్చిన పిలుపు మేరకు ఈ సంస్థ స్పందించిన తీరు మరికొన్ని సంస్థలు,వ్యాపారులకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సిఎస్ఆర్)ద్వారా అందిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు ఏ రూపంలో అందించినా అంతిమంగా వరద భాధితులు వేగంగా సాధారణ జీవితం గడిపేందుకు దోహదపడుతుందన్నారు. సాధారణ కొనుగోలుదారులతో పాటు వాహనదారులకు రుణ అంశాలలో సడలింపు ఇవ్వాలని సంస్థ అధికారులకు సూచించారు. శ్రీరాం ఫైనాన్స్ సంస్థ ప్రతినిథులు ఎం.వెంకటేశ్వరరావు,ఎంఎస్ చౌదరి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల కారణంగా ముంపుకు గురైన వాహనాల మార్పిడి విషయంలో సంస్థ సరళీకృతమైన నిబంధనలను పాటిస్తోందని తెలిపారు. ముపుఉ గురైన ప్రాంతాల వారికి ప్రత్యేకమైన ప్రణా ళికతో వాహనలను అందచేస్తామన్నారు. కార్యక్రమంలో వివిధ ద్విచక్ర వాహనాల అధీకృత విక్రయదారులతో సహా ఫైనాన్స్ సంస్థ ఉన్నతాధికారులు కెవి ప్రసాద్, ఆర్.చక్రధర్, నాగేంద్ర, ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీ అసత్య ప్రచారాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : సిఎం చంద్రబాబు

**విజయవాడ.సెప్టెంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ తిరుపతి కల్తీ ప్రసాద వ్యవహారాన్ని వేగంగా వ్యాప్తి చేయాలనుకుంట్నునదని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆరోపించారు.ఈ టీడీపీ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఆ పార్టీ జనాన్ని నమ్మించడానికి చేసే అసత్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ నేతలతో నిర్వహించినసమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. మనం ప్రజలకు నిజం చెప్పే లోపు జగన్ అబద్దాలను ప్రచారం చేయాలని చూస్తున్నారన్నారు. ప్రభుత్వం,పార్టీ సమన్వయంతో కుట్రలను సమర్థంగా తిప్పికొట్టాలని చెప్పారు. అనంతపురం జిల్లాలో రాములవారి రథానికి నిప్పు పెట్టిన ఘటనలో పోలీసుల తీరుపై సిఎం వద్ద నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారు.

నిందితులు వైకాపా నేతలంటూనే రాజకీయ ప్రమేయం లేదని భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయడాన్ని నేతలు ప్రస్తావించారు. విచారణ పూర్తి చేయకుండా రాజకీయ ప్రమేయం లేదనడం సరికాదనే అభిప్రాయం వ్యక్తం చేశారు. కొందరు పోలీసులు అత్యుత్సాహంతో ప్రకటనలు ఇవ్వకుండా చూడాలని నేతలు కోరారు. వైకాంగ్రెస్ పార్టీ ఎంత కైనా దిగజారుతుందన్నారు.

# విద్యుదుత్పత్తిలో కొత్త పుంతలు

## ఎపి సిఎం చంద్రబాబు సమక్షంలోఎపి జెన్‌కో, నేషనల్ పవర్ కార్పొరేషన్ భాగస్వామ్య ఒప్పందం

### దాని ద్వారా రానున్న రూ. 100106 కోట్ల పెట్టుబడులుకొత్తగా 5070 మె.వా. విద్యుత్ అందుబాటులోకి

**విజయవాడ సెప్టెంబరు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యుత్తు ఉత్పత్తిరంగంలో ఏపీ ప్రభుత్వం పలు మార్పులు చేపట్టింది. రాష్ట్రంలో పంప్డ్ స్టోరేజి విద్యుత్ ప్రాజెక్టు ల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన విద్యుత్ ఉత్పత్తి సంస్థ ఏపీ జెన్‌కో, నేషనల్ హైడ్రోఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ లు భాగస్వామయ్య ఒప్పందం పై సీఎం చంద్రబాబు సమక్షంలో సంతకాలు చేశాయి. దీనిద్వారా మొత్తంగా రూ.100106 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. ప్రతిపాదిత పీఎస్పీలను రెండుదశల్లో పూర్తి చేయనున్నారు. వీటిద్వారా కొత్తగా 5070 మెగావాట్ల విద్యుత్ అందుబాటులోకి రానుంది. సచివాలయంలో శుక్రవారం సాయంత్రం సీఎం చంద్రబాబు సమక్షంలో ఎన్‌హెచ్‌పీసీ వీసీ, ఎండీ రాజ్‌కుమార్ చౌదరీ, జెన్‌కో ఎండీ చక్రధర్ బాబు ఈ అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం రాష్ట్రంలో పీఎస్పీలు పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులను రెండు సంస్థలు సంయుక్తంగా అభివృద్ధి చేస్తాయి.ప్రాజెక్టుల ఏర్పాటు వ్యయాన్ని సమానంగా భరిస్తాయి. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక అనుమతులు నీటి కేటాయింపులు ప్రాజెక్టు ఏర్పాటుకు భూసేకరణ నిపుణులైన సిబ్బంది నిర్మాణానికి అవసరమైన నిధులను ఒప్పందంలోని వాటా మేరకు ఏపీ జెన్‌కో సమకూరుస్తుంది కేంద్ర ప్రభుత్వ సంస్థలు సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ పర్యావరణ అటవీ శాఖల నుంచి ప్రాజెక్టులకు అనుమతులు తీసుకురావడం, సాంకేతిక సిబ్బంది. తన వాటా కింద పెట్టుబడి మొత్తాన్ని ఎన్‌హెచ్‌పీసీ సమకూరుస్తుంది. పెట్టుబడి వ్యయం కింద అవసరమైన మొత్తాన్ని జాతీయ, అంతర్జాతీయ సంస్థల నుంచి సమకూర్చేలా సంప్రదింపులు జరుపుతుంది. ప్రతి ఐదేళ్లకు రొటేషన్ విధానంలో చైర్మన్ ఎండీ నియామకం, జేవీ కంపెనీ మొదటి చైర్మన్‌గా ఏపీ జెన్‌కో వ్యవహరిస్తుంది. ఒక సంస్థ నుంచి చైర్మన్ ఉంటే మరో సంస్థ అధికారిని ఎండీ సీఎఫ్ఓగా జేవీ కంపెనీ నామినేట్ చేస్తుంది. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న వనరులను పూర్తి స్థాయిలో వినియోగించుకునే వెసులుబాటు, ప్రాజెక్టు వ్యయంలో భాగస్వామ్యం. ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయడం ద్వారావచ్చే అదనపు విద్యుత్‌తో గ్రిడ్ భద్రత . కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల నుంచి వేగంగా అనుమతులు, అంతర్జాతీయ సంస్థలు బ్యాంకులు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీల నుంచి తక్కువ వడ్డీ రేటుకు రుణం పొందే అవకాశం. పీఎస్పీలకు సుమారు 11200 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.

## పలుసంఘాల ఆధ్వర్యంలో మహాకవి గుర్రం జాషువా 129వ జయంతి

**చిలకలూరిపేట,సెప్టెంబర్28,ప్రభాతవార్త:** పలు సంఘాల ఆధ్వర్యంలో మహాకవి గుర్రం జాషువా 128వ జయంతి కార్యక్రమాన్ని శనివారం పట్టణంలో నిర్వహించారు. శాఖా గ్రంథాలయంలో జనవిజ్ఞానవేదిక, శాఖా గ్రంథాలయం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి విద్యాసంఘం అధ్యక్షుడు తేళ్ల సుబ్బారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న విశ్రాంత




డిఈఓ కనుమూరి జాషువా, సాహితీ విమర్శకులు డాక్టర్ పివి సుబ్బారావు, వైయంసిఎ అధ్యక్షులు డాక్టర్ చుక్కా విన్సెంట్‌పాల్, న్యాయవాది భానుప్రసాద్, నల్లపు కోటి, కస్తూరి వెంకటేశ్వర్లు, అంజిరాజులు పాల్గొని జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అదేవిధంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రిజిష్టార్ కార్యాలయం ఎదుట ఉన్న గుర్రం జాషువా విగ్రహానికి సంఘనాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వీరిలో మద్దుల వెంకటకోటయ్య, బి శ్రీనునాయక్, బి రాంబాబు నాయక్, కొండ్రముట్ల నాగేశ్వరరావు, సలికినీడి నాగరాజు, తుర్లపాటి వెంకటనగేష్, బి అంజిబాబు నాయక్, పుట్టా వెంకటబుల్లోడు, బి వెంకట్, బి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## ప్రత్తిపాటిని మర్యాదపూర్వకంగా కలసిన నూతన సబ్‌రిజిష్టార్ షేక్ అబ్దుల్ రెహమాన్

**చిలకలూరిపేట,సెప్టెంబర్28,ప్రభాతవార్త:** చిలకలూరిపేట సబ్‌రిజిష్టార్ కార్యాలయంలో బదిలీపై వచ్చిన షేక్ అబ్దుల్ రెహమాన్ సబ్‌రిజిష్టార్‌గా శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావును శనివారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి పుష్ప గుచ్ఛం అందచేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విధులు నిర్వహించాలని సబ్‌రిజిష్టార్‌ను ప్రత్తిపాటి కోరారు.



## ఒయాసిస్ ఆధ్వర్యంలో మునిసిపల్ హైస్కూల్ విద్యార్థులకు ఫిజికల్ సైన్స్ మెటీరియల్ అందచేత

**చిలకలూరిపేట,సెప్టెంబర్28,ప్రభాతవార్త:** ప్రముఖ స్వచ్ఛంద సేవాసంస్థ ఒయాసిస్ వేల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని పండరీపురంలో ఉన్న ఇందిరాగాంధి మున్సిపల్ హైస్కూల్‌నందు 10వ తరగతి చదువుతున్న 130మంది విద్యార్థులకు రూ7,500 విలువచేసే ఫిజికల్ సైన్స్ మెటీరియల్‌ను సంస్థ సభ్యురాలు చుండి సునీత సహకారంతో అధ్యక్షురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ శనివారం అందచేశారు. అదేవిధంగా ట్రిపుల్‌ఐటి చదివే విద్యార్థినికి రూ5వేల నగదును క్లబ్ సభ్యులు మణిమాల, ఇందిర, జయలక్ష్మీల సహకారంతో అందచేసినట్లు ఆమె తెలిపారు. అనంతరం బాబా పుట్టినరోజు సందర్భంగా విద్యార్దిని, విద్యార్దులందరికి కేక్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కరణం విజయలక్ష్మీ, సభ్యులు హరిత, నాగరాజకుమారి, అనంతలక్ష్మీ, సంధ్య, శివకుమారి, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## జగన్‌కు హిందూ ధర్మంపట్ల గౌరవం లేదు-రాష్ట్రంలో అలజడులు సృష్టించేందుకే జగన్ కుట్రలు : జనసేన రాష్ట్ర నాయకుడు పెంటేల బాలాజీ

**చిలకలూరిపేట,సెప్టెంబర్28,ప్రభాతవార్త:** శాంతియుతంగా ఉన్న రాష్ట్రంలో అలజడులు సృష్టించేందుకు జగన్ కుట్ర చేస్తున్నారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ ఆరోపించారు. శనివారం ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామిపై విశ్వాసం ఉందని డిక్లరేషన్ ఇచ్చి దర్శనానికి వెళ్లడం జగన్‌కు ఏమాత్రం ఇష్టంలేదని, అందుకే ఆయన తిరుమల ప్రయాణం రద్దుచేసుకున్నారని తెలిపారు. తిరుమల వెళ్లకుండా సాకులు వెతుక్కుంటూ, కావాలని కూటమి ప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. హిందు ధర్మాన్ని గౌరవించలేనివారు, సాంప్రదాయాలను పాటించలేనివారు, ఆచార వ్యవహారాలకు విలువ ఇవ్వలేనివారు, కేవలం తమ రాజకీయ ప్రయోజనాలకోసమే ఇటువంటి మత విద్వేషాలు రెచ్చగొట్టే యాత్రలకు శ్రీకారం చుడతారని మండిపడ్డారు. జగన్‌కు హిందూ ధర్మం పట్ల గౌరవం లేదని ఈ సందర్భంగా బాలాజీ గుర్తుచేశారు. తిరుమల సాంప్రదాయం ప్రకారం డిక్లరేషన్‌పై సంతకం చేసి తిరుమల వెళ్లి స్వామివారిని దర్శించుకోవడానికి జగన్‌కు వచ్చిన ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు. గతంలో తిరుమలలో సోనియాగాంధి, మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాంలు డిక్లరేషన్‌పై సంతకం చేసి స్వామివారిని దర్శించుకున్నారని ఈ సందర్భంగా బాలాజీ గుర్తుచేశారు.

## సిపిఐ, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సర్దార్ భగత్‌సింగ్ 117వ జయంతి

**చిలకలూరిపేట,సెప్టెంబర్28,ప్రభాతవార్త:** విప్లవ ధృవతార సర్దార్ భగత్‌సింగ్ 117వ జయంతి కార్యక్రమాన్ని పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, సిపిఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి నాగభైరు సుబ్బాయమ్మ, పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లూరి బాబూరావు, సిపిఐ నాయకులు ఆరాధ్యుల రామకృష్ణ, తన్నీరు వెంకటేశ్వర్లు, సుంకర రత్తయ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు మేకపోతుల నాగేశ్వరరావు, ఏఐవైఎఫ్ నాయకులు కట్టా రాజేష్, మహిళా సమాఖ్య నాయకులు తోట నరసమ్మ, షేక్ జాన్‌బీ, విద్యార్థి, యువజన, మహిళా సంఘాల నేతలు పాల్గొని నివాళులు అర్పించారు. అదేవిధంగా మండలంలోని వేలూరు గ్రామంలో ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ సుభాని ఆధ్వర్యంలో మెగా ఉచిత కంటివైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొంతా తిరుపతయ్య, సిపిఐ నాయకులు కందిమళ్ల వెంకటేశ్వర్లు, తాళ్లూరి బాబూరావు, సురభిరాజు, నాగేశ్వరరావు, రమణయ్య, శ్రీనునాయక్, రాంబాబు, సింగారావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ఎయంజి పాఠశాలలో బాస్కెట్‌బాల్ పోటీలను ప్రారంభించిన డైరక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ కె మహంతి

**చిలకలూరిపేట,సెప్టెంబర్28,ప్రభాతవార్త:** ఎయంజి పాఠశాలలో ఉమ్మడి గుంటూరుజిల్లా స్కూల్ గేమ్స్ బాక్సింగ్ అండ్ బాస్కెట్‌బాల్ టీంల ఎంపికను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అండర్14,17, 19 బాస్కెట్‌బాల్ బాక్సింగ్ సెలక్షన్స్ నిర్వహించారు. ఈ పోటీలను ఎయంజి డైరక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ కె మహంతి, పట్టణ ఎస్ఐ చెన్నకేశవులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పల్నాడుజిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఎన్ సురేష్‌కుమార్, జిల్లా వ్యాయామోపాధ్యాయుడు ఖాదర్‌మస్తాన్, జోన్ అధ్యక్షులు ఖాసింబుడే, సెలక్షన్ కమిటి సభ్యులు శ్రీనివాసరావు, భాగ్యలక్ష్మీ పాల్గొన్నారు. వీరితోపాటు ఎయంజి పాఠశాల హెచ్‌యం కె కృపాదానం, వ్యాయామోపాధ్యాయులు రాజు, రాజేష్‌లు పాల్గొన్నారు. అనంతరం టీంలను ఎంపికచేశారు.



## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**అమరావతి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ బి.రవి అన్నారు. మండలంలోని మండెపూడి గ్రామంలో పర్యటించి ప్రజలకు మలేరియా, డెంగ్యూ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో మాట్లాడారు. సీజనల్



వ్యాధులు నివారణ మార్గాలను తెలియజేశారు. వర్షాల కారణంగా వచ్చే వ్యాధుల పట్ల, జ్వరాల పట్ల, దోమ కాటుతో వచ్చే వ్యాధులను తెలియజేశారు. పంచాయితీ సెక్రటరీ రజాక్, వైద్యాధికారి డి.శివరత్నకుమార్, మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్, సుభాన్, బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ స్పూర్తితో విద్యార్థుల సమస్యలపై ఉద్యమిస్తాం

### - ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పాశం వెంకటేష్


**తెనాలి, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త) :** భగత్‌సింగ్ స్పూర్తితో విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటానికి ఎఐఎస్ఎఫ్ ముందుంటుందని పాశం వెంకటేష్ భగత్‌సింగ్ 177వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. శనివారం స్థానిక శివాజీచౌక్‌లోని భగత్‌సింగ్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పాశం వెంకటేష్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటీష్ ప్రభుత్వం విధానాలను ఎండగడుతూ ఉద్యమ స్పూర్తితో ఉరి శిక్షకు భయపడని యోధుడు భగత్‌సింగ్ అన్నారు. ఆయన స్పూర్తితో విద్యార్థుల సమస్యలపై రాజీలేని ఉద్యమాలు



చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మద్దినేని కిరణ్‌బాబు, ఎఐఎస్ఎఫ్ తెనాలి నియోజకవర్గ అధ్యక్షులు కంభం రవితేజ, కావేటి యశ్వంత్, వివేక్, పండు, అన్నం సాయి, తదితర విద్యార్థి యువజన, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మానవతను చాటిన మహనీయుడు గుర్రం జాషువా

**తెనాలి, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త) :** విశ్వ మానవుడిగా తన కవిత్వం ద్వారా మానవతను ఎలుగెత్తి చాటిన మహనీయుడు గుర్రం జాషువా అందరికీ ఆదర్శమని రాష్ట్ర బిజి సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశన శంకరరావు జాషువాకు ఘనంగా నివాళి అర్పించారు. గుర్రం జాషువా జయంతిఇ పురస్కరించుకుని శనివారం స్థానిక ఆర్టీసి డిపో సెంటర్‌లో గల గుర్రం జాషువా విగ్రహం వద్ద రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం



అధ్యక్షులు కేసన శంకరరావు ముఖ్య అతిథిగా పాల్గొని జాషువా విగ్రహానికి పూలదండలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాషువా బాల్యంలో అనేక అవమానాలు ఎదుర్కొని ఎంతో మనో ధైర్యంతో తన జీవన గమనాన్ని మలుచుకున్నారని అన్నారు. సామాజిక ప్రయోజనం, విశ్వమానవ కళ్యాణం కోసం తన కవితలను అంకిత మిచ్చారని అన్నారు. దీపాల పిచ్చయ్య శాస్త్రి సాంగత్యంలో కవితా రచనలు రాణిస్తూ ఆధునిక తెలుగు కవులలో విశిష్ట స్థానాన్ని సాధించిన గుర్రం జాషువా మహనీయుడైన నివాళులర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జొన్నాదుల వెంకటేశ్వరరావు, పట్టణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కుర్రా శ్రీను, వెంకట సాయి, పవన్, మణికంఠ, తదితర బిసి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మహానుభావా జాతీయ సాహితీ పురస్కారం అందుకున్న : డాక్టర్ పూర్ణప్రజ్ఞాచారి

**తెనాలి, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త) :** చిలకలూరిపేటకు చెందిన జయజయసాయి సేవా ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ పూసపాటి బాలాజీ ప్రకటించిన విధింగా వివిధ రంగాలలో విశిష్ట సేవలు చేసిన ప్రముఖులకు మహానుభావా జాతీయ సాహితీ పురస్కారమును తెనాలి మండలం కొలకలూరు గ్రామానికి చెందిన సాహితీరత్న డాక్టర్ నూతక్కి పూర్ణ ప్రజ్ఞాచారి శనివారం చిలకలూరిపేట శ్రీ సాయి టెక్నో స్కూల్ ప్రాంగణంలో వమానుభావా జాతీయ సాహితీ పురస్కారం అందుకున్నారు. సంస్థ ప్రతినిధులు డాక్టర్ పూసపాటి బాలాజీ, ట్రస్ట్ కార్యదర్శి మధుసూధన్, కృష్ణ కౌండిన్య కృష్ణారెడ్డి గాయని వరలక్ష్మీ వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధుల చేతుల మీదుగా పూర్ణ ప్రజ్ఞాచారి మమానుభావాజాతీయ సాహితీ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజ్ఞాచారి మాట్లాడుతూ సాహితీ సేవలో అవార్డులు రావటం వెనుక నిర్వి రామమైన కృషి ఉంటేనే అది సాధ్యమని రెండు దశాబ్దాలుగా సాహితీ రంగంలో చేస్తున్న కృషికి నిదర్శనమని ఆయన తెలియజేశారు. జాతీయ అవార్డులని ఇప్పటికి ఐదు జాతీయ పురస్కారాలు అందుకోవటం జరిగిదన, మహానుభావా జాతీయ సాహితీ పురస్కారం ఆరవది అందుకోవటం ఆనందంగా ఉందని ప్రజ్ఞాచారి తెలిపారు. ఆరు జాతీయ స్థాయి పురస్కారాలు స్వీకరించి కొలకలూరు గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చి పెట్టారని ప్రశంసించి గ్రామ ప్రముఖులు, పెద్దలు డాక్టర్ పూర్ణ ప్రజ్ఞాచారికి అభినందనలు తెలిపారు.



## సత్తెనపల్లి పురపాలక సంఘంలో చిరుద్యోగికి ఆదాయానికి మించిన ఆస్తులు

**సత్తెనపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** సత్తెనపల్లి పురపాలక సంఘంలో ఓ చిరుద్యోగి ఆదాయానికి మించిన ఆస్తులతో తన హవాను



కొన్ని సంవత్సరాలుగా కొనసాగిస్తున్నారు. దశాబ్దాలుగా స్థానిక పురపాలక సంఘంలోనే ఆయన మకాం వేశారు. పార్టీలు మారినా ఆయనను కదిలించేవారు లేకపోవడంతో ఆయన చేసే దందాలకు అడ్డే లేకుండా పోయింది. ఎవరు వెంచర్లు వేయాలన్నా ఆయనను ప్రసన్నం చేసుకోవాలని చెప్తుంటారు. గత 30 ఏళ్ళుగా పురపాలక సంఘంలో ఒక కాంట్రాక్ట్ నిరుద్యోగి హవా ఏమిటో తేలికగానే అర్థం చేసుకోవచ్చు. కొంతమంది అక్రమార్కులు చేసే పనులు ఆదాయ మార్గంగా మల్చుకొని లక్షలు సంపాదిస్తున్నారు. పురపాలక సంఘ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా గృహాలు, వాణిజ్య సముదాయాలు, అపార్ట్‌మెంట్‌లు నిర్మించుకోవడానికి ముందుగా సదరు చిరుద్యోగిని కలిసి ప్రసన్నం చేసుకోవాలని చెప్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వెంచర్లు ఎలా వేయాలి, అక్రమ కట్టడాలకు సైతం ఏ విధంగా అనుమతులు తీసుకోవాలి, తనిఖీలకు అధికారులు వస్తే వారితో ఏం మాట్లాడాలి, ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలను సైతం సదరు నిరుద్యోగి ముందుగా చెప్తారు. వెంచర్‌లో కొంత స్థలాన్ని బినామీల పేరుతో వ్రాయించుకోవడం, గుంటూరులో ఒక విల్లా, అపార్ట్‌మెంట్ ప్లాట్లు ఉన్నాయంటే ఆయన స్థాయి ఏమిటో తేలికగానే అర్థమవుతుంది. వేసే ప్రతి వెంచర్లలో సైతం ఆయనకు వాటా ఇవ్వాల్సిందే. దీనిపై ఎవరైనా కౌన్సిలర్లు నిలదీస్తే వారికి సైతం సదరు చిరుద్యోగి భయపడని పరిస్థితి నెలకొంది. అవినీతి అక్రమార్కునికి ఎప్పటికి అడ్డుకట్ట పడుతుందో అర్థంకాని పరిస్థితి పురపాలక సంఘంలో నెలకొంది.

## గుర్రం జాషువా జయంతి వేడుకలు

**అమరావతి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** గుర్రం జాషువా జయంతి వేడుకలను ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రామకృష్ణ ఆధ్వర్యంలో జాషువా 129వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ 1895 సెప్టెంబర్ 28న ఆయన జన్మించారని తెలిపారు. సమాజాన్ని చైతన్యం వైపు నడిపించారన్నారు. పేదరికం నుండి ఆయన జీవితం ప్రారంభమైందన్నారు. మద్రాస్ ఆల్‌ఇండియా రేడియోలో పని చేసి నవయుగ కవిచక్రవర్తిగా, విశ్వసామ్రాట్‌గా బిరుదు పొందారన్నారు. కళాకారుల హృదయాలలో గుర్రం జాషువా రచనలు పదిలంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాస్తి సత్యం, జి.రాజు, పానయ్య, శరత్, సత్తార్, మస్తాన్, రామయ్య, మాదాసు, పేతురు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధికి రూ50,116 చెక్కును అందించిన పిరమలై కల్లర్ సంఘ రాష్ట్ర నాయకులు

చిలకలూరిపేట,సెప్టెంబర్28,ప్రభాతవార్త: వరదబాధితుల సహాయార్థం రాష్ట్ర పిరమలై కల్లర్ సంఘ రాష్ట్ర నాయకులు శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని వారినివాసంలో కలసి రూ50,116 చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా తమ కులానికి సంబందించిన సమస్య పరిష్కారం చేయవలసినదిగా వినతిపత్రాన్ని కూడా ముఖ్యమంత్రికి అందచేశారు. పిరమలై కల్లర్ కులాన్ని రాష్ట్ర గజిట్‌లో చేర్చి కులదృవీకరణ పత్రాలు ఇప్పించవలసినదిగా కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 26 జిల్లాలలో షుమారు 60వేలమంది ఈ కులానికి సంబందించిన వారు చిన్నచిన్న వృత్తులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని, మూడు తరాలు గడిచినప్పటికి ఇంతవరకు కుల గుర్తింపు అనేది లేక కుల దృవీకరణ పత్రాలు పొందలేక అనేక ఇబ్బందులకు గురిఅవుతున్నామని వారు తమ వినతిపత్రంలో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బడుగు,బలహీనవర్గాల సంక్షేమం కోసం అనేకపథకాలు ప్రవేశపెడుతున్న కూటమి ప్రభుత్వం తమ కులానికి కూడా కులదృవీకరణ పత్రాలు పొందేవిధంగా చర్యలు తీసుకొని మా అందరి జీవితాలలో వెలుగును నింపాలని వారు ముఖ్యమంత్రిని అభ్యర్దించారు. అదేవిధంగా అనంతరం రాష్ట్ర టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్‌ను కూడా కలసి ఇదే సమస్యపై వినతిపత్రం అందచేశారు. వీలైనంత తొందరలో రాష్ట్ర గజిట్‌లో ఈ కులాన్ని బిసి జాబితాలో చేర్చి కులదృవీకరణ పత్రాలు ఇప్పించేవిధంగా న్యాయం చేస్తానని లోకేష్ తనను కలసిన రాష్ట్ర సంఘనాయకులైన నటరాజ్ వెంకటతేవర్, కుప్పం జిల్లా అధ్యక్షులు కేశవ, ప్రకాశం జిల్లా అధ్యక్షులు చల్లం సౌందర్యరాజ్‌లకు తెలిపారు.



## అన్నదాన సేవలో జనసేన శ్రేణులు

**తెనాలి, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త) :** సమాజసేవే లక్ష్యంగా ఆవిర్భవించిన జనసేన పార్టీ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ ఎంపీటీసి అమ్మిశెట్టి హరికృష్ణ తన జన్మదినోత్సవాన్ని అన్నదాన సేవతో జరుపుకున్నారు. శనివారం స్థానిక రైల్వే స్టేషన్‌లో సమీపంలోని శ్రీ శివలింగేశ్వర భక్త బృంద సేవ సమితి ప్రాంగణంలో అన్నదాన సేవలను నిర్వహించారు. తొలుత అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసిన హరికృష్ణ, కుర్రా శ్రీను పర్యవేక్షణలో అభిమానులు ఏర్పాటు చేసిన అన్నదాన సేవలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నక్క నరసింహారావు, బాలస్వామి, సోమరవుతు బ్రహ్మాం, యశ్వంత్ గోపి, నాగరాజు, కాలేషా, సుదర్శన్, నరేంద్ర, సాయి తదితరులు పాల్గొన్నారు.




## సర్వదోష పరిహారం గోవిందనామస్మరణం : శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి స్వామి

**తెనాలి, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త) :** సర్వదోష పరిహారార్థం నిరంతరం గోవింద నామస్మరణ అలవర్చుకోవాలని శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి స్వామి భక్తులనుద్దేశించి అనుగ్రహ



భాషణం చేశారు. తిరుపతి లడ్డు కల్తీ ఘటనను నిరశిస్తూ సంప్రోక్షణ పేరిట నూకల రామకోటేశ్వరరావు కళ్యాణ మండపంలో శనివారం ఉదయ నుండి సాయంత్రం 6గంటల వరకు అఖండ గోవింద నామ జమ యజ్ఞం కార్యక్రమాన్ని భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. స్థానిక బోస్‌రోడ్డులోని నూకల రామకోటేశ్వరరావు కళ్యాణ మండపంలో ప్రజ్ఞానంద సరస్వతి బాల స్వామిజీ నేతృత్వంలో అఖండ గోవింద నామ జమ యజ్ఞం కార్యక్రమం అలరించింది. వేదికపై ప్రత్యేకంగా అలంకరించిన శ్రీవెంకటేశ్వర స్వామికి తొలుత విశేష పూజలు నిర్వహించి భక్తులు గోవింద నామ జప యజ్ఞానాన్ని భక్తి శ్రద్దలతో ప్రారంభించారు. తెనాలి పట్టణ పరిసర ప్రాంతాల నుంచ భక్తులు, టీటీడీ దాస సాహిత్య ప్రాజెక్టుకు చెందిన భజన బృందాలు విశేషంగా పాల్గొని గోవింద నామాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా బాలస్వామీజా మాట్లాడుతూ తిరుమల తిరుపతి లడ్డు కల్తీ, తెలిసి తెలియక చేసిన సంప్రోక్షణ చేయాల్సిందేనని అన్నారు. తిరుపతిలో జరిగిన కల్తీ ఘటన మనసుని కలిచివేసిందని, లడ్డు కల్తీ ఎలా జరిగిన సంప్రోక్షణ చేయాల్సిన అవసర ఉందని వెంకటేశ్వర్లు స్వామికి ఇష్టమైన రోజున ప్రత్యేక పూజలు నిర్వహించి సంప్రోక్షణ చేపట్టామని తెలిపారు. అనంతరం సాలిగ్రామ మఠం నూతన కార్యవర్గం ప్రకటన చేసి వారిని ప్రత్యేక ఆశీర్వచనం అందించారు. సాలిగ్రామ ట్రస్ట్ అధ్యక్షులుగా నంబూరు వెంకటకృష్ణమూర్తి, కార్యదర్శిగా రావూరి సుబ్బారావు, సలహా మండలి ఛైర్మన్ కుమార్ పంప్స్ అధినేత కొత్తసుబ్రమణ్యం, సాంస్కృతిక విభాగం ఛైర్మన్ గడ్డిపాటి శ్రీనివాసరావు, మరి కొంత మందిని సభ్యులుగా ప్రకటించారు. భక్తులు విశేషంగా గోవింద నామస్మరణలో పాల్గొన్నారు.

## వైకుంఠపురం ప్రక్షాళనపై మంత్రి మనోహర్ దృష్టి పెట్టాలి

### - మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**తెనాలి, సెప్టెంబర్ 28 (ప్రభాతవార్త) :** తిరుమల లడ్డు కల్తీ వ్యవహారంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ నిరసనగా వైసీపీ శ్రేణులతో మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త అన్నాబత్తుని శివకుమార్ శనివారం వైకుంఠపురంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబు తిరుమల లడ్డుతో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి విశిష్టతను అపవిత్రం చేశారని ఆరోపించారు. తిరుమలలో అపచారం జరిగిందని మంత్రి నాదెండ్ల మనోహర్ వైకుంఠపురంలో ప్రాయచిత్త మహా యాగం చేశారని, మరి వైకుంఠపురంలో అపచారాలు, ప్రక్షాళన చేయరా అంటూ ప్రశ్నించారు. తమ దృష్టిలో ఉన్న పలు దోషాలను నాడు అడ్డుకున్నాయని, ప్రభుత్వం మారాక, తాము ప్రక్కన పెట్టిన పూజారులు నేడు స్వామికి పూజలు చేస్తున్నారని అన్నారు. కేశఖండన హాల్లో విధులు నిర్వహించకుండా నెల నెలా వేతనాలు అందుకుంటూ మీడియా ముసుగులో మంత్రి భజన చేస్తూ ఆలయం వ్యవహారాల్లో హవా సాగిస్తున్న వారి సంగతేమిటి వీటిని మంత్రి మనోహర్ ప్రక్షాళన చేయాలంటూ మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ తమదైన పందాలో ఘాటైన విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, పార్టీలోని వివిధ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు

**అమరావతి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలను శనివారం నిర్వహిం చారు. షిర్డిసాయిబాబా పుట్టిన రోజును పురస్కరించుకొని ఉదయం గ్రామో త్సవం జరిగింది. సామూహిక అభిషేకాలను నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కళ్యాణం నిర్వహించారు. రెండు వేల మంది భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమాన్ని కన్వీనర్ చేకూరి బాజీబాబు, వి.ప్రసాద్, మానూరి రమేష్, జె.రోశారావు మాస్టారు, బి.వెంకటేశ్వరరావు, పొట్లూరి నాగమల్లేశ్వరరావు, పాశం గోపికృష్ణ పాల్గొన్నారు.



## వాసవిక్లబ్ ఫ్యామిలీస్ ఆధ్వర్యంలో సీడ్ బాల్స్ తయారీ

సత్తెనపల్లి, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త : వాసవిక్లబ్ ఫ్యామిలీస్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకు అవసరమైన సీడ్ బాల్స్ తయారీ అభినందనీయమని అడిషనల్ వైస్ గవర్నర్ ఆత్మకూరి వెంకట హరిరామ చెంచయ్య అన్నారు. శనివారం సత్తెనపల్లిలో విత్తన బంతులను ఐదు వేలు తయారీ చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు పూనుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పోతుగంటి నరసింహారావు, కార్యదర్శి వనమా రాజ్యలక్ష్మి, కోశాధికారి శైలజా, వాసవి మణికంఠ క్లబ్ అధ్యక్షులు వనమా నాగేశ్వరరావు, కాశీ, న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు, హరినాథ్, రత్తయ్య, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

29-9pg10.qxd:29-9pg10.qxd 01/01/01 7:44 AM Page 1



# గ్రూప్ ఆఫ్ డెత్‌లో టీమిండియా



## బడా జట్లతో కఠిన పరీక్ష

### ఛాలెంజ్‌గా ఉమెన్స్ టి20 వరల్డ్ కప్

**న్యూఢిల్లీ:** మహిళల టి20 వరల్డ్ కప్-2024 కోసం భారత్ మహిళా జట్టు రెడీ అవుతోంది. అక్టోబరు 3వ తేదీ నుండి యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ వేదికగా ఈ టోర్నమెంట్ జరగనుంది. ఉమెన్స్ టి20 వరల్డ్ కప్ టోర్నమెంట్ టీమిండియాకు గ్రూప్ ఆఫ్ డెత్ కానుంది. బడా జట్లతో కఠిన పరీక్షను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఈ వరల్డ్ కప్ టోర్నీలో పాల్గొనే జట్లను రెండు గ్రూప్‌లుగా విభజించారు. ప్రతీ గ్రూప్‌లో 5 జట్లు ఉన్నాయి. గ్రూప్ ఎ లో ఇండియా, ఆస్ట్రేలియా, పాకిస్థాన్, న్యూజిలాండ్, శ్రీలంక ఉన్నాయి. ఇక గ్రూప్ బి లో దక్షిణాఫ్రికా ఇంగ్లండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్, స్కాట్లాండ్ ఉన్నాయి. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 23 మ్యాచ్‌లు జరగనున్నాయి. అయితే హర్మన్ ప్రీత్ సేనకు ఈ వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో గట్టి పోటీ ఎదురు కానుంది.

ప్రధానంగా మహిళా జట్లలో బలమైన ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పాకిస్థాన్ వంటి టాప్ టీమ్‌ను ఓడిస్తేనే టోర్నీలో ముందుకు వెళుతుంది. ఆస్ట్రేలియా ఉమెన్స్ టీమ్ ఎంత స్ట్రాంగ్ అనేది ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. వారిని ఓడించాలంటే టీమిండియా అసాధరణ ప్రదర్శన చేయాల్సి ఉంటుంది. ఆస్ట్రేలియా ఉమెన్ టీమ్ 6 సార్లు ఛాంపియన్లు, డిఫెండింగ్ టైటిల్ హోల్డర్‌ను కూడా దక్కించుకున్న చరిత్ర జట్టుకు ఉంది. ఇక న్యూజిలాండ్ మహిళల జట్టు సైతం బలమైనదే. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టీ20 ర్యాంకింగ్స్‌లో ఆ టీమ్ మూడో స్థానంలో ఉంది. మరోవైపు టీమిండియా మొదటిసారి టి20 ప్రపంచ కప్ కైవసం చేసుకునేందుకు లక్ష్యంగా పెట్టుకుంది. ఆస్ట్రేలియా, పాకిస్థాన్‌తో ఇండియా ఆడే మ్యాచ్‌లపై భారీ అంచనాలు ఉన్నాయ. అయితే గ్రూప్ ఎ లో శ్రీలంక మినహాయిస్తూ, మిగిలిన మూడు జట్లపై గెలవడం అంత ఈజీ కాదు. అందుకే టీమిండియాకు ఇది గ్రూప్ ఆఫ్ డెత్ అవుతుందని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి.

**ఇండియా స్క్వాడ్:** హర్మన్ ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మందాన, షఫాలీ వర్మ, దీప్తి శర్మ, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్, యాస్తికా భాటియా (ఫిట్‌నెస్ సాధించాల్సి ఉంది), పూజా వస్త్రాకర్, అరుంధతి రెడ్డి, రేణుకా సింగ్ ఠాకూర్, దయాళన్ హేమలత, ఆశా శోభన, రాధా యాదవ్, శ్రేయాంక పాటిల్ (ఫిట్‌నెస్ సాధిస్తే), సజన సజీవన్.

**ఆస్ట్రేలియా స్క్వాడ్:** అలిస్సా హీలీ (కెప్టెన్), డార్సి బ్రౌన్, యాష్ గార్డనర్, కిమ్ గార్త్, గ్రేస్ హారిస్, అలానా కింగ్, ఫొటో లిచ్‌ఫీల్డ్, తహ్లియా మెక్‌గ్రాతత్ (వికెట్ కీపర్), సఫీ మోలినక్స్, బెత్ మూనీ, ఎల్లీస్ పెర్రీ, మేగాన్ షట్, అన్నాబెల్ సదర్లాండ్, టేలా వ్లామిన్క్, జార్జియా వేర్‌హామ్.

**పాకిస్థాన్:** ఫాతిమా సనా (కెప్టెన్), అలియా రియాజ్, దయానా బేగ్, గుల్ ఫిరోజా, ఇరామ్ జావేద్, మునీబా అలీ, నష్రా సంధు, నిదా దార్, ఒమైమా సోహైల్, సదాఫ్ షహాస్ సాదియా ఇక్బాల్ (షిట్‌నెస్ సాధిస్తే), సిద్రా అమీన్, సయ్యదా, అరూబ్ షా, తస్మియా రుబాబ్, తుబా హసన్.

**న్యూజిలాండ్:** సోఫీ డివైన్ (కెప్టెన్), జుజీ బేట్స్, ఈడెన్ కార్సన్, ఇజ్జీ గేజ్, మ్యాడీ గ్రీన్, బ్రూక్ మాలిడె, ఫ్రాన్స్ జోనాస్, లి కాస్పెరెక్, మెలీ కెర్, జెస్ కెర్, రోజ్మేరీ మెయిర్, మోలీ పెన్ ఫోల్డ్, జార్జియా ప్లిమ్మర్, హన్నా రోవ్, లీ తహు.



## ఓపెన్ వరల్డ్ బ్యాడ్మింటన్ సెమీస్‌లో భారత్ జోడీ

### చైనీస్ తైపీ జంటపై గెలిచిన గాయత్రి, జాలీ

### క్వార్టర్ ఫైనల్లో ఓడిన వరల్డ్ మాజీ నంబర్ వన్ శ్రీకాంత్

**న్యూఢిల్లీ:** వరుసగా ఐదు టోర్నమెంట్లలో క్వార్ట్ ఫైనల్ దాటి ముందుకు వెళ్ల లేకపోయిన భారత్‌కు చెందిన పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ ద్వయం ఆ అడ్డంకిని ఎట్టకేలకు ఆరో ప్రయత్నంలో అధిగమించింది. మకావ్ ఓపెన్ వరల్డ్ టూర్ సపర్-300 బ్యాడ్మింట్ టోర్నమెంట్‌లో మూడో సీడ్ గాయత్రి-జాలీ జంట సెమీ ఫైనల్లోకి దూసుకెళ్లింది. మకావ్‌లో జరిగిన క్వార్టర్ ఫైనల్లో గాయత్రి-జాలీ జోడీ 21-12, 21-17తో ఆరో సీడ్ చైనీస్ తైపీకి చెందిన సు యిన్ హుయ్-లోన్ జియున్ జంటపై గెలిచింది. గత జూన్‌లో సింగపూర్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-750 టోర్నీలో సెమీ ఫైనల్ చేరి తర్వాత గాయత్రి-జాలీ జోడీ ఐదు టోర్నీలు ఆడారు. అయితే ఈ ఐదు టోర్నీలో వారు క్వార్టర్ ఫైనల్ దాటలేకపోయారు. మరోవైపు పురుషుల సింగిల్స్ విభాగంలో భారత్ ఆటగాళ్లు అర్థంతరంగా ఇంటిదారి పట్టారు. బరిలో మిగిలిన భారత్‌కు చెందిన ఒకే ఒక్కడు ప్రపంచ మాజీ నంబర్ వన్ క్రీడాకారుడు కిడాంబి శ్రీకాంత్ క్వార్టర్ ఫైనల్లో పరాజయంతో వెనుదిరిగాడు. హాంకాంగ్‌కు చెందిన ఎన్జీ కా లాంగ్ అంగుస్‌తో జరిగిన మ్యాచ్‌లో శ్రీకాంత్ 16-21, 12-21తో ఓడిపోయాడు.



### చైనా ఓపెన్‌లో క్వార్టర్స్‌కు ముందే

## బోపన్న ఓటమి

**న్యూఢిల్లీ:** భారత్ సీనియర్ టెన్నిస్ స్టార్ ఆటగాడు రోహన్ బోపన్న ఓటముల పరంపర కొనసాగుతోంది. యూఎస్ ఓపెన్‌లో క్వార్టర్స్‌కు ముందే ఇంటిదారి పట్టిన బోపన్న తాజాగా శనివారం జరిగిన చైనా ఓపెన్‌లోనూ నిరాశపరిచాడు. అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఎటిపి)-500 టోర్నీ అయిన చైనా ఓపెన్ పురుషుల డబుల్స్‌లో క్రొయేషియాకు చెందిన ఇవాన్ డోడిగ్‌తో కలిసి ఆడిన భారత్ స్టార్‌కు తొలి రౌండ్‌లోనే చుక్కెదురైంది. ఈ మ్యాచ్‌లో బోపన్న ద్వయానికి అన్‌సీడెడ్ ఆటగాళ్లు చెక్ పెట్టారు. చైనా ఓపెన్‌లో ఫేవరెట్‌గా అడుగుపెట్టిన బోపన్న-ఇవాన్ జోడీకి ఫ్రాన్సిస్కోకు చెందిన సెరునుడోలో, నికోలస్ ద్వయం బోపన్న జంటకు గట్టి పోటీ ఇచ్చింది. తొలి సెట్‌ను ఒక్క పాయింట్ తేడాతో గెలుపొంది, రెండో సెట్‌ను కూడా అంతే తేడాతో సొంతం చేసుకుంది. దాంతో బోపన్నద్వయం 5-6, 6-7తోఅనూహ్యంగా ఓటమిపాలైంది.

# రెండో రోజు ఆట రద్దు

### నిరాశలో భారత్, బంగ్లా జట్లు

**న్యూఢిల్లీ:** టీమిండియా-బంగ్లాదేశ్ జట్ల మధ్య జరుగుతున్న రెండో టెస్టు మళ్లీ రద్దయింది. శనివారం నాడు కాన్పూర్ వేదికగా జరగాల్సిన రెండో రోజు ఆట ఒక్క బంతి కూడా పడకుండానే రద్దయింది. వర్షం కారణంగా రెండో రోజు మ్యాచ్‌ను నిర్వహించడం సాధ్యం రాలేదని, అందువల్ల ఈ మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు రిఫరీలు ప్రకటించారు. ఇక కాన్పూర్‌లో గురువారం రాత్రి నుండి వర్షం కురుస్తోంది. దీంతో మైదానం చిత్తడిగా మారింది. అందుకే తొలి రోజు శుక్రవారం ఉదయం 9 గంటలకు టాస్ వేయాల్సి ఉండగా, గంట సేపు ఆలస్యం అయ్యింది. ఇక మ్యాచ్ 10.30 గంటలకు ప్రారంభమైంది. 8.3 ఓవర్ వద్ద ఓపెనర్ జకీర్ హసన్‌ను పేసర్ ఆకాశ్ దీప్ డకౌట్ చేశాడు. ఆకాశ్ వేసిన బంతిని డిఫెన్స్ ఆడబోయిన జకీర్ స్లిప్‌లో యశస్వీ జైస్వాల్‌కు చిక్కాడు. కాసేపటికే మరోఓపెనర్ షదమన్ స్లామ్ 24 పరుగులు చేసేటప్పటికి ఆకాశ్ పెవిలియన్ పంపాడు. అతడిని ఎల్‌బీడబ్ల్యూగా ఔట్ చేశాడు. ఈ దశలో మొమినుల్ హక్,



నజ్ముల్ షాంటో 31పరుగులతో ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశారు. వీరద్దరూ 3 వికెట్‌కు 51 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. బాంగ్లాదేశ్ 3 వికెట్ల నష్టానికి 107 పరుగులు చేసే సమయానికి వర్షం భారీగా పెరగడంతో ఆ మ్యాచ్‌ను రిఫరీలు రద్దు చేశారు. ఆ సమయంలో బంగ్లా బ్యాటర్లు మొమినుల్ హక్ 40 పరుగులు, ముష్ఫికర్ రహీమ్ 6 పరుగులతో క్రీజులో ఉన్నారు. కాగా ఇప్పటికే రెండు టెస్టుల సిరీస్‌లో భాగంగా ఒక టెస్టు గెలిచిన భారత్ 1-0 ఆధిక్యంలో కొనసాగుతోంది.

## వన్డేలో ఆసిస్ అతి పెద్ద ఓటమి

### ఇంగ్లండ్ చేతిలో ఘోర పరాజయం

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఘోర పరాజయాన్ని చవిచూడాల్సి వచ్చింది. వన్డేల్లో ఇది 4వ అతి పెద్ద ఓటమిగా నమోదైంది. ఇంగ్లండ్-ఆస్ట్రేలియా జట్ల మధ్య ఐదు వన్డేల సిరీస్‌లో నాలుగో మ్యాచ్ లార్డ్స్ వేదికగా జరిగింది. వర్షం కారణంగా అంపైర్లు మ్యాచ్‌ను 39-39 ఓవర్లకు కుదించారు. తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 39 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 312 పరుగులు చేసింది. అనంతరం ఆస్ట్రేలియా జట్టు 24.4 ఓవర్లలో 126 పరుగులులకే కుప్పకూలింది. ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నాడు. ప్రారంభం నుండి ఇంగ్లండ్ వైపు నుండి చాలా దూకుడు బ్యాటింగ్ కనిపించింది. ఓపెనర్ ఫీల్‌స్టార్ 27 బంతుల్లో 22 పరుగులు చేశాడు. ఇది కాకుండా బెన్ డకెట్ 62 పరుగులు చేశాడు. మిచెల్ స్టార్క్ వేసిన ఒకే ఓవర్‌లో లియామ్ లివింగ్‌స్టోన్ 28 పరుగులు ఇచ్చాడు. ఇక లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియాకు శుభారంభం లభించింది. ఓపెనర్ ట్రావిస్ హెడ్, కెప్టెన్ మిచెల్ మార్ష్‌లు తొలి వికెట్‌కు 8.4 ఓవర్లలో 68 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. మార్ష్ 34 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్ సాయంతో 28 పరుగులు చేశాడు. కాగా ట్రావిస్ హెడ్ 23 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 34 పరుగులు చేశాడు. అయితే ఆ తర్వాత ఇన్నింగ్స్ తడబడింది. జట్టులోని మిడిల్, లోయర్ ఆర్డర్ పూర్తిగా ఫ్లాప్ అయింది. ఇంగ్లండ్ తరపున మాథ్యూ పాట్స్ 4 వికెట్లు తీయగా, బ్రైడెన్ కార్సే 3 వికెట్లు తీయడంతో వెంటనే ఇన్నింగ్స్‌ను ముగించారు. ప్రస్తుతం 5 మ్యాచ్‌ల సిరీస్ 2-2తో సమమైంది. ఇంగ్లండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ తన అద్భుతమైన ఇన్నింగ్స్‌తో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

# వాణిజ్యం

## ఇకపై ఈజీగా రుణాలు: ఆర్‌బిఐ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28:** పెద్ద సంఖ్యలో రుణ గ్రహీతలకు ఉపశమనం కలిగించేలా రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. లోన్ల జారీని మరింత సులభతరం చేసే దిశగా, న్యూ టెక్నాలజీ ప్లాట్‌ఫామ్ యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్ (యుఎల్ఐ) తీసుకురాబోతుంది. ఇది ఒక డిజిటల్ ప్లాట్‌ఫాం. ఇది రుణాల జారీ ప్రక్రియను క్రమబద్ధీకరించి, మరింత సులభతరం చేస్తుందని చెప్పారు స్పైస్ మనీ ఫౌండర్ అండ్ సిఇఒ దిలీప్ మోడీ. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు పంట రుణాల జారీకి, చిన్న మొత్తాల్లో లోన్లు పొందాలనుకునే చిన్న వ్యాపారులు వంటి వారికి ఈజీగా లోన్లు అందించేందుకు తోడ్పడుతుంది. యుఎల్ఐని ఇండియాలో మరో యుపిఐగా చెప్పొచ్చు. యుపిఐలా ప్రాచుర్యం కల్పించాలని ఆర్‌బిఐ చూస్తోంది. యుఎల్ఐ అనేది సదరు రుణ గ్రహీత సంబంధిత సమాచారాన్ని అంతా ఒకే ప్లాట్‌ఫాంలో నిక్షిప్తం చేస్తుంది. ఇక్కడ ఫైనాన్షియల్, నాన్ ఫైనాన్షియల్ సమాచారం పొందవచ్చు. రుణ గ్రహీత అర్హతను నిర్ధరించేందుకు ఆధార్, ఇ-కెవైసి రికార్డులు, పాన్ వివరాలు, స్టేట్ ల్యాండ్ రికార్డ్స్ వంటివి సరిపోతాయని భావిస్తోంది. రియల్ టైమ్ ప్రాతిపదికన రుణ గ్రహీత డేటా మొత్తం ఒకే ప్లాట్‌ఫాంలో కనిపిస్తుంది. దీంతో రుణం పొందే అర్హతను తెలుసుకునేందుకు పెద్దగా సమయం అవసరం లేదు. దీంతో లోన్ అప్లికేషన్ల పరిశీలన, జారీ ఈజీ అయిపోతుంది. బ్యాంకు బ్రాంచ్‌ను సందర్శించాల్సి అవసరం లేకుండానే సమయాన్ని ఆదా చేస్తూ క్షణాల్లో లోన్ పొందే వెసులుబాటును కూడా ఇది కల్పిస్తుందని తెలుస్తోంది.



## ఎన్ఎస్ఇ, బిఎస్ఇ ట్రాన్సాక్షన్ ఛార్జీలు పెంపు ..


**ముంబై, సెప్టెంబర్ 28:** దేశీయ స్టాక్ మార్కెట్లు కొన్ని నెలలుగా తమ ప్రతాపాన్ని చూపిస్తున్నాయి. ఈ క్రమంలో బుల్ జోరును కొనసాగిస్తూ సరికొత్త జీవిత కాల గరిష్టాలకు ఎగబాకుతున్నాయి. ఈ క్రమంలో బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ ఇటీవల 85వేల మార్కును అధిగమించింది. మార్కెట్లో రోజు రోజుకూ కొత్త కంపెనీ ఐపిఒలు రావడం కూడా మార్కెట్ బెంచ్ మార్క్ సూచీల పెరుగుదలకు కారణంగా కొందరు నిపుణులు చెబుతున్నారు. అయితే ప్రస్తుతం మార్కెట్లో ఇన్వెస్టర్లు, నిపుణులు త్వరలోనే సెన్సెక్స్ సూచి లక్ష పాయింట్ల మార్కును తాకుతుందని భావిస్తున్నారు. అయితే ఈ యేడాదే సూచి మార్కును అందుకోవడంలో విజయం సాధిస్తుందా లేక ఇంకా సమయం పడుతుందా అనే దానిపై మార్కెట్లో పెద్ద చర్చ కొనసాగుతోంది. వాస్తవానికి భారతీయ స్టాక్ మార్కెట్లు క్రమంగా పెరగడానికి గల కారణాలను పరిశీలిస్తే బలమైన ఆర్థిక అంచనాలు, ప్రపంచ మార్కెట్ పరిస్థితులను మెరుగుపరచడం, సహాయక విధాన నిర్ణయాలు, దేశీయ స్థాయిలో పెట్టుబడులను పెంచడం వంటి కీలక కారణాలు తోడ్పాటును అందిస్తున్నాయి. దీనికి తోడు భారీగా రిటైల్ ఇన్వెస్టర్ల రాకతో లిక్విడిటీ,డిమాండ్ పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. సెన్సెక్స్‌ను ట్రాక్ చేస్తున్న కొందరు నిపుణులు వచ్చే యేడాది ప్రారంభంలో సెన్సెక్స్ సూచి లక్ష పాయింట్లకు చేరుకోవచ్చని భావిస్తున్నారు. కాబట్టి కొంతమంది నిపుణులు ఈ విషయంలో భిన్నమైన అభిప్రాయాలను కలిగి ఉన్నారు. వారు



మాత్రం బెంచ్ మార్క్ సూచి లక్ష పాయింట్ల స్థాయికి చేరుకోవడానికి దాదాపు మూడేళ్లు పట్టొచ్చని వాదిస్తున్నారు. ఇదిలా ఉండగా, భారతీయ స్టాక్ ఎక్ఛేంజీలు ఎన్ఎస్ఇ, బిఎస్ఇ కరెన్సీ, ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ డీల్స్ కోసం తమ లావాదేవీల ఛార్జీలను సవరించాయి. ఎన్ఎస్ఇ, బిఎస్ఇ సవరించిన లావాదేవీ ఛార్జీలు అక్టోబర్ 1 నుంచి వర్తిస్తాయని స్టాక్ ఎక్ఛేంజీలు వేర్వేరు సర్క్యులర్లలో తెలిపాయి. సెబి స్టాక్ ఎక్ఛేంజీలతో సహా మార్కెట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో వ్యవహరించే సంస్థల సభ్యులందరికీ ఒకే విధమైన రుసుము నిర్మాణాన్ని తప్పనిసరి చేసిన తర్వాత ఈ చర్య వచ్చింది. ఛార్జీలు సవరించిన తర్వాత కోటి ప్రీమియం ట్రేడ్‌కు రూ.3,250 చెల్లించాల్సి ఉంది. మార్కెట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్‌స్టిట్యూషన్ల ఛార్జీలకు సంబంధించి సెబి జులైలో సర్క్యులర్‌లను జారీ చేసింది.

## బుక్ మై షో సిఇఒకు సమన్లు

**ముంబై, సెప్టెంబర్ 28:** ప్రముఖ టిక్కెట్ బుకింగ్ ప్లాట్‌ఫామ్ బుక్ మై షో సిఇఒ, సహ వ్యవస్థాపకుడు అశీష్ హేమరాజనికి చుక్కెదురైంది. బ్రిటిష్ రాక్ బ్యాండ్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి సంబంధించిన టిక్కెట్లను బ్లాక్‌లో విక్రయించిన ఆరోపణ తీవ్ర వివాదానికి దారితీసింది. దీంతో ముంబై పోలీసులు ఆయనకు సమన్లు జారీ చేసినట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. సిఇఒతో పాటు కంపెనీ టెక్నికల్ హెడ్‌కు కూడా సమన్లు పంపినట్లు తెలుస్తోంది. వచ్చే యేడాది జనవరిలో 19 నుంచి 21 వరకు నవీ ముంబైలోని డివై పాటిల్ స్టేడియంలో కోల్డ్ ప్లే కార్యక్రమం జరగనుంది. బ్రిటిష్ రాక్‌బ్యాండ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కన్సర్ట్‌కు అనూహ్య స్పందన వస్తోంది. దీంతో బ్లాక్‌లో ఈ ప్రోగ్రామ్ టిక్కెట్ల విక్రయం జరిగినట్లుగా ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ అంశంపై న్యాయవాది అవిత్ వ్యాస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కోల్డ్‌ప్లే టిక్కెట్ ధర వాస్తవానికి రూ.2500 ఉందని, కానీ థర్డ్‌పార్టీ ద్వారా రూ.3 లక్షలకు విక్రయిస్తున్నారని అందులో ఆరోపించారు. కోల్డ్‌ప్లే అభిమానులను బుక్‌మై షో మోసం చేసిందని, అందుకుగానూ వీరిపై కేసు నమోదుచేయాలని ఆయన కోరారు. ఇచ్చిన ఫిర్యాదుపై ముంబై పోలీస్ ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ విచారణ ప్రారంభించింది. ఇప్పటికే పలువురు బ్రోకర్లను గుర్తించింది.



## భారీగా పెరిగిన నిత్యావసరాల ధరలు

**ముంబై, సెప్టెంబర్ 28:** దసరా పండుగకు ముందు నిత్యవసర సరుకుల ధరలు పెరగడంతో సామాన్యుడు భగ్గుమంటున్నాడు. కూరగాయల ధరలు, పప్పులు, నూనెలు, బియ్యం ఇలా ఒక్కటేమిటీ దేనిని పట్టుకున్నా షాక్ కొట్టేలా ఉంది పరిస్థితి. పిల్లల చదువులు, ఇంట్లో నిత్యావసర సరుకులు, ఇంటి కిరాయిలు ఇతర ఖర్చులకు అరకొర సంపాదించే సామాన్యుడి జీతం నెల తిరిగేసరికి ఆవిరైపోతుంది. ఇక దినసరి కూలీ విషయం సరేసరి. నిత్యావసర సరుకులు పెరుగుదలపై ప్రభుత్వ నియంత్రణ లేకపోవడంతో ఇష్టారీతిగా సరుకులధరలు పెరిగిపోతున్నాయి. ఫలితంగా సామాన్యుడు పెరిగిన ధరలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాడు. గత కొంతకాలంగా పెరిగినధరలు, ఇతర వ్యయాలతో కుటుంబ బడ్జెట్ తలకిందులవుతుంది. ఇంటి కిరాయిలు, పాలు, చక్కెర, పప్పులు, బియ్యం, కూరగాయలు, ఇలా ఒక్కటేమిటి అన్ని రకాల నిత్యావసర ధరలు భగ్గుమంటున్నాయి. పెరిగిన ధరలతో సామాన్యుల నోట మాట రావడం లేదు. ప్రస్తుతం లీటరు నూనె ప్యాకెట్‌పై ఏకంగా రూ.20 నుంచి రూ.45కు పెరిగింది. బియ్యం ధరలు క్వింటాల్‌కు రూ.300 నుంచి రూ.500 పెరిగాయి. ఇక పప్పుల ధరలు కూడా కొండెక్కి కూర్చున్నాయి. అందులో భాగంగా కందిపప్పు కేజీ రూ.150నుంచిరూ.175, పెసరపప్పుకేజీరూ.135 నుంచి రూ.150, మినపప్పు రూ.135కి చేరింది. అల్లం కిలో రూ.100 నుంచి రూ.150 వరకుఉంది. వెల్లుల్లి కిలోరూ.300 నుంచి రూ.360, ఎండు మిర్చి రూ.200గా ఉంది. ఇక ఉల్లిధరలు అయితే రూ.60 నుంచి కిందకు దిగడం లేదు. అటూ కూరగాయల ధరలు కూడా అంతే ఉన్నాయి.



## 4 బిలియన్ డాలర్లతో అదానీ డేటా సెంటర్

**ముంబై, సెప్టెంబర్ 28:** ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా డేటా సెంటర్లకు భారీ డిమాండ్ఏర్పడింది. దీంతో దిగ్గజ కంపెనీలు ఈ వ్యాపారంపై దృష్టిసారించాయి. ఈ నేపథ్యంలో దేశీయ దిగ్గజ సంస్థ అదానీ గ్రూప్ ఒకడుగు ముందుకేసి 4 బిలియన్ డాలర్లతో డేటా సెంటర్‌విస్తరన చేపట్టడానికి ప్రయత్నాలను వేగవంతం చేస్తుంది. డేటా సెంటర్ సేవలతో అదానీ గ్రూప్ తన అవసరాలను తీర్చుకోవాలని చూస్తుంది. ఇప్పటికే సంస్థ ఆధ్వర్యంలోని అదానీ కన్నెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్, వర్జీనియా-ఆధారిత ఎర్జ్‌కనెక్ట్ మధ్య జాయింట్ వెంచర్, ప్రస్తుతం 17 మెగావాట్ల డేటా సెంటర్ సామర్థ్యాన్ని నిర్వహిస్తోంది. దీనితో పాటు నిర్మాణ దశల్లో 210 ఎండబ్ల్యూల ప్రాజెక్ట్ జరుగుతుంది. డేటా సెంటర్ సేవలకు డిమాండ్ విపరీతంగా పెరగడంతో, అదానీ గ్రూప్ ఇప్పుడు ఒకటి నుంచి 1.5 గిగావాట్ల డేటా సెంటర్ సామర్థ్యాన్ని రాబోయే ఒకటి నుంచి రెండు సంవత్సరాలలో సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో భారీ ఖర్చులకు కూడా వెనుకాడడం లేదు. అందుకే వేగంగా ఈ సామర్థ్యాన్ని సాధించదానికి అదనంగా 4బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టాలని కంపెనీయోచిస్తోంది. వ్యూహాత్మక మార్పులో భాగంగా డేటా సెంటర్ వ్యాపారంలోకి నిధులను మళ్లించడానికి ఇతర రంగాల్లో పెట్టుబడులు తగ్గించే అవకాశం ఉంది. ప్రస్తుతం అదానీగ్రూప్ భారత దేశ డేటాసెంటర్ మార్కెట్లో కేవలం 2.5 శాతంవాటాను మాత్రమే కలిగి ఉంది. ఇది దాని ప్రస్తుత సామర్థ్యం 700 ఎండబ్ల్యూ నుంచి 2030 నాటికి 4 జిడబ్ల్యూకి విస్తరిస్తుంది.



## భారత్‌లో పెరుగుతున్న వైద్య ఖర్చులు..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28:** దేశంలో వైద్య ఖర్చులు మరింత భారంగా మారుతున్నాయి. ద్రవ్యోల్బణం కారణంగా వీటి వ్యయం వార్షికంగా 14 శాతం మేర పెరుగుతోంది. ఇది కుటుంబాలపై ఆర్థికభారం కానుంది. ఈ విషయాన్ని ఎసికెఒ ఇండియా హెల్త్ ఇన్సూరెన్స్ ఇండెక్స్ 2024 నివేదికలో వెల్లడించింది. దీంతో పాటు పలు ఆసక్తికర విషయాలను ఈ నివేదిక విడుదల చేసింది. ఎసికెఒ విడుదల చేసిన నివేదిక ప్రకారం, చాలా మంది ఆసుపత్రి ఖర్చుల్లో 23శాతం మొత్తాన్ని రుణాల ద్వారా తీరుస్తున్నట్లు తెలిసింది. దీంతో ఈ కుటుంబాలపై తీవ్ర ఆర్థికభారం పడుతోంది. ఆరోగ్య సంరక్షణ ఖర్చుల్లో 62 శాతాన్ని జేబుల నుంచి స్వయంగా వెచ్చిస్తున్నారని తెలుస్తోంది. అనుకోకుండా వచ్చే అనారోగ్య సమస్యల నుంచి బయపడేందుకు మెరుగైన ఆరోగ్య కవరేజీ ముఖ్యమని ఈ నివేదిక అభిప్రాయపడింది. ఢిల్లీ ఎన్‌సిఆర్‌లోనే కిడ్నీకి సంబంధించి ఎక్కువగా క్లెయిమ్‌లు నమోదయ్యాయని నివేదిక తెలిపింది. ఆ తర్వాత కొచ్చి, సికింద్రాబాద్, బెంగళూరు, జైపూర్ నగరాల్లో కిడ్నీ సంబంధిత క్లెయిమ్‌ల సంఖ్య సగటు కంటే అధికంగా ఉందని వెల్లడించింది. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న వారి సగటు వయసు 47 కాగా, ఈ సమస్య కారణంగా అందించిన చికిత్సతో నమోదైన బిల్లు మొత్తం ఒక్కరికి గరిష్టంగా రూ.24,73,894గా ఉందని తెలిపింది. కోల్‌కత్తా, ముంబై నగరాల్లో మరీ ముఖ్యంగా 31-35 మధ్య వయసున్న వారు ఎక్కువగా గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నట్లు వెల్లడించింది. కేన్సర్ రేటు రానున్న యేళ్లలో పెరిగే అవకాశం ఉందని నివేదిక తెలిపింది. 2020 నుంచి 2025 నాటికి కేన్సర్ కేసులు 13శాతం పెరగొచ్చని అంచనా వేసింది. ఇదిలా ఉండగా, తాజాగా కేంద్రకేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోని 70 యేళ్లు, అంతకంటే ఎక్కువ వయసు కలిగిన సీనియర్ సిటిజన్లందరికీ ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా కింద బీమా కవరేజ్ అందిస్తున్నట్లు ప్రకటించింది. దీంతో ఆర్థికస్థితితో సంబంధం లేకుండా రూ.5 లక్షల వరకు ఉచిత చికిత్స సౌకర్యాన్ని పొందొచ్చు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRB Act. Regd.: No.H/SD/337/12-14